మిచాంగ్ తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను అతలాకుతలం చేసింది. అనేక ప్రాంతాలు జలమయమైనాయి. లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఇళ్లలోకి వర్షపు నీరుచేరింది. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోయాయి. తుఫాన్‌ల వల్ల రెండు రాష్ట్రాల్లో తీవ్రమైన నష్టం జరిగింది. రెండు రాష్ట్రాలు ప్రతి సంవత్సరం తుఫాన్ తాకిడికి గురవుతున్నాయి. భారతదేశ తీరప్రాంతం, ప్రపంచంలోనే ఎక్కువగా తుఫాన్‌ల తాకిడి కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో యేటా సంభవించే తుఫాన్లలో ఎనిమిది శాతం భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. ఎక్కువగా అక్టోబరు, డిసెంబర్‌లలో వస్తున్నాయి. భారతదేశం మొత్తం వైశాల్యంలో ఎనిమిది శాతం ప్రాంతానికి తుఫాన్‌ల ముప్పు పొంచి ఉంది. విపత్తుల కారణంగా భారతదేశ జీడిపిలో రెండు నుంచి 2.5శాతం నష్టం జరుగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ప్రపంచంలో అత్యంత విపత్తుల ముప్పు కలిగిన మొదటి పదిదేశాల్లో భారతదేశం ఒకటి.దేశంలో అనేక తీవ్ర తుఫాన్లు సంభవించాయి.1970లో పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లో వచ్చిన తుఫాన్‌ల తాకిడికి ఐదు లక్షల మంది మరణించారు.1977 నవంబరులో వచ్చిన దివిసీమ ఉప్పెనలో 9,941 మంది మరణించారు.34 లక్షల మందిపైగా నిరాశ్రయులైనారు. 33,35,000 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. 1999ల సంభవించిన సూపర్‌సైక్లోన్లో 10వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోనే ఆ తర్వాత వచ్చిన ఫైలిస్తుఫాన్ ఒక్క ఒడిశా రాష్ట్రంలోని 18 జిల్లాల్లో కోటి 33 లక్షల మందిపై ప్రభావం చూపింది. తుఫాన్ సృష్టించిన వరదల్లో రెండు లక్షలకుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 4,200 కోట్లు నష్టం సంభవించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో 5.5 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. 2013 మే నుంచి సెప్టెంబర్ మధ్యలో తూర్పు తీరంలో ఐదుసార్లు తుఫాన్లు సంభవించాయి. అవి మహాసేన (1913మే), ఫైలిన్ (2013 అక్టోబరు) హెలెన్ (2013 నవంబరు) కెహర్ (2013 నవంబర్) మాది (2013 డిసెంబర్). 2019-2023 మధ్య కూడా అనేక తుఫాన్లు సంభవించాయి. 2021లో రెండు తుఫాన్లు సంభవించాయి. మొదటిది తాక్టే తుఫాన్, రెండవది తీవ్ర తుఫాన్, దీనివలన గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకలలో ఆస్తినష్టంతో పాటు ప్రాణనష్టాన్ని కలిగించింది. 2022లో సంభవించిన అసిని తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సృష్టించింది. ఈ సంవత్సరంలోనే జావద్, తాక్టే, చిత్రంగ్, మాండేస్తు తుఫాన్లు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014లో వచ్చిన సరిహద్దు తుఫాన్ విశాఖ, విజయనగరం జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. ఈ తుఫాన్‌ల వలన కైలాస్గిరి కొండపూర్తిగా పాడైంది. వరిపంట నీట మునిగింది. విశాఖలో 18వేలు, విజయనగరంలో 20వేలు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. బొప్పాయి, అరటితోటలు పడిపోయాయి.పరిశ్రమలకు వెయ్యి కోట్లు నష్టం జరిగింది. వేలాది ఇళ్లు కూలిపోయాయి. మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోయారు. తిత్లీ తుఫాన్ శ్రీకాకుళం జిల్లాను అతలాకుతలం చేసింది. ఇప్పుడు మిచాంగ్ తుఫాన్. దేశంలో, రాష్ట్రంలో తుఫాన్లు, వరదలు వలన సంభవిస్తున్న నష్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర విమర్శలు రావడంతో, తుఫాన్లను ఎదుర్కోవడానికి కొన్ని చర్యలు తీసుకుంది. 2009-10లో జాతీయ తుఫాను ముప్పు ఉపశమన ప్రాజెక్టు కేంద్రహోంమంత్రిత్వశాఖ ప్రారంభించి దాన్ని ఐదు సంవత్సరాలు కొనసాగిస్తానని ప్రకటించింది. సముద్ర తీరగ్రామాల్లో తుఫాన్ కల్వర్లు నిర్మించింది.



తీర ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలద్వారా తన ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నది. ప్రజలను తనచుట్టు తిప్పుకుంది. సహాయ చర్యల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, దేశంలోని అనేకరాష్ట్రాల్లో అనేక తుఫాన్లు సంభవించాయి. సంభవిస్తూనే ఉన్నాయి. ప్రతి తుఫాన్‌లోనూ వేలాది కోట్ల ఆస్తి నష్టం జరుగుతూనే ఉంది. రాష్ట్రాలు తుఫాన్ సహాయక చర్యల నిమిత్తం కేంద్రాన్ని సహాయం కోరుతూనే ఉంది.నష్ట అంచనాని కేంద్ర బృందాలు వస్తూనే ఉన్నాయి. నివేదికలు ఇస్తూనే ఉన్నాయి. కేంద్రం మాత్రం రాష్ట్రాలు కోరినదాంట్లో పావువంతు కూడా నిధులు ప్రకటించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ సందర్భంగా కన్నీటి తుడుపుకు కూడా సరిపోని సహాయం చేసి చేతులు దులుపుకుంటున్నాయి.తుఫాన్‌బాధితులు పడరాని పాట్లుపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో హుదూద్ తుఫాన్‌వల్ల 10వేలకోట్లు నష్టం జరిగితే మోడీప్రభుత్వం వెయ్యి కోట్లు ప్రకటించి 630కోట్లు మాత్రమే ఇచ్చింది. తన ఖజానా నుండి డబ్బులు తీయకుండా కేంద్రం ఇచ్చిన నిధులతోనే చంద్రబాబు ప్రభుత్వం సరిపెట్టింది. తిత్లీ తుఫాన్ సహాయక చర్యలకు మోడీ ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదు.2021లో భారీ వర్షాల వలన వరదలకు సంబంధించి లక్షలాది ఎకరాల్లో పంటనష్టంతోపాటు వేలాది ఇళ్లు కూలిపోయాయి. వేలకోట్లలో నష్టం జరిగింది. సహాయక చర్యల కోసం కేంద్రం నిధుల కేటాయింపు నిరుత్సాహానికి గురి చేసింది. ఇప్పుడు జరిగిన మిచాంగ్ తుఫాన్‌వల్ల పంట నష్టం వేలకోట్లలో ఉంది.రాష్ట్ర ప్రభుత్వం 600 కోట్ల తక్షణ సహాయం కోరింది.కేంద్రం నుంచి ఇంకా ఎటువంటిస్పందన రాలేదు.జగన్ ప్రభుత్వం కూలిపోయిన ఇండ్లకు తక్షణ సహాయం 10వేలు, పునరావాసం నుంచి వెళ్లేవారికి 2,500 రూపాయలతోపాటు 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇస్తున్నట్లు ప్రకటించింది. పంటనష్ట అంచనాకు తక్షణమే చేపడతామని ప్రకటించింది. ఇది రైతాంగానికి ఏమాత్రం ఊరట కల్పించదు.రాష్ట్రాల్లో బలమైన తుఫాన్ హెచ్చరికల కేంద్రాలు ఉన్నాయని చెప్పుకుంటున్న దేశీయ పాలకులు తుఫాన్ల నష్టాలను ఎందుకు తగ్గించలేకపోతున్నారు. ప్రకృతి దయాదాక్షిణ్యాలకే ప్రజలను ఎందుకు వదిలిపెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం తుఫాన్లు, భారీ వర్షాల వలన పంటనష్టం, ఆస్తినష్టం జరుగుతూనే ఉంది.ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యంకానప్పటికీ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చు. భారీ వర్షాలు, వరదల వలన వచ్చే నీటిని నదుల్లో నిల్వ చేసే విధంగా ప్రాజెక్టులు,రిజర్వాయర్లు నిర్మించడం, చెరువులకు మళ్లించడం వలన పంట, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చు. మడ అడవుల అభివృద్ధి చేయడం ద్వారా తుఫాన్‌ఉధృతి తగ్గి నష్టం తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం మాత్రం అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రాజెక్టులు శంకుస్థాపనలకు, అరకొర పనులకు మాత్రమే రాష్ట్రంలో ప్రాజెక్టులు పరిమితమైనాయి. అనేక గ్రామాల చెరువులు ఆక్రమణకు గురై వాటి రూపం కోల్పోయాయి. అనేక పెద్ద చెరువులు పూడికలతో నిండిపోయి ఉన్నాయి. వీటి ఆక్రమణకు బడాబాబులు కుట్ర పన్నుతున్నారు. పాలకులు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే, చెరువులను కాపాడి ఉంటే తుఫాన్, వరద నష్టాలు చాలా వరకు తగ్గేవి. అందువలన తుఫాన్ల వలన సంభవించే భారీ నష్టాలకు పాలకులే కారణం. ప్రస్తుత మిచాంగ్ భారీ నష్టానికి కూడా రాష్ట్రప్రభుత్వాలే కారణం. మిచాంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని పంట నష్టపోయిన రైతాంగానికి, గుర్తించిన నష్టం మేర పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, రెండవ పంటకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టకుండా మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలని, ఇళ్లుపడిపోయిన వారికి 50వేలు ఉచితసహాయం అందించాలని, గ్రామీణ, పట్టణ పేదలకు 10వేల ఆర్థికసహాయం, నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని రైతాంగం, గ్రామీణ, పట్టణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి.

# జనాభా కొరతలో రష్యా, ఉత్తరకొరియా

కనుమ ఎల్లారెడ్డి

రెండు అగ్ర దేశాలు జనాభా లేమితో కనిపిస్తున్నాయి. ఈదిశలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తమ దేశప్రజలకు ఎక్కువ మంది పిల్లలను కనాలని పిలుపు నిచ్చారు. గతంలో రష్యాలో మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఓ బిరుదు ఇచ్చేది. ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధంలో తలమునకలుగా ఉన్న రష్యాలో జనాభా గణనీయంగా తగ్గిపోయిందని, దేశ జనాభా పెంచుకోవాలనే తలంపు రష్యాలో బలంగా కనిపిస్తోందని భోగట్టా. పిల్లలు ఉంటే దేశ రక్షణకు, భద్రతకు ముప్పు ఉండదు అని పుతిన్ అభిప్రాయంగా ఉంది. అదే అనుసరిస్తోంది ఉత్తర కొరియా. ఉత్తర కొరియాలో గత పది సంవత్సరాలుగా జనాభా రేటు తీవ్రంగా తగ్గిపోయిందని, పొరుగు దేశం దక్షిణ కొరియా చెబుతోంది. దీనికి స్పందించి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ దేశం దృఢంగా ఉండాలంటే జననాలను పెంచడం ప్రతి మహిళ విధి అని చెప్పారు. ఆ దేశంలో గత ఆదివారం జరిగిన నేషనల్ మదర్స్ సమావేశంలో కిమ్ ప్రసంగిస్తు దేశం బలోపేతం కావాలి అంటే మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే దేశ భద్రత పెరుగుతుందని, పిల్లల సంరక్షణ వారి విద్య,వారి సామర్థ్యం తల్లులతోనే సాధ్యం అవుతుందని ఉత్తర కొరియా వాంచిస్తోంది. అయితే ఉత్తర కొరియా తమ దేశ జనాభా ఎంత ఉండేది తెలపడం లేదు. పిల్లలకు చదువు చెప్పించడం వారి ఆలనా, పాలనా అనేవి చాలా వ్యయ, ప్రయాసలతో కూడుకున్న వ్యవహారమని, ఉత్తర కొరియా దేశంలో అనేక



కుటుంబాలు ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనేందుకు సిద్ధంగా లేరని కొంత మంది వాదన. ఉత్తర కొరియా ఎక్కువగా కార్మికులపై ఆధారపడిందనేది సత్యం. ఆర్థిక వ్యవస్థ కూడా కాస్త దెబ్బతినింది. అందు నిమిత్తమే అది జనాభా పెరుగుదలపై ఎక్కువగా దృష్టిపెట్టలేదని తెలుస్తోంది. ఎప్పుడైతే దక్షిణ కొరియా, ఉత్తర కొరియాలో జననాల సంఖ్య తగ్గిపోయింది అని బహిర్గతం చేసిందో ఉత్తర కొరియా ఉలిక్కిపడి జనాభా పెంచాలి అని నిర్ణయం తీసుకుంది. ఈ రెండు దేశాల మధ్య అనేక అభిప్రాయ బేధాలు ఉన్నాయి. అందుకు ఉత్తరకొరియా స్పందించి మహిళలకు ఎక్కువ మంది పిల్లలను కనాలి అని పిలుపు నిచ్చింది. ఇప్పుడు జనాభా పెంచే దిశలో ఉత్తర కొరియా ఉంది. అయితే ఎక్కువ మందిని కంటే ఆయా కుటుంబాలకు ఏమి ప్రయోజనం ఉంటుందో కిమ్ చెప్పలేదు. కేవలం దేశం బలోపేతమే అన్న అంశం తీసుకున్నారు. రష్యా కూడా కేవలం ఎక్కువ మంది పిల్లలను కనండి అని మాత్రమే పిలుపు నిచ్చింది.ఇక్కడ రష్యా, ఉత్తరకొరియా దేశాలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఆయా కుటుంబాలకు ఏ ప్రయోజనాలు ఉంటాయో తెలుపవలసి ఉంది.ఆ దేశాలు కుటుంబాలకుతగిన భరోసా ఇస్తేనే జనాభా పెరగడానికి అవకాశం ఉంటుంది. తద్వారా జనాభా లేమి కూడా ఆ దేశాలకు ఉండకపోవచ్చు. తగిన భరోసా ఇవ్వకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ జనాభా పెరగదు. మహిళలు కూడా పిల్లలను కనడానికి ఆసక్తి చూపరు. ఈ విషయం రెండు దేశాలు గ్రహిస్తే చాలు. పిల్లల చదువు, వారికి వికాసానికి తగిన వనరులు ఆ దేశాలు కల్పించాలి. అప్పుడే జనాభా పరిపుష్టిగా ఉంటుంది.

# సంచలన రాజకీయ కెరటం 'రేవంత్'

సుంకవల్లి సత్తిరాజు

అసాధ్యమనుకున్న కార్యం సుసాధ్యమైనది. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణా రాష్ట్రానికి శాశ్వత పాలకుడనే ప్రచారానికి ముగింపు జరిగింది. వద్దనుకున్న ప్రజలే ముద్దనుకుని, కాంగ్రెస్ దగ్గరకు చేరిన వైనం తెలంగాణ రాజకీయాల్లో సాకారమైంది. స్వతంత్ర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్ల సుదీర్ఘ రాజకీయ నిరీక్షణ ఫలించింది.మినీ సార్వత్రిక ఎన్నికలుగా భావించిన ఐదురాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయి, దిగాలుపడ్డ కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు ఊపిరి పోశారు.ఎగ్జిట్‌పోల్ అంచనాలు తెలంగాణ కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చినా,ఎక్కడో చిన్న అనుమానం ఆవహించింది. అయితే ఈ అనుమానం పటాపంచలై కాంగ్రెస్‌ను విజయం వరించింది. తెలంగాణ కాంగ్రెస్ విజయానికి కారణాలెన్నో ఉన్నాయి. రాహుల్‌గాంధీ జోడోయాత్ర తెలంగాణ జనవాహినిలో చైతన్యం నింపింది. రేవంత్‌రెడ్డి మనోధైర్యం, పట్టుదల నీరసించిన కాంగ్రెస్‌లో జవసత్వాలు కల్పించింది. కెసిఆర్ లాంటి ఉద్దండ రాజకీయ నాయకుడిని నిశ్చేష్ట పరిచింది. కల్వకుట్ల కుటుంబ పరివారాన్ని రాజకీయంగా కకావికలం చేసింది. వారి రాజకీయ చాకచక్యాన్ని, వ్యూహా లను, ముచ్చెమటలు పట్టించే మాటలను చేధించుకుని, ఆర్థిక, అంగబలాన్ని మొండి ధైర్యంతో ఎదుర్కొని రాజకీయ రణరంగంలో ధీరత్వం ప్రదర్శించి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన రేవంత్‌లోని రాజ కీయ పటిమను రాజకీయాలకు అతీతంగా ప్రశంసించవలసిం దే. కెసిఆర్, కెటిఆర్, కవిత వంటి వాక్పటిమ గల బిఆర్ ఎస్ నాయకత్వంలో ఇన్నాళ్లు తెలంగాణ ఇతర పార్టీల ఉనికి ప్రశ్నార్థకమైంది. కెసిఆర్ రాజకీయ వ్యూహాలు ముందు తెలంగాణలోని ఇతర రాజకీయ పక్షాల పాత్ర కేవలం నామమాత్రంగా మారిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ రాజకీయ అరంగేట్రం నిస్తేజమై, నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. చిన్న వయసు లోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో విజయుడై, రాజకీయ విశ్లేషకులను అబ్బురపరిచారు. జీవితం నేర్పిన పాఠాలే రేవంత్ రాజకీయ ఎదుగు దలకు మూలకారణం. జెడ్‌పిటిసి సభ్యుడిగా, ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించడంతో పలుపార్టీలు రేవంత్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించ డం జరిగింది. అదే ఆయన రాజకీయ ప్రస్థానంలో పెద్ద మలుపు. కె.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలోని అప్పటి టిఆర్ఎస్‌లో చేరి తర్వాత రాజీనామా చేసి, తెలుగుదేశం పార్టీలోచేరి, రెండు సార్లు కొడంగల్ నియోజకవర్గం శాసన సభ్యుడిగా పనిచేసి,



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలుగుదేశం తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేసి, తెలంగాణలో తెలుగుదేశం కనుమరుగుకావడంతో తన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన చంద్రబాబుని గౌరవిస్తూనే, మారిన పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరి, కొడంగల్ శాసన సభ్యుడిగా ఓటిమిపాలై, తర్వాత మల్కాజ్‌గిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించాడు.కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా,తెలం గాణ పిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. తన పాదయాత్రతో ప్రజానీకంలోను,పార్టీ కార్యకర్తల్లోనూ ఉత్తేజం నింపాడు. పార్టీలోని అసంతృప్తనాయకులను, సీనియర్లను ఒప్పించి, మెప్పించి కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకురావడంలో కృతకృత్యుడై పార్టీని విజయ తీరాలవైపు నడిపించి, తెలంగాణ మూడవ శాసనసభలో ప్రవేశించడం, చిన్న వయసులోనే తెలంగాణ ముఖ్యమంత్రి కావడం విశేషం. ముప్పై, నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకులకు సాధ్యంకాని పని, కేవలం కాంగ్రెస్‌లో చేరిన ఆరు సంవత్సరాల వ్యవధిలో పిపిసి పగ్గాలు చేపట్టిన కేవలం రెండున్నర సంవత్సరాలకే తెలంగాణకు ముఖ్యమంత్రి కావడం రేవంత్‌రెడ్డి జీవితంలో సాధించిన ఘనవిజయంగా పేర్కొనవచ్చు. ఇటీవల జరిగిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల ఫలితాలు కొంతవరకు కాంగ్రెస్‌కు జవసత్వాలు కల్పించినా, ఇంకా పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ బలోపేతం కావలసి ఉంది. కాంగ్రెస్‌ను ఐక్యంగా ముందుకు నడిపించడంలో యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కాంగ్రెస్‌లోని అతి స్వేచ్ఛ గ్రూపు రాజకీయాలకు పురిగొల్పడం ప్రమాదకరం. అలాగే పదేపదే ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతికి కాంగ్రెస్ స్వస్తి చెప్పాలి. ప్రజా స్వామ్యంతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యం. తెలంగాణలో 'వన్ మ్యాన్ షో'కు అనుమతించబోమని కాంగ్రెస్ అధిష్టా నం ప్రకటించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమైనప్ప టికీ, అది ముఖ్యమంత్రి స్వేచ్ఛను హరించే విధంగా ఉండ కూడదు. కాంగ్రెస్ తన పాతపద్ధతులకు స్వస్తి చెప్పాలి. బుజ్జగింపు ధోరణులను విడనాడాలి. గెలుపు గుర్రాలను గుర్తించాలి. అసంతృప్తి పేరుతో పదే పదే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసే పద్ధతులను ప్రోత్సహిం చకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా, తెలంగాణకు రెండవ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోను ఎంతవరకు అమలు చేస్తారో చూడాలి. ఆరు గ్యారెంటీల అమలు కత్తిమీద సాము లాంటిది. ఈ గ్యారంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల కాలపరిమితికి గాను ఐదు లక్షల కోట్ల రూపాయలు అవసరం. ఇప్పటికే ఐదు లక్షల కోట్లకుపైగా అప్పులతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఇంతపెద్ద మొత్తం ఆదాయం సమకూర్చడం సాధ్యమా? ఎన్నో ప్రశ్నలు, మరెన్నో సమస్యలు.నిరుద్యోగ తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన అత్యంతావశ్యకం. నిధులు సమకూర్చుకోవడం మరోసవాల్. అప్పులతో నెట్టుకురావడం ఎల్లకాలం కుదరదు.ప్రజల మీద పన్నుల మోపితే ప్రజలు సహిస్తారా? ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల మధ్య ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ఎంతవరకు సఫలీకృతుడు కాగలడో కాలమే నిర్ణయిస్తుంది.

08-12Pg5exHMNWJQEBPRKTL:Layout 1 1/1/02 7:33 AM Page 1






# అమెరికాలో మరోసారి కాల్పుల మోత.. ముగ్గురు మృతి

**వాషింగ్టన్, డిసెంబరు 7:** అమెరికాలోమళ్లీ కాల్పుల మోత మోగింది. గుర్తు తెలియని వ్యక్తి ఓ విశ్వ విద్యాలయంలో కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన లాస్ వేగాస్‌లో బుధవారం చోటుచేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం నెవాడా విశ్వవిద్యాల యంలో మధ్యాహ్నం ఓ ఆగంతకుడు కాల్పులు జరి పాడు. ఈఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరొకరు తీవ్రంగాగాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యా ర్థులు పరుగులు తీసి సమీపగదుల్లో దాక్కొ న్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే చనిపోయిన వారిలో అనుమానితుడు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# బిజెపి ఎమ్మెల్యేల్లో 205 మంది కరోడ్‌పతీలు

**భోపాల్, డిసెంబరు 7:** మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో 205 మంది ఎమ్మెల్యేలు కరోడ్‌పతిలుగా ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్ కూడా ముగ్గురు సంపన్న ప్రజాప్రతినిధుల్లో ఒకరిగా నమోదయ్యారు. ఆయన సంపద 134కోట్ల విలువైనదిగా ఆయన అఫిడవిట్లలోచూపించారు. కొత్తగా ఎన్నికయిన రత్లామ్ సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే చైతన్యకశ్యప్ ఈ కోటీశ్వరుల్లో అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తులను 296 కోట్లుగా చూపించారు. అదే పార్టీ సహచరుడు సంజయ్ సత్యేంద్రపాఠక్ విజయరాఘవఘర్‌నుంచి పోటీచేసిన ఆయన ఆస్తులు 242 కోట్లుగాచూపించారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్)ఈమేరకు వివరాలనుప్రకటించింది. మొత్తం కోటిరూపాయలు అంతకుమించి ఆస్తులున్న ఎమ్మెల్యేలు 205 మందివరకూ ఉన్నారు. అదే 2018 ఎన్నికలపుడు కేవలం 187 మంది మాత్రమే ఉన్నట్లు ఎడిఆర్ వివరించింది. సగటున ఎమ్మెల్యేల ఆస్తులు 11.77 కోట్లుగా ఉన్నట్లు తేలింది. ఈ ఎమ్మెల్యేల్లో 144 మంది బిజెపినుంచి ఎన్నిక కాగా 61 మంది కాంగ్రెస్‌నుంచి ఎన్నికయ్యారు.

# స్కూటర్స్ ఇండియా లిమిటెడ్

పబ్లిక్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం

CIN : L25111UP1972GOI003599

నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్-226010, ఇండియా; టెలి.నం.: 0522-3178490; వెబ్‌సైట్ : www.scootersindialimited.com; ఇమెయిల్ Id: csscootersindia@gmail.com; కంప్లైయన్స్ అధికారి : శ్రీ రాజ్ శేఖర్ తివారీ

భారత రాష్ట్రపతి తరపున, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం న్యూఢిల్లీ ద్వారా కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ (CMD) శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ప్రాతినిధ్యంతో కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, ఆఫర్ కొరకు మేనేజర్ (మేనేజర్)చే ఈ ప్రకటన జారీ చేయబడుతోంది. కంపెనీ (ఇకపైన "ఎక్వైరర్"గా రిఫర్ చేబడును) పబ్లిక్ షేర్ హోల్డర్స్ ఆఫ్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ (ది కంపెనీ) వారికి తెలిపే ఉద్దేశంతో : (ఎ) పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగివున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేసుకోండి మరియు బి) BSE లిమిటెడ్ (BSE)/ "స్టాక్ ఎక్స్ ఛేంజ్") ఏకైక స్టాక్ ఎక్స్ ఛేంజ్ ఏదైతే కంపెనీ యొక్క ఈ క్విటీ షేర్‌లు ప్రస్తుతం లిస్టెడ్ అయివున్నాయో దాని నుండి డీలిస్టింగ్ ఆఫర్ చేసుకొని సెక్యూరిటీలు మరియు క్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లెటర్ నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2021/26908/1 అక్టోబరు 04, 2021 ("మినహాయింపు ఉత్తరం1") ఉత్తరం నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2023/2508/1 తేదీ జనవరి 18, 2023 ("మినహాయింపు ఉత్తరం 2") ఉత్తరం నం. SEBI/HO/CFD/RAC/DCR2/P/OW/2023/1786/1 తేదీ మే 02, 2023 ("మినహాయింపు ఉత్తరం 3") మరియు మున్ముందు SEBI నుంచి వచ్చే మినహాయింపులు (మినహాయింపు ఉత్తరాలు) మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క వర్తించే ఏర్పాట్లు (ఈక్విటీ షేర్‌ల యొక్క డీలిస్టింగ్) నిబంధనలు 2021 "డీలిస్టింగ్ నిబంధనలు") ("డీలిస్టింగ్ ప్రతిపాదన" లేదా "డీలిస్టింగ్ ఆఫర్") ద్వారా స్వచ్ఛందంగా ఈక్విటీ షేర్‌ల డీలిస్ట్ చేసుకోండి.

**1. డీలిస్టింగ్ ప్రతిపాదనల నేపథ్యం**

1.1. డీలిస్టింగ్ నిబంధనల ఛాప్టర్ VI అనుసరించి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు నుండి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్ యొక్క 6.13% ప్రాతినిధ్యం ("ఆఫర్ షేర్‌లు") 53,48,226 ఈక్విటీ షేర్‌ల వరకు ఎక్వైర్‌కు, ఎక్వైరర్, ఈ డీలిస్టింగ్ ఆఫర్ చేస్తున్నారు.

1.2. భారత ప్రభుత్వం (GOI) భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారి లెటర్ నం. F.No.3 (1)/2020-PE-VI తేదీ జనవరి 28,2021 ప్రకారం కంపెనీ మూసివేత మరియు కంపెనీ ప్లాంట్/యూనిట్‌ల ఆపరేషన్‌లను షట్ డౌన్‌చేసే నిర్ణయాన్ని తెలియపరిచింది. తదుపరి సదరు ఉత్తరంలో డీలిస్టింగ్ నిబంధనల నిర్దేశ విధానం ప్రకారం భారత ప్రభుత్వంచే పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఈక్విటీ షేర్‌లను పబ్లిక్‌తో ఎక్వైర్ చేసుకొని అవుట్ చేయవలసినదిగా మరియు స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను డీలిస్ట్ చేయాలని, 2013 కంపెనీల చట్టం 248(2) సెక్షన్ క్రింద కంపెనీ మూసివేతకు ముందే తెలియపరిచింది. ఈ విషయంలో కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ("CMD") శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ఎక్వైరర్‌గా అధీకృతం చేసి, ఎక్వైరర్ తరపున ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కొరకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించింది.

1.3. ఆ ప్రకారం, కంపెనీ జూలై 05, 2021న ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు ఒక మెర్చంట్ బ్యాంకర్‌ను నియమించడానికి టెండర్‌కు పిలుపు ఇచ్చింది. పై ఆదేశాల ప్రకారం మరియు డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 9 యొక్క ఏర్పాట్లు అనుసరించి, ఎక్వైరర్, ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు మేనేజర్‌గా వ్యవహరించడానికి కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించారు.

1.4. ఎక్వైరర్ తరపున CMD, మే 03, 2023 ఉత్తరం ప్రకారం ప్రత్యామ్నాయంగా డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను స్వచ్ఛందంగా డీలిస్ట్ చేసే ఉద్దేశాన్ని కంపెనీ యొక్క పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగి వున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేయడం ద్వారా వ్యక్తపరిచారు.

1.5. పై వాటి దృష్ట్యా, డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 8 ఏర్పాట్లు ప్రకారం ఎక్వైరర్ తరపున మేనేజర్ తొలి బహిరంగ ప్రకటనను ("IPA") మే 03, 2023న డీలిస్టింగ్ ప్రతిపాదన చేపట్టే ఉద్దేశం వర్తించే చట్టం మరియు డీలిస్టింగ్ నిబంధనలు మరియు మినహాయింపు పత్రాల ప్రకారం స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్‌లు స్వచ్ఛంధంగా డీలిస్ట్‌కు ఆఫర్ చేసారు.

1.6. IPA ను స్వీకరించిన తరువాత, కంపెనీ మే 17, 2023న స్టాక్ ఎక్స్ ఛేంజ్‌కు మే 22, 2023న బోర్డు మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఆపైన బోర్డ్ సమావేశం మే 24, 2023కు బోర్డ్ మీటింగ్ వాయిదా పడింది. సమావేశంలో డీలిస్టింగ్ ప్రతిపాదన పరిగణింపబడి మరియు ఆమోదింపబడింది.

1.7. డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 10(2) ప్రకారం ఒక పీర్-రెవ్యూడ్ కంపెనీ సెక్రటరీగా, ప్రాక్టీసింగ్ కంపెనీ కార్యదర్శి CS అమిత్ గుప్తాను కంపెనీ నియమించింది.

1.8. మినహాయింపు పత్రాలు మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (దృఢమైన ఎక్విజిషన్ ఆఫ్ షేర్ & టేక్ ఓవర్స్) నిబంధన 2011 (టేక్ ఓవర్ నిబంధనలు) యొక్క నిబంధన 8తో చదువబడే డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 20 ప్రకారం మరియు మినహాయింపు పత్రాలలో పేర్కొన్న షరతుల ప్రకారం, కంపెనీ యొక్క ఫెయిర్ విలువ కంప్యూటింగ్‌కు ఫ్లోర్ ప్రైస్, షేర్ ఒక్కంటికి INR 31.78/- వద్ద కంప్యూటెడ్ చేయబడింది. ఆపైన ఎక్వైరర్ తరపున CMD, భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకు ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్‌కు ఫ్లోర్ ప్రైస్ ఆమోదం కోరుతూ దరఖాస్తు పెట్టారు. మంత్రివర్గం, ఫిబ్రవరి 9, 2023 ఉత్తరం ప్రకారం, ఒక్కొక్క షేర్‌కు INR 31.78/- ఫ్లోర్ ప్రైస్ ఆమోదిస్తూ మంజూరు ఇచ్చింది.

1.9. కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు మే 24, 2023న వారి సమావేశంలో ఈ క్రింది అంశాలు రికార్డు పూర్వకంగా ప్రకటించారు.

i) వారి మినహాయింపు పత్రాల ద్వారా SEBI గ్రాంట్ చేసిన విధంగా మినహాయింపులు.

ii) పీర్ రివ్యూకంపెనీ కార్యదర్శి అమిత్‌గుప్తా & అసోసియేట్స్ సమర్పించిన మే 24, 2023 నాటి డ్యూ డిలిజన్స్ నివేదిక

iii) డీలిస్టింగ్ యొక్క వివిధ అనుకూలతలు, ప్రయోజనాలు పరిగణించి, బోర్డ్ నిబంధనలు 10(4) డీలిస్టింగ్ నిబంధనల క్రింద స్వచ్ఛందంగా కంపెనీ ఈ క్విటీ షేర్‌ల స్వచ్ఛంద డీలిస్ట్ ప్రతిపాదన సిఫార్సు చేసింది స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి కంపెనీ ఈ క్విటీ షేర్‌ల డీలిస్ట్‌కు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం లభించింది, బోర్డ్ దానిని ధృవీకరించింది.

(ఎ) సెక్యూరిటీ చట్టాల వర్తింపులో నిబంధన 17(1), నిబంధన 31, నిబంధన 38, నిబంధన 107, నిబంధన 108, మరియు సెక్యూరిటీస్ & ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధన 6 తప్పు కంపెనీ వర్తింపు ఆమోదించింది (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్").

(బి) డీలిస్టింగ్ నిబంధనలు యొక్క 4(5) నిబంధనలతో ఎక్వైరర్ ఏకీభవించారు.

(సి) ప్రతిపాదిత డీలిస్టింగ్ కంపెనీ షేర్ హోల్డర్‌ల ప్రయోజనం కోసం.

1.10. జూన్ 05, 2023న ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం పొందడానికి కంపెనీ పోస్టల్ బ్యాలట్ ప్రకటన విడుదల చేసింది.

1.11. జూలై 07, 2023న పోస్టల్ బ్యాలట్ ఫలితాలు ప్రకటించబడ్డాయి. ఆపైన BSE, డీలిస్టింగ్ నిబంధనలు 12 నిబంధన ప్రకారం అక్టోబర్ 30, 2023 తేదీ పత్రం ప్రకారం డీలిస్టింగ్ ఆఫర్, ఇన్ ప్రిన్స్‌పుల్ ఆమోదం జారీ చేసింది.

1.12. బహిరంగ ప్రకటన రోజున, ఎక్వైరర్ 93.87% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంగల 8,19,24,029 ఈక్విటీ షేర్ కలిగి వున్నారు మరియు కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్ 53,48,226 6.13% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంతో కలిగి ఉన్నారు.

1.13. డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి ప్రొమోటర్ & ప్రొమోటర్ గ్రూప్ తప్ప కంపెనీ షేర్ హోల్డర్‌లు కావడంతో పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి పెయిడ్ అప్ ఈ క్విటీ షేర్ క్యాపిటల్ యొక్క 6.13% బ్యాలన్స్ ప్రాతినిధ్యంతో 53,48,226 ఈక్విటీ షేర్‌ల ఎక్వైర్ చేయడానికి ఎక్వైరర్‌కు ఆఫర్ అనుసరించారు.

1.14. ఆఫర్ ఫలితంగా, డీలిస్టింగ్ నిబంధనల ఏర్పాట్లు ప్రకారం స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్‌ల డీలిస్టింగ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లో వున్న నియమ నిబంధనలు, మరియు డీలిస్టింగ్ ఆఫర్‌కు సంబంధించిన ఏ ఇతర దాక్యుమెంట్‌ల తత్ఫలితంగా స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్లు స్వచ్ఛందంగా డీలిస్ట్ అవుతాయి.

1.15. మినహాయింపు పత్రం 1 మరియు డీలిస్టింగ్ నిబంధనల క్రింద కావలసినట్టుగా ఈ క్రింది వార్తా పత్రికలలో ఈ బహిరంగ ప్రకటన (PA) జారీ చేయబడుతోంది.

| వార్తాపత్రికలు | భాష | ఎడిషన్లు |
|---|---|---|
| ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ | ఇంగ్లీష్ | ఆల్ ఇండియా |
| జనసత్తా | హిందీ | ఆల్ ఇండియా |
| డైలీ ఎక్సెల్షియర్ | ఇంగ్లీష్ | జమ్ము & శ్రీనగర్ |
| డైలీ అఫ్తాబ్ | ఉర్దూ | శ్రీనగర్ |
| దైనిక్ జాగరణ్ | హిందీ | All UP & ఉత్తరాఖండ్ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |
| సందేశ్ | గుజరాతీ | గుజరాత్ |
| దైనిక్ భాస్కర్ | హిందీ | ఎంపి & చత్తీస్‌గడ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, చండీఘర్ + హిమాచల్‌ప్రదేశ్, బీహార్ + జార్ఖండ్ |
| లోక్‌సత్తా | మరాఠీ | మహారాష్ట్ర |
| పుణ్యనగరి | మరాఠీ | మహారాష్ట్ర |
| బర్తమాన్ | బెంగాలీ | వెస్ట్ బెంగాల్ |
| తెలుగు జె.డి.వార్త | తెలుగు | ఆంధ్రప్రదేశ్ + తెలంగాణ |
| ది హిందూ | తమిళం | తమిళనాడు |
| కేరళ కౌముది | మలయాళం | కేరళ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |

**2. ప్రతిపాదిత తొలగింపు యొక్క హేతుబద్ధత మరియు లక్ష్యం**

ప్రారంభ పబ్లిక్ అనౌన్స్‌మెంట్‌లో, డీలిస్టింగ్ ఆఫర్‌కు హేతుబద్ధంగా అక్వైరర్ క్రింది వాటిని పేర్కొన్నాడు.

2.1 భారత ప్రభుత్వం, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ("MHI") న్యూఢిల్లీ ప్రకారం లెటర్ నెం. జనవరి 28,2021 నాటి F.No.3(1)/2020-PE-VI కంపెనీ ప్లాంట్/యూనిట్ కార్యకలాపాలను మూసివేయాలని మరియు కంపెనీని మూసివేయాలని నిర్ణయించింది.

2.2 అలాగే, అదే లేఖను పరిశీలిస్తే, 2013లోని సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీని మూసివేయడానికి ముందు, BSE లిమిటెడ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లను తొలగించడాన్ని MHI ఆమోదించింది.

2.3 దానికి అనుగుణంగా, కంపెనీ ఆందోళనను నిలిపివేసింది మరియు పైన పేర్కొన్న లేఖ ప్రకారం అవసరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి.

2.4 MHI తీసుకున్న నిర్ణయం ప్రకారం, కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 248(2) నిబంధనల ప్రకారం కంపెనీ రద్దు చేయబడాలి.

2.5 అలాగే, కంపెనీ INR 87,27,38,188 యొక్క పెయిడ్-అప్ క్యాపిటల్‌ను కలిగి ఉంది, ఒక్కొక్కటి INR 10% ముఖ విలువ యొక్క 8,72,79,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 93.87% మరియు పబ్లిక్ హోల్డింగ్ కేవలం 6.13% కంపెనీ షేర్లలో చాలా మైనస్ ట్రేడింగ్ ఉంది మరియు బిఎస్ఇ లిమిటెడ్‌లో లిస్ట్ కావడం వల్ల ఎటువంటి ప్రయోజనం పొందడం లేదు. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు ప్రస్తుతం చాలా అరుదుగా వర్తకం చేయబడ్డాయి. గత 12 నెలల్లో కేవలం 1.79 శాతం ట్రేడింగ్ మాత్రమే జరిగింది.

2.6. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఈక్విటీ షేర్ల పరిమిత లిక్విడిటీ దృష్ట్యా, ప్రతిపాదిత డీలిస్టింగ్ పబ్లిక్ షేర్‌హోల్డర్‌లకు డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించబడిన ధరతో కంపెనీ నుండి నిష్క్రమించే అవకాశాన్ని అందిస్తుంది.

**3. సెబీ మినహాయింపు లేఖ**

కొనుగోలుదారు కోరిన సెబీ మినహాయింపు క్రింది విధంగా ఉన్నాయి:

3.1. సెబీ మినహాయింపు లేఖ నం. **SEBI/HO/CFD/DCR3/P/0W/2021/26908/1** తేదీ అక్టోబర్ 04,2021 నాటి **SEBI/HO/CFD/DCR3/P/0W/2023/2508/1** తేదీ జనవరి 18, 2023 మరియు మే 02,2023 నాటి SEBI/HO/CFD/RAC/DCR2/P/0W/2023/1786/1 ప్రతిపాదిత డీలిస్టింగ్ కోసం వివిధ మినహాయింపులను మంజూరు చేసింది. ఈ లేఖల ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

3.1.1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("**LORD** రెగ్యులేషన్స్") నిబంధనలను పాటించడం తప్పనిసరి చేస్తూ, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్స్ 12(4)(డి) నిబంధనల **SEBI/** నుండి మినహాయింపులు పొందిన **LORD** నిబంధనల యొక్క వివిధ నిబంధనలను లెక్కించబడ్డాయి.

క్రింద:

3.1.1.1. **LORD** రెగ్యులేషన్స్,2015 యొక్క రెగ్యులేషన్ (1) సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డులో కనీసం సగం మంది స్వతంత్ర డైరెక్టర్లను కలిగి ఉండాలి.

3.1.1.2. **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 31, ప్రమోటర్(లు) మరియు ప్రమోటర్ గ్రూప్ యొక్క వంద శాతం వాటాను కంపెనీలో ఉండేలా చూసుకోవాలి.

డీమెటీరియలైజ్డ్ రూపం మరియు అదే పద్ధతిలో నిరంతర ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.

3.1.1.3. **LORD** రెగ్యులేషన్స్ 38, 2015 రూల్ 19(2) మరియు రూల్ 19 ఏ ఆఫ్ సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (రెగ్యులేషన్స్) రూల్స్, 1957తో పాటు కంపెనీ ఎప్పటికప్పుడు సెబీ పేర్కొన్న విధంగా కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ అవసరాలను పాటించాలని కోరింది.

3.1.1.4. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో సెక్యూరిటీల జాబితాపై **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 107 మరియు 108.

3.1.1.5. **LORD** రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 6, 2015 ప్రకారం కంపెనీకి అర్హత కలిగిన కంపెనీ సెక్రటరీని కంప్లైయెన్స్ ఆఫీసర్‌గా నియమించాలి.

3.1.2 ఇంకా, మార్చి 31, 2021 నాటికి కంపెనీ నికర విలువ **INR 50.24** లక్షలుగా ఉన్నందున, డీలిసింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 35(1) క్రింద పేర్కొన్న చిన్న కంపెనీల అర్హత ప్రమాణాల నుండి సడలింపు కోరబడింది, అయితే ఇది చెల్లించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. వాటా మూలధనం **INR 87.27** కోట్లు, ఇది డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్స్ 35(1) క్రింద పేర్కొన్న పరిమితిని మించిపోయింది.

3.1.3. వాలంటరీ డీలిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయడం కోసం గడువును డిసెంబర్ 31, 2023 వరకు పొడిగించడం కోసం డీలిస్టింగ్ నిబంధనల యొక్క రెగ్యులేషన్ 42 క్రింద మినహాయింపు.

3.1.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి సూచిక ధర కోరడం నుండి మినహాయింపు మరియు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌లో 90% లేదా అంతకంటే ఎక్కువ కలిగి ఉన్న పబ్లిక్ షేర్‌హోల్డర్ల సమ్మతి.

క్రింది షరతులు:

3.1.4.1 అక్వైరర్ ఆఫర్‌కు మేనేజర్‌ని నియమించాలి మరియు సంప్రదింపుల తర్వాత నిష్క్రమణ ధరను నిర్ణయిస్తారు. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు అందించే నిష్క్రమణ ధర, టేకోవర్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 8లోని సబ్-రెగ్యులేషన్ (2) క్లాజ్ (ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువగా ఉండకూడదు.

3.1.4.2. ఈక్విటీ షేర్లను డీలిస్ట్ చేయాలనే ఉద్దేశ్యం, నిష్క్రమణ ధరతో పాటు దాని జస్టిఫికేషన్ మరియు డీలిస్టింగ్ ప్రతిపాదనకు వారి సమ్మతిని కోరుతూ అక్వైరర్ కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు వ్యక్తిగతంగా వ్రాస్తుంది.

3.1.4.3. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు చేసిన కమ్యూనికేషన్‌లో వర్తించే పారామీటర్‌లకు నిర్దిష్ట సూచనలో ఆఫర్ ధరకే జస్టిఫికేషన్ ఉంటుంది. ప్రతిపాదన కోసం సమ్మతి రివర్స్ బుక్-బిల్డింగ్ పద్ధతి ద్వారా నిష్క్రమణ ధర ఆవిష్కరణతో పంపిణీ చేయడానికి సమ్మతిని కలిగి ఉంటుంది.

3.1.4.4. దాని ఈక్విటీ షేర్ల తొలగింపుకు అనుగుణంగా, ప్రమోటర్లు అటువంటి ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ ద్వారా టెండర్ చేసిన షేర్లను అంగీకరించడం కొనసాగిస్తారు. డీలిస్టింగ్ తేదీ నుండి 2 సంవత్సరాల వ్యవధి వరకు,ఇంతకు ముందు షేర్ల ఆమోదం పొందిన అదే ధరకు.

3.1.4.5. ఆఫర్‌కు మేనేజర్, కొనుగోలుదారుతో సమన్వయంతో, మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల హక్కులు రక్షించబడతాయని నిర్ధారిస్తారు మరియు దాని కొనసాగింపులో.

3.1.4.5.1. త్రైమాసిక ప్రాతిపదికన అదే వార్తాపత్రికలలో ఈక్విటీ షేర్ల డీలిస్టింగ్ ఆఫర్ యొక్క పబ్లిక్ ప్రకటన ప్రచురించబడిన ఒక ప్రకటనను ప్రచురించండి, మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లను షేర్లను తొలగించిన తర్వాత రెండు సంవత్సరాల నిష్క్రమణ విండోలో నిష్క్రమణ అవకాశాన్ని పొందేందుకు ఆహ్వానిస్తుంది.

3.1.4.5.2. త్రైమాసిక ప్రాతిపదికన మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఫాలో-అప్ కమ్యూనికేషన్‌లను పంపండి మరియు

3.1.4.5.3. స్టాక్ ఎక్స్ఛేంజ్(ల)కి త్రైమాసిక పురోగతి నివేదికను ఫైల్ చేయండి, ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజ్ (లు) ద్వారా ప్రజలకు పంపిణీ చేయబడుతుంది. ఈ క్రింది వాటిని వెల్లడిస్తుంది.

ఎ) త్రైమాసిక ప్రారంభంలో మరియు చివరిలో మిగిలిన పబ్లిక్ వాటాదారుల సంఖ్య: మరియు

బి) త్రైమాసికంలో నిష్క్రమణ అవకాశాన్ని వినియోగించుకున్న పబ్లిక్ వాటాదారుల వివరాలు.

4. కంపెనీ యొక్క ప్రస్తుత మరియు ఆశించిన మూలధన నిర్మాణం మరియు షేర్ హోల్డింగ్ నమూనా.

4.1. ఈ వార్తాపత్రిక ప్రచురణ తేదీ నాటికి, కంపెనీ యొక్క అధీకృత వాటా మూలధనం **INR 25,00,00,000** ఒక్కొక్కటి **INR 10%** ముఖ విలువ కలిగిన 25,00,00,000 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీ జారీ చేసిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ **INR 87,27,38,188,** ఒక్కొక్కటి **INR 10/-** ముఖ విలువ కలిగిన 8,72,72,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది.

4.2. ఈ పబ్లిక్ ప్రకటన తేదీ నాటికి షేర్ హోల్డింగ్ నిర్మాణం క్రింది విధంగా ఉంది.

| | ముందు | | పోస్ట్‌లు | |
|---|---|---|---|---|
| **విశేషాలు** | **షేర్ల సంఖ్య** | **%** | **షేర్ల సంఖ్య** | **%** |
| **ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్** | 8,19,24,029 | 93.87 | 8,72,72,255# | 100.00 |
| **మొత్తం ప్రమోటర్ హోల్డింగ్ (A)** | **8,19,24,029** | **93.87** | **8,72,72,255** | **100.00** |
| **మొత్తం పబ్లిక్ హోల్డింగ్ (B)** | 53,48,226 | 6.13 | Nil | 0.00 |
| **గ్రాండ్ టోటల్ (a+b)** | **8,72,72,255** | **100.00** | **8,72,72,255** | **100.00** |

# ప్రతిపాదిత డీలిస్టింగ్ ఆఫర్‌లో 100% టెండరింగ్ జరిగినట్లు భావించడం

4.3. 8,72,72,255 ఈక్విటీ షేర్ల మొత్తం పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్లో, 19,90,010 ఈక్విటీ షేర్లు BSEలో జాబితా చేయబడ్డాయి, 8,19,24,029 షేర్లు అక్వైరర్ కేటాయించబడ్డాయి మరియు 33,61,461 ఈక్విటీ షేర్లు స్పెషల్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ కలిగి ఉన్నాయి. జాబితా చేయబడనివి మరియు SBEI, దాని మినహాయింపు లేఖ 1 ప్రకారం దానికి మినహాయింపును మంజూరు చేసింది.

**5. ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధర యొక్క నిర్ణయం**

5.1. మినహాయింపు లేఖలలో పేర్కొన్న షరతుల ప్రకారం, అక్వైరర్ ఇద్దరు స్వతంత్ర పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్ల నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ల వాల్యుయేషన్‌ను పొందవలసి ఉంటుంది మరియు డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ప్రైస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అధికం కంటే తక్కువగా ఉండకూడదు. రెండవ విలువలు.

5.2. దీని ప్రకారం, అక్వైరర్ ఇద్దరు పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించారు, అవి M/s. సచిన్ & అసోసియేట్ (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 010929 మరియు FRN015090C మరియు M/s. ఓం రస్తోగి & కో. (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 011300. మరియు FRN: 002604C) 20 కంపెనీకి సంబంధించిన వాల్యూమెంట్ ఆఫ్ ది ఫేయిర్ రివ్యూతో కంప్యూటింగ్ సెప్టెంబర్ 19, 2022 మరియు అక్టోబర్ 03, 2022 నాటి తమ సర్టిఫికెట్లను టేకోవర్ రెగ్యులేషన్స్‌ని 8వ నిబంధనలతో చదువబడిన డీలిస్టింగ్ నిబంధనలు, ఒక్కో షేరుకు వరుసగా INR 31.78/- మరియు INR 28.35/- ఫ్లోర్ ధరను గణించారు.

5.3. ఆ తర్వాత, అక్వైరర్ తరపున CMD ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ధర ఆమోదం కోసం భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకి దరఖాస్తు చేసుకున్నారు మరియు మంత్రిత్వశాఖ ఫిబ్రవరి 09, 2023 నాటి వారి లేఖ ద్వారా ఫ్లోర్ ధరకు ఆమోదం తెలిపింది. ఒక్కో షేరుకు INR 31.78/-.

5.4. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, డీలిస్టింగ్ ఆఫర్ యొక్క ఫ్లోర్ ధర 31.78/- (రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసాలు మాత్రమే) కంపెనీకి తెలియజేసేందుకు అక్వైరర్ నుండి మరియు కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ నుండి డీలిస్టింగ్ ఆఫర్ నుండి అందుకున్న మే 24, 2023 నాటి లేఖను బోర్డు రికార్డ్ చేసింది. ప్రతి ఈక్విటీ షేర్, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 8 మరియు మినహాయింపు లేఖలతో చదివిన డీలిస్టింగ్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 20(2) ప్రకారం నిర్ణయించబడుతుంది.

5.5. ఇంకా, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు SEBI ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపు లేఖల యొక్క రెగ్యులేషన్ 35(2) నిబంధనల ప్రకారం మరియు పబ్లిక్ షేర్ హోల్డర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, అక్వైరర్ నిష్క్రమణ ధర రూ.31.78/- ఈక్విటీ షేరుకు మేనేజర్‌తో సంప్రదించిన తర్వాత, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 8(2)(ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువ కాదు.

5.6. మే 24, 2023న జరిగిన బోర్డు సమావేశం ఫలితాల్లో భాగంగా ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధరను కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది.

**6. డీలిస్టింగ్ ఆఫర్ చెల్లుబాటు అయ్యే కాలం**

6.1. మినహాయింపు లేఖల ప్రకారం, అక్వైరర్ మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా టెండర్ చేయబడిన షేర్లను డీలిస్ట్ చేసిన తేదీ నుండి రెండేళ్ల వరకు అదే ధరకు షేర్లను అంగీకరించడం కొనసాగించాలి.

6.2. మిగిలిన షేర్ హోల్డర్ల హక్కులు రక్షించబడుతున్నాయని మరియు డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు ఎక్సెంప్షన్ లెటర్స్‌ని రెగ్యులేషన్ 27కి అనుగుణంగా బాధ్యత వహించాలని అక్వైరర్ నిర్ధారిస్తారు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ దాని సమ్మతిని పర్యవేక్షిస్తుంది.

**7. ఎస్క్రో ఖాతా వివరాలు మరియు అందులో జమ చేసిన మొత్తం**

7.1. ఈక్విటీ షేరు ఆఫర్ షేర్ల సంఖ్యతో గుణిస్తే అంటే 53,48,226 INR ఈక్విటీ షేర్ల నిష్క్రమణ ధర INR 31.78/- (భారతీయ రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) డీలిస్టింగ్ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన పరిగణన. 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) ("ఎస్క్రో అమౌంట్").

7.2. డీలిస్టింగ్ నిబంధనలు మరిము మినహాయింపు లేఖలకు అనుగుణంగా, అక్వైరర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ("ఎస్క్రోబ్యాంక్") మరియు ఆఫర్ మేనేజర్ జూలై 13, 2023 నాటి ఎస్క్రో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు, దీని ప్రకారం అక్వైరర్ ఎస్క్రోను తెరిచారు లక్నోలోని వారి శాఖలో ఎస్క్రో బ్యాంక్ "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఎస్క్రో ఖాతా" పేరుతో ఖాతా. ఎస్క్రో ఖాతాకు సంబంధించిన 100% పరిగణనను అర్జితుడు జమ చేశారు, మొత్తం INR 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) జూలై 24, 2023న.

**8. స్వచ్ఛంద డీలిస్టింగ్ కింద ఈక్విటీ షేర్లను టెండర్ చేసే విధానం**

డీమెటీరియలైజ్డ్ ఫారమ్లో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :

8.1. డీలిస్టింగ్ ఆఫర్లో తమ ఈక్విటీ షేర్లను టెండర్ చేయాలనుకునే డీమెటీరియలైజ్డ్ రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్లు ఈ క్రింది పత్రాలను ఇమెయిల్ లేదా హ్యాండ్ డెలివరీ ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి (తమ స్వంత పూచీ మరియు ఖర్చుతో) "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఆఫర్" అని గుర్తించబడిన కవరుతో, డీలిస్టింగ్ ఆఫర్కు రిజిస్ట్రారుకు చేరుకోవడానికి, స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా-ఫేజ్-1, న్యూఢిల్లీ, 110020, భారత దేశం: టెలి నంబర్: 011-26812682/83 శుక్రవారం, ఏప్రిల్ 05, 2024 (అంటే ఆఫర్ వ్యవధి చివరి రోజు) :

8.1.1. దరఖాస్తు ఫారమ్, లెటర్ ఆఫ్ ఆఫర్‌తో జతచేయబడి, వర్తించే విధంగా, అవసరమైన పత్రాలతో సక్రమంగా నింపి సంతకం చేయబడింది; మరియు.

8.1.2. ఇక్కడ వివరించిన విధంగా డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయడానికి రుజువు చేసే వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ సూచనల కౌంటర్ ఫాయిల్/ఫోటో కాపీ :

i. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ పైన జాబితా చేయబడిన డాక్యుమెంట్‌లను స్వీకరించకపోయినా, డీమ్యాట్ ఎస్క్రోఖాతాలో ఈక్విటీ షేర్‌లను పొందినట్లయితే (క్రింద నిర్వచించినట్లుగా), అప్పుడు కొనుగోలుదారు ఆఫర్‌ను అటువంటి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ఆమోదించినట్లు భావించవచ్చు.

ii. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను వారి సంబంధిత డిపాజిటరీ ఖాతా నుండి ఆఫ్-మార్కెట్ మోడ్‌లో డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయాలి, వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| | |
|---|---|
| **ఎస్క్రో ఖాతాదారుని పేరు** | **స్కూటర్ ఇండియా లిమిటెడ్- డీలిస్టింగ్** |
| **డిపాజిటరీ** | **జాతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL)** |
| **డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరు** | **నికుంజ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్** |
| **DP ID/ క్లయింట్ ID :** | **IN302994/ 10111316** |
| **కంపెనీకి చెందిన ISIN** | **INE959E01011** |

**అటువంటి బదిలీలన్నీ ఆఫ్-మార్కెట్ మోడ్‌లో ఉండాలని దయచేసి గమనించండి. డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో మీ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్లను క్రెడిట్ చేయడంలో విఫలమైతే మీ టెండర్ చెల్లదు.**

iii. ఒకవేళ మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ ఈక్విటీ షేర్ల ఆన్‌లైన్ బదిలీ సౌకర్యాన్ని అందిస్తే అంగీకరించబడిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క ఫోటోకాపీకి బదులుగా మీరు ఈక్విటీ షేర్ల బదిలీకి సంబంధించిన కంప్యూటర్‌లో రూపొందించిన నిర్ధారణ యొక్క ప్రింట్ అవుట్‌ను జతచేయవచ్చు. బదిలీని ఆఫ్-మార్కెట్ మోడ్‌లో చేయాలని గుర్తుంచుకోండి.

iv. పైన పేర్కొన్న విధంగా వారి ఈక్విటీ షేర్లు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో జమ చేయబడతాయని మరియు ఆఫర్ వ్యవధి ముగిసేలోపు వారి దరఖాస్తు ఫారమ్ డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు చేరుతుందని నిర్ధారించుకోవడం పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల బాధ్యత.

v. ఈక్విటీ షేర్లు సంబంధిత వాటాదారులకు చెల్లించాల్సిన/చెల్లించబడే వరకు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో ఉంచబడతాయి. ఏదైనా సందర్భంలో, ఈక్విటీ షేర్లు ఆమోదించబడకపోతే, ఆమోదించబడని ఈక్విటీ షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల డిపాజిటరీ ఖాతాకు తిరిగి జమ చేయబడతాయి.

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని అనుమతులను (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా రెగ్యులేటరీ ఆమోదాలతో సహా) పొందడం డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ చేసే వాటాదారుల బాధ్యత.

vii. డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి.

viii. కొంతమంది పబ్లిక్ షేర్‌హోల్డర్‌లు తమ ఆఫర్ లెటర్‌ను అందుకోకపోయినా లేదా తప్పుగా ఉంచిన సందర్భంలో, వారు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్‌కి వ్రాయడం ద్వారా కాపీని పొందవచ్చు. స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1, న్యూ ఢిల్లీ-110020, భారతదేశం, 'స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్' అనే కవరును స్పష్టంగా సూచిస్తుంది. ఇంకా, పబ్లిక్ షేర్ హోల్డర్‌లు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్ వెబ్‌సైట్ నుండి ఆఫర్ లెటర్ యొక్క సాఫ్ట్ కాపీని పొందవచ్చు అంటే www.skylinerta.com లేదా మేనేజర్ యొక్క వెబ్‌సైట్ నుండి డీలిస్టింగ్ ఆఫర్‌ని పొందవచ్చు అంటే www.cornoratenrofessionals.com.

ix. మీ ఈక్విటీ షేర్‌లను అందించే విధానానికి సంబంధించి మీకు ఏదైనా స్పష్టత అవసరమైతే, దయచేసి డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌ను సంప్రదించండి లేదా డీలిస్టింగ్ ఆఫర్‌ను నిర్వహించండి.

**8.2. భౌతిక రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :**

8.2.1. జూలై 31, 2020 నాటి SEBI సర్క్యులర్ నంబర్. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/144 ప్రకారం, ఫిజికల్ ఫారమ్‌లో షేర్‌లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ ఈక్విటీ షేర్‌లను డీలిస్టింగ్ ఆఫర్ కింద పాల్గొనడానికి/టెండర్ చేయడానికి అనుమతించబడతారు. నిష్క్రమణ అవకాశాన్ని పొందాలనుకునే పబ్లిక్ షేర్ హోల్డర్‌లు మరియు డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనాలని భావిస్తున్న వారు ధృవీకరణ ప్రక్రియల కోసం క్రింది పత్రాన్ని పంపవలసి ఉంటుంది:

i. ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్ (లు) :

ii. చెల్లుబాటు అయ్యే షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారమ్(లు) బదిలీదారులు (అంటే, అన్ని నమోదిత షేర్ హోల్డర్‌లు ఒకే క్రమంలో మరియు కంపెనీలో రిజిస్టర్ చేయబడిన నమూనా సంతకాల ప్రకారం) పూరించి సంతకం చేసి, బదిలీకి అధికారం ఇచ్చే సముచిత స్థలంలో తగిన సాక్ష్యమివ్వాలి. ధృవీకరణ, అవసరమైన చోట, (బొటనవేలు ముద్రలు, సంతకం వ్యత్యాసం మొదలైనవి) వారి అధికారిక ముద్ర క్రింద మేజిస్ట్రేట్/నోటరీ పబ్లిక్/బ్యాంక్ మేనేజర్ ద్వారా చేయాలి.

iii. స్వీయ-ధృవీకరించబడిన PAN కార్డ్ కాపీ (జాయింట్ హోల్డర్ల విషయంలో, అన్ని బదిలీదారుల PAN కార్డ్ కాపీలు) :

iv. వారు ఆఫర్ షేర్లను కలిగి ఉన్న క్రమంలోనే (ఆఫర్ షేర్లు ఉమ్మడి షేర్లలో ఉన్న సందర్భాలలో పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ) సక్రమంగా సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్ :

v. పవర్ ఆఫ్ అటార్నీ, కార్పొరేట్ ఆథరైజేషన్ (బోర్డు రిజల్యూషన్/నమూనా సంతకంతో సహా), మరణ ధృవీకరణ పత్రం మరియు వారసత్వ ధృవీకరణ పత్రం యొక్క నోటరీ చేయబడిన కాపీ లేదా అసలు వాటాదారు మరణించినట్లయితే, వర్తించే వీలునామా వంటి ఏదైనా ఇతర సంబంధిత పత్రాలు. అదనంగా, పబ్లిక్ షేర్ హోల్డర్ యొక్క చిరునామా కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో నమోదు చేయబడిన చిరునామా నుండి మార్పుకు గురైతే, పబ్లిక్ షేర్ హోల్డర్ ఏదైనా ఒక దానితో కూడిన చిరునామా రుజువు యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీని సమర్పించవలసి ఉంటుంది. క్రింది పత్రాలు: చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డ్, ఓటరు గుర్తింపు కార్డు లేదా పాస్‌పోర్ట్ :

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ ఆఫర్ షేర్‌లకు సమ్మతిస్తూ జాయింట్ హోల్డర్‌ల ప్రకటన, వర్తిస్తే మరియు.

vii. వ్యక్తిగత/వ్యక్తిగతేతర వాటాదారుల కోసం FATCA మరియు CRS ఫారమ్‌లు.

8.2.2. ఈక్విటీ షేర్లను భౌతిక రూపంలో కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు పూర్తి పత్రాల సెట్‌ను సమర్పించకపోతే ఈక్విటీ షేర్‌లు అంగీకరించబడవని గమనించాలి. అక్వైరర్ ద్వారా ఆఫర్ షేర్ల అంగీకారం పత్రాల ధృవీకరణకు లోబడి ఉంటుంది. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ ఈక్విటీ షేర్‌లు/షేర్ సర్టిఫికేట్‌లు మరియు బదిలీ ఫారమ్(లు)ను డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా డీలిస్టింగ్ ఆఫర్ కింద తన బాధ్యతలను పూర్తి చేసే వరకు విశ్వసిస్తారు.

8.2.3. ఏదైనా పబ్లిక్ షేర్ హోల్డర్ ఆఫర్ లెటర్‌ను స్వీకరించడంలో విఫలమైతే లేదా తప్పుగా ఉంచినట్లయితే, కంపెనీ లేదా రిజిస్ట్రార్‌కు ఆఫర్‌కు వారి చిరునామాలో రాయడం ద్వారా కాపీని పొందవచ్చు, "**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్**" అని స్పష్టంగా గుర్తు పెట్టండి.

8.2.4. ఈ డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి. ఏదైనా ఛార్జీ, తాత్కాలిక హక్కు లేదా భారానికి లోబడి ఉన్న ఈక్విటీ షేర్లు తిరస్కరించబడటానికి బాధ్యత వహిస్తాయి.

8.2.5. ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని ఆమోదాలు (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా నియంత్రణ ఆమోదాలతో సహా) పొందడం తమ షేర్‌లను టెండర్ చేసే పబ్లిక్ షేర్‌హోల్డర్‌లందరి బాధ్యత, వాటాదారు దరఖాస్తుకు అటువంటి అన్ని ఆమోదాల కాపీని జతచేయాలి.

8.2.6. నాన్-రెసిడెంట్ షేర్‌హోల్డర్‌లు తాము టెండర్ చేసిన షేర్ల కొనుగోలుకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి పొందిన అసలు అనుమతి కాపీని కూడా జతచేయాలి. ఒకవేళ అవసరమైన RBI అనుమతిని సమర్పించనట్లయితే, ఆఫర్‌లో టెండర్ చేయబడిన అటువంటి ఈక్విటీ షేర్లను తిరస్కరించే హక్కు అక్వైరర్‌కు ఉంది.

8.3. పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ ("PoA హోల్డర్స్") ద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల తరపున ఈక్విటీ షేర్లు టెండర్ చేయబడిన సందర్భంలో, అప్లికేషన్ ఫారమ్‌లపై PoA హోల్డర్లు సంతకం చేయాలి. ఇంకా, PoA హోల్డర్‌లకు అనుకూలంగా అమలు చేయబడిన పవర్ ఆఫ్ అటార్నీ కాపీని కూడా అందించాలి, అలాంటి పవర్ ఆఫ్ అటార్నీ వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో సక్రమంగా నమోదు చేయబడలేదు.

8.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు దరఖాస్తు ఫారమ్‌తో పాటు వర్తించే విధంగా దిగువ పేర్కొన్న పత్రాలను సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు :

| వర్గం | విధానం/సమర్పించాల్సిపత్రాలు |
|---|---|
| **వ్యక్తిగత/HUF** | 1. దరఖాస్తు ఫారమ్ సక్రమంగా పూరించి, నమోదిత వాటాదారు(లు)చే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింటవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో). |
| కార్పొరేట్ | 1. బోర్డు రిజల్యూషన్ ద్వారా అధికారికంగా అధికారం పొందిన అధీకృత సంతకం ద్వారా కార్పొరేట్ లా దరఖాస్తు ఫారమ్ సక్రమంగా నింపబడి సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |
| పవర్ ఆఫ్ అటార్నీ ("POA") ద్వారా సమర్పించబడిన బిడ్స్ | 1. POA హోల్డర్(లు) ద్వారా పూరించి, సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో POA రిజిస్టర్ చేయకుంటే, PoA హోల్డర్‌లకు అనుకూలంగా PoA కాపీ సక్రమంగా అమలు చేయబడుతుంది. |
| సంరక్షకుడు | 1. సంరక్షకుడు/అప్లికేషన్ ఫారమ్ సక్రమంగా నింపబడి, అధీకృత సంతకందారుచే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ ఉత్పత్తి చేయబడిన షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |

**9. కార్యాచరణ షెడ్యూల్**

| **Particulars** | **రోజు మరియు తేదీ** |
|---|---|
| ప్రారంభ పబ్లిక్ ప్రకటన | బుధవారం, మే 03, 2023 |
| కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం రిజల్యూషన్. | బుధవారం, మే 24, 2023 |
| కంపెనీ వాటాదారులు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం తీర్మానం. | బుధవారం, జూలై 05, 2023 |
| BSE నుండి సూత్రప్రాయ ఆమోదం పొందిన తేదీ. | సోమవారం, అక్టోబర్ 30, 2023 |
| పేర్కొన్న తేదీ లేదా *లెటర్ ఆఫ్ ఆఫర్ పంపబడే వాటాదారుల పేర్లను నిర్ణయించడం. | గురువారం, డిసెంబర్ 07,2023 |
| వార్తాపత్రిక ప్రకటన ప్రచురణ తేదీ | శుక్రవారం, డిసెంబర్ 08, 2023 & శనివారం డిసెంబర్ 09,2023 |
| ఆఫర్ లేటర్ పంపాడానికి చివరి తేది | గురువారం, డిసెంబర్ 21, 2023 |
| ఆఫర్ ప్రారంభ తేదీ | మంగళవారం, డిసెంబర్ 26, 2023 |
| ఆఫర్ ముగింపు తేదీ | శుక్రవారం, ఏప్రిల్ 05,2024 |
| కొనుగోలుదారు ద్వారా షేర్ల ధృవీకరణ మరియు ఆమోదం కోసం చివరి తేదీ. | శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 |
| పరిశీలన చెల్లింపు కోసం ప్రతిపాదిత తేదీ. | మంగళవారం, ఏప్రిల్ 30, 2024 |

గమనిక: SEBI ద్వారా 2024 సంవత్సరానికి పబ్లిక్ సెలవుల ప్రకటనపై ఆధారపడి పై షెడ్యూల్ మారవచ్చు.

(*) పేర్కొన్న తేదీ పబ్లిక్ షేర్ హోల్డర్‌ల పేరును నిర్ణయించడం కోసం మాత్రమే, ఆఫర్ లెటర్ ఎవరికి పంపబడుతుందో. అయితే, కంపెనీకి చెందిన పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హులు.

**10. సమ్మతి అధికారి**

10.1. కంప్లయన్స్ ఆఫీసర్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

పేరు: మిస్టర్ రాజ్ శేఖర్ తివారీ చిరునామా: 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తరప్రదేశ్-226010 ఇ.మెయిల్: cssootersindia@gmail.com.

ఫోన్ నంబర్: 0522-3178490.

10.2. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు క్రెడిట్ రాకపోవడం లేదా ఆఫర్ షేర్‌ల చెల్లింపు లేదా డీలిస్టింగ్ ప్రాసెస్ మరియు ప్రొసీజర్ గురించి ఏవైనా సందేహాలు ఉంటే, వారు ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు లేదా ఆఫర్ మేనేజర్‌కి వాటిని పరిష్కరించవచ్చు.

| Corporate Professionals | Skyline Financial Services Pvt. Ltd. |
|---|---|
| కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ | స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| **D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా** | **D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1,న్యూఢిల్లీ-110020,ఇండియా** |
| సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీమతి.అంజలి అగర్వాల్, ఫోన్: 011-40622230/40622209 | సంప్రదింపు వ్యక్తి: శ్రీ పవన్‌సింగ్ బిష్ట్: ఫోన్: 011-26812682/83 & 40450193 నుండి 97 |
| ఇ-మెయిల్: mb@indiacp.com; వెబ్‌సైట్: www.corporateprofessionals.com | ఇ-మెయిల్: admin@skylinerta.com; వెబ్‌సైట్: www.skylinerta.com |
| **SEBI రిజిస్ట్రేషన్ నంబర్: INM000011435** | **SEBI రిజిస్ట్రేషన్ నంబర్: INR000003241** |
| చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం | చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం |
| కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: **U74899DL2000PTC104508** | కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: **U74899DL1995PTC071324** |

అక్వైరర్ కోసం మరియు తరపున

సం/- అమిత్ శ్రీవాత్సవ్

ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

తేది : 06.12.2023

ప్రదేశం : జగదీష్‌పూర్

08-12Pg6exHMNWJQEO/P:Layout 1 1/1/02 7:34 AM Page 1



# దక్షిణామూర్తికి విశేష అలంకరణ-అభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. రెండు రోజుల నుంచి వర్షం తగ్గుముఖం పట్టడంతో ఆలయానికి భక్తులు విచ్చేస్తున్నారు.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే



మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు.

అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.

ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానిదే పైచేయి

## - వైఎస్సార్సీలో అంతర్గత ఆందోళన ఎందుకు మొదలు? ఎపిలోనూ ఇదే రిపీట్ కానుందా? 2024 ఎన్నికల్లో కీలకం కానున్నారా?

**విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త** తెలంగాణ ఎన్నికల జాతర ముగిసింది. అయితే హైద్రాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపును పొందింది. ఇక్కడ ప్రధానంగా కాపు సామాజిక వర్గం పై చేయి సాధించింది. ఈ నియోజకవర్గంలో సెటిలర్సే ఎక్కువగా ఉన్నారు. ఏపి నుంచి వెళ్లి సెటిల్ అయిన కాపు/బలిజ సామాజిక వర్గం ఓట్లు దాదాపు 50 వేలు... అందులో జనసేన సాధించిన ఓట్లు 40 వేలు ఉన్నాయి. అంటే దాదాపు ఆంధ్రాలోని సామాజికవర్గం ఓట్లన్నింటినీ జనసేన గుల్లగుత్తగా ఊడ్చేసింది. కాగా ఇప్పుడు అందరి దృష్టి ఏపిలోని అధికార వైసీపీ మాత్రం అంతర్గతంగా ఒక అంశం తీవ్రంగా ఆందోళన పరుస్తుంది. ఇదే కూకట్‌పల్లి ఓటింగ్ సరళిని చూసి ఏపి రాజకీయ పార్టీలన్నీ తెలంగాణ ఎన్నికల్లో పాల్గొనకుండా సాకులు చెప్పి తప్పించుకున్నాయి. కానీ జనసేన పార్టీ మాత్రం మొండిగా మందడుగు వేసి 8 స్థానాల్లో 5 వేల కంటే తక్కువ ఓట్లు మాత్రమే సాధించింది. అనూహ్యంగా నలబై వేల ఓట్లు సాధించడం రాజకీయ విశ్లేషకులను కూడా ఆశ్యర్యాన్ని కలిగించింది. ఇప్పుడు అదే అంశం వైసీపీ 1-పాక్ టీంని కూడా ఆందోళనలో పడేసింది. అంటే రేపు ఏపిలో 2024లో జరగబోయే ఎన్నకల్లో కాపులు ప్రధానంగా ఉన్న దాదాపు 60 నియోజకవర్గంల్లో ఇదే ఓటింగ్ సరళి ఉండబోతోందని ప్రశాంత్ కిషోర్ 1-పాక్ టీం వైసీపీ అధినాయకత్వాన్ని హెచ్చరించినట్లు సమాచారం. దీన్ని అడ్డుకోవడం కోసం వ్యూహాల సిద్ధం చేసుకోవాలని వైసీపీ అధినాయకత్వం భావిస్తోందట.

# తిరుమల నుండి పరారై తెలంగాణ కామారెడ్డిలో ప్రత్యక్షం

## - వీడిన విద్యార్థుల అదృశ్యం కేసు

**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** జల్సాలకు అలవాటు పడిన ముగ్గురు విద్యార్థులు ఇళ్ళ నుండి నగదు, లాప్‌టాప్‌లతో పరారైన వారి ఆచూకీ గురువారం ఉదయం తెలిసింది. బుధవారం మధ్యాహ్నం వారివారి ఇళ్ళనుండి పరారైన ముగ్గురు విద్యార్థులు సాయంత్రం తిరుపతి లోని ఓ హోటల్‌లో భోజనం చేసి రైల్వేస్టేషన్‌లో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి నిజామాబాద్‌కు చేరుకున్నారు. వీరు తెలంగాణా రాష్ట్రం కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో ఉండగా అక్కడి పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. తదుపరి తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. తిరుమల 2టౌన్ పోలీసులు కామారెడ్డికి బయలుదేరారు. శుక్రవారం ఉదయం తిరుపతికి తీసుకుని రానున్నారు. పాఠశాలకు వెళ్ళిన ముగ్గురు ఏడవతరగతి విద్యార్థులు పాఠశాలలో పరీక్షలకు హాజరుకాకుండా అదృశ్యమయ్యారు. బుధవారం సాయంత్రానికి ఈ ఘటన వెలుగుచూడటంతో తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. తిరుమలలో ఆర్‌బిసెంటర్‌లో నివాస ముంటున్న ఎస్.కృష్ణ, ఎస్.లక్ష్మిల కుమారుడు ఎస్, చంద్రశేఖర్(13), పోలీసు విశ్రాంతి భవనం వెనుకవైపు ఉంటున్న యోగేశ్ కుమారుడు వైభవ్(13), శ్రీవర్ధన్(13)లు ముగ్గురూ బుధవారం



ఉదయం ఇళ్ళనుండి తిరుమలలోనే ఉన్న ఎస్వీహైస్కూల్‌కు వెళ్ళడం, మధ్యాహ్నం ఇళ్ళకు వెళ్ళి పరారవడం విదితమే. కనిపించకుండా పోయిన ముగ్గురు విద్యార్థులు సురక్షితంగా కామారెడ్డిలో ఉండటంతో తల్లిదండ్రులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **హైదరాబాద్-కొట్టాయం-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :** ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే నెంబర్ 07167 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి జనవరి 23 వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12-25 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం సాయంత్రం 4:40 గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి బుధవారం కొట్టాయం నుంచి హైదరాబాద్ బయల్దేరే నెంబర్07168 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి జనవరి 24 వరకు ప్రతి బుధవారం రాత్రి 8:25 గంటలకు కొట్టాయంనుంచి బయల్దేరి గురువారం రాత్రి 10:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మ ఆర్గ మధ్యంలో సికింద్రాబాద్, చెర్లపల్లి, మధిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆలువ, ఎర్నాకులం టౌన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**మచిలీపట్నం-కొట్టాయం-మచిలీపట్నం ప్రత్యేక రైళ్లు :** ప్రతి మంగళవారం మచిలీపట్నం నుంచి కొట్టాయంకు బయల్దేరే నెంబర్ 07169 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి జనవరి 16 వరకు ప్రతి మ ంగళవారం రాత్రి 9:35 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి బుధవారం రాత్రి 10:05 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి గురువారం కొట్టాయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07170 ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 14 ను ంచి జనవరి 18 వరకు ప్రతి గురువారం తెల్లవారు జామున (బుధవారం అర్ధరాత్రి)12:30 గంటలకు కొట్టాయం నుంచి బయల్దేరి, శుక్రవారం తెల్లవారు జామున 3:00 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-కొట్టాయం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :** సికింద్రాబాద్ నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07157 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 18 తేదీల్లో సోమవారాల్లో సాయంత్రం 4:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మంగళవారం రాత్రి 10:05 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07158 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13, 20 తేదీల్లో ప్రతి బుధవారం తెల్లవారు జావున (మంగళవారం అర్ధరాత్రి) 12:30 గంటలకు బయల్దేరి గురు వారం తెల్లవారు జామున 4:35 గంటలకు సికింద్రా బాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో బేగం పేట, లింగంపల్లి, వికారాబాద్, త ఆం డూర్, సేడం, యా ద్గీర్, కృష్ణ, రా యచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆల్వే, ఎర్నాకులం టౌన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**హైదరాబాద్-కొట్టాయాం-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :** ప్రతి గురువారం హైదరాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే నెంబర్ 07159 ప్రత్యేక ఎక్ స్ప్రెస్ ఈ నెల 14, 21 తేదీల్లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3:50 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి 10:00 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి శనివారం కొట్టాయం నుంచి హైదరాబాద్ బయల్దేరే నెంబర్ 07160 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, 23 తేదీల్లో కొట్టాయం నుంచి శనివారం తెల్లవారుజామున 12:30 గంటలకు కొట్టాయం నుంచి బయల్దేరి ఆదివారం తెల్లవారుజామున 5:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో సికింద్రాబాద్, చెర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డో ర్నకల్, ఖమ్మం, మాధిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈ రోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆల్వే, ఎ ర్నాకులం టౌన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# తిరుమలలో గదులు ఖాళీచేస్తే - కాషన్‌డిపాజిట్ సులభతరం!

## - యుపిఐ విధానంలో గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ రీఫండ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదులకు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఓ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్‌ను క్రెడిట్, డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమఅవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం, భక్తుల నుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్‌డిపాజిట్ రీఫండ్ కోసం కొంతమంది భక్తులకు 20రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**-యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:** గదుల కాషన్‌డిపాజిట్



ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతన విధానం అమలుచేశారు. భక్తులు తమతమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్ల వద్ద ఈ విధానంలో నగదు చెల్లించేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతంమంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేస్తున్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ, విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,100,500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు. వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్‌డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్‌డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.

# యూనివర్సిటీ విద్యార్థుల మధ్య చిచ్చు రేపిన పుట్టినరోజు వేడుకలు

## - బాణాసంచా కాల్చడంతో ఘర్షణ

**శ్రీకాకుళం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** పుట్టినరోజు వేడుకల్లో బాణాసంచా కాల్చడంతో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిన సంఘటన శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వర్శిటీలోని వంశధార వసతిగృహంలో ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి వసతి గృహ ఆవరణలో నిర్వహించారు. దీంతో పలువురు విద్యార్థులు బాణాసంచా కాల్చారు. పీజీ, న్యాయశాస్త్రం కోర్సుల సెమిస్టర్ పరీక్షలు జరుగుతుండడంతో ఆయా విభాగాల విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అర్ధరాత్రి వేళ ఎందుకు ఇలా చేస్తున్నారని ఇంజినీరింగ్ విద్యార్థులను ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దిగారు.

# తిరుమల సమాచారం

# భక్తులకు మరింత మెరుగైన సేవలు

## చెన్నై, పుదుచ్చేరి టిటిడి స్థానిక ఆలయాల సలహామండలి



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే తరహాలోనే పలుచోట్ల వెంకన్న ఆలయాల్లో నిత్యకైంకర్యాలు నిర్వహించి, భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. ఈ ఆలయాల పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు టిటిడి స్థానిక ఆలయాల సలహామండళ్ళను నియమించింది. తమిళనాడులోని చెన్నై, పుదుచ్చేరిలో టిటిడి ఆలయాలకు నియమితులైన నూతన సలహామండలి సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చెన్నై స్థానిక సలహామండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు శంకర్ పాల్గొన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందిస్తామని నూతన సలహా మండలి సభ్యులు తెలిపారు.

# శ్రీవారి ఆలయ ప్రతిష్టను మంటగలపొద్దు

# స్వామిని సంతృప్తిగా దర్శించుకోనివ్వండి

## రాయలసీమ పోరాటసమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి



**తిరుపతి,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలవాడా గోవిందా...గోవింద అంటూ నిత్యం లక్షలామంది భక్తులు తిరుమలకు వస్తున్నారని, వీరికి ఆలయంలోపల సన్నిధిలో సిబ్బంది భక్తుల చేయిపట్టి లాగడం ఎంతవరకు పవిత్రత అని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందిన హైదరాబాద్ భక్తులను సన్నిధిలో విధులు నిర్వహించిన సిబ్బంది చేయిపట్టిలాగారని ఆరోపణలు రావడం బాధాకరమన్నారు. ఆలయంలోపల లఘు, మహాలఘు విధానం అమలుచేస్తున్న టిటిడి అధికారులు భక్తుల పట్ల గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. స్వామివారి ఆలయపవిత్రతను కాపాడాలని, భక్తుల్లో భగవంతుడ్ని చూడాలని కోరారు. టిటిడిలో తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై వచ్చే అధికారుల నియంతృత్వ పోకడలకు ఉద్యోగులు, సిబ్బంది ఆవేదన చెందుతున్నారన్నారు. తిరుమల ఆలయంలోప్రతి భక్తుని గర్భాలయం చివరి గడప కులశేఖరపడి వరకు అనుమతించి శ్రీవారిని సంతృప్తికరంగా దర్శించుకునేలా చూడాలని, ధర్మకర్తలమండలి ఛైర్మన్ నిర్ణయంతీసుకుని ప్రకటించాలని నవీన్‌డిమాండ్ చేశారు. శ్రీవాణి టిక్కెట్లు 10,500 రూపాయలు ఇచ్చి తీసుకున్న భక్తులకు ఆలయంలోపల సన్నిధిలో లైన్‌క్లియర్ చేయండి అని టిటిడి సిబ్బంది భక్తులను ఇలా లాగేస్తున్నారని అన్నారు.



# తుఫాన్ బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలి

## - నీట మునిగిన వరిచేలను పరిశీలించిన టిడిపి, జనసేన నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో మూడు రోజుల పాటు భారీగా కురిసిన వర్షాలకు వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిడిపి, జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలోని పసుపల్లి గ్రామంలో ముంపు నీటిలో మునిగిన వరిచేలను ఇరు పార్టీల నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు షేక్ సుభాన్, టూమేన్ కమిటీ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్, కో కన్వీనర్-నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మదా చంటిబాబులు మాట్లాడుతూ మూడు రోజులు కురిసిన భారీ వర్షాలకు వరిపంటతో పాటు అరటి, ఉద్యాన పంటలు నీటి పాలైనా పట్టించుకునే వారు లేరన్నారు. వర్షాలు తగ్గి రెండు రోజులుగా పరిస్థితి మామూలుకి వచ్చినా పంట నష్టాన్ని అంచనా వేసేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి రాకపోతే అన్నదాతలకు ఎవరు న్యాయం ఎవరు చేస్తారని నిలదీశారు. మూడు రోజుల పాటు ముంపు నీటిలో నానిన వరి మొలకెత్తుతోందని, తక్షణమే అధికారులు ధాన్యం తేమ శాతాన్ని చూడకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పసుపల్లి గ్రామంలో సుమారు నాలుగు వందల ఎకరాలలో వరి పంటను వేయగా మూడు వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నీటి సంఘాల ద్వారా సాగునీటి కాలువలు, డ్రైన్లను శుభ్రం చేసే వారని, వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనా కాలంలో రైతుల ప్రయోజనాల కోసం ఏ ఒక్క పని చేపట్టలేదని ఆరోపించారు. పంట నష్ట పోయిన రైతులకు టిడిపి, జనేసేన పార్టీలు అండగా నిలుస్తాయన్నారు.

# లాకుల వద్ద పేరుకుపోయిన చెత్త తొలగించాలి : మంత్రి పినిపే విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పరిధిలో పలుచోట్ల లాకులు వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూడు వెంటనే తొలగించాలని రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ పురపాలక సంఘ, డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. గురువారం డంపింగ్ యార్డ్ వద్ద, బస్టాండ్ వద్ద వంతెనలలో పేరుకుపోయిన తూడును, పూడికను అదేవిధంగా ఈదరపల్లి- నడిపూడి మార్గంలోని కుమ్మరి కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను మంత్రి విశ్వరూప్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పేరుకుపోయిన తూడును పూడికలను పూర్తిగా తొలగించి ముంపుకు తావు లేకుండా చర్యలు గైకొనాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పంట కాలువలు డ్రైన్లలో పూడికలు పేరుకుపోయిన నేపథ్యంలో వెంటనే తొలగించి ఏవిధమైన ముంపుకు తావులేకుండా



అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ మూలంగా కుంభవృష్టిగా కురిసిన భారీ వర్షాలకు తోడు ఈ యొక్క తూడు మూలంగా ముంపు నీరు సక్రమంగా క్రిందికి పారడం లేదనది క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించడం జరిగిందని ఈ యొక్క పూడికతీత పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక పురపాలక సంఘ కమీషనర్ విజిపి నాయుడు స్థానిక తహసీల్దార్ పి శ్రీ పల్లవి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, ఎంపిడీఓ జె.వెంకటేశ్వరరావు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన





11లో

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆడారి



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గత రెండు రోజులుగా తుఫాను కారణంగా ఎడతెరుపు లేకుండా కురిసిన వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల్లో గురువారం ఆడారి ఆనంద్‌కుమార్ పర్యటించారు. ఈ మేరకు 60వ వార్డు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని అధికారులను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు 60వార్డు ఎంఐజి కాలనీలో గెడ్డ ఆధునికరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా వర్షాల కారణంగా కూలిన ప్రహరీను పరిశీలించారు. తక్షణమే ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల బాధితులకు అందుబాటులో ఉండాలని స్థానిక నేతలకు సూచించారు. పర్యటనలో వార్డు వైసిపి నేతలు పాల్గొన్నారు.





### జనసేనను ఏ పార్టీలోనూ..

# విలీనం చేయను

- రాష్ట్ర భవిష్యత్ కోసం పొత్తులు తప్పనిసరి - స్టీల్‌ప్లాంట్ కోసం శాయశక్తులా కష్టపడతా
- సుందరపు సతీష్‌కుమార్ పార్టీలోకి రావడం మరింత బలం పెరిగింది- జనసేన అధినేత పవన్








11లో

# తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలం

- టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్

అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో మిచోంగ్ తుఫాన్ బీభత్సం సృష్టించిందని మూడు రోజులుగా విపరీతమైన గాలులతో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో అనకాపల్లి జిల్లాలో అత్యధిక భాగం వరి పంట మునిగిందని 205 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని వరి చేను గాలులకు నేలకొరిగిందని జిల్లా వ్యాప్తంగా 32వేల ఎకరా ల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని పలుచోట్ల దెబ్బతిన్న ఇల్లు ఆవులు, పాడైన మగ్గాలు ఆందోళనలో రైతు ఉన్నారని సహాయక చర్యలు ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం వైసీపీ ప్రభుత్వం తాడేపల్లి పిల్లి దోచుకోవడం దాచుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ ముందస్తు వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారులు మంత్రులు మొద్దు నిద్రలో ఉన్నారని తుఫానుకు ముందు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కావలసిన శాండ్ మైను వైను, ఇతర దోపిడీ చేస్తున్న ముందస్తు పథక రచనల్లో సగం కూడా తుఫాను బాధితులను కాపాడడంలో జగన్‌రెడ్డి మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా బాధ్యతారహితంగా వ్యవహరించారని తాడేపల్లిలో కూర్చొని తాము అధికారులకు చెప్పింది ఎంతవరకు అమలయిందో తెలియాలంటే జగన్‌రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయికు వెళ్లి పరిశీలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లు నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు - మిగతా 11లో

## 28వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

- ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి



11లో

## తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు



11లో

# ప్రతి ధాన్యం గింజనూ కొంటాం : బూడి



11లో



### కూకట్‌పల్లి నియోజకవర్గంలో

# కాపు సామాజిక వర్గానిదే పైచేయి

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

తెలంగాణ ఎన్నికల జాతర ముగిసింది. అయితే హైద్రాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గం మాత్రం ప్రత్యేక గుర్తింపును పొందింది. ఇక్కడ ప్రధానంగా కాపు సామాజికవర్గం పైచేయి సాధించింది. ఈ నియోజకవర్గంలో సెటిలర్సే ఎక్కువగా ఉన్నారు. ఏపి నుంచి వెళ్లి సెటిల్ అయిన కాపు/బలిజ సామాజిక వర్గం ఓట్లు దాదాపు 50 వేలు... అందులో జనసేన సాధించిన ఓట్లు 40 వేలు ఉన్నాయి. అంటే దాదాపు ఆంధ్రాలోని సామాజికవర్గం ఓట్లన్నింటినీ జనసేన గుల్లగుత్తగా ఊడ్చేసింది. కాగా ఇప్పుడు అందరి దృష్టి ఏపిలోని అధికార వైసీపీ మాత్రం అంతర్గతంగా ఒక అంశం తీవ్రంగా ఆందోళన పరుస్తుంది. ఇదే కూకట్‌పల్లి ఓటింగ్ సరళిని చూసి ఏపి

**-వైసీపీలో అంతర్గత ఆందోళన ఎందుకు మొదలయ్యింది**

**- ఏపిలోనూ ఇదే రిపీట్ కానుందా!**

**- 2024 ఎన్నికల్లో కీలకం కానున్నారా?**

రాజకీయ పార్టీలన్నీ తెలంగాణ ఎన్నికల్లో పాల్గొనకుండా సాకులు చెప్పి తప్పించుకున్నాయి. కానీ జనసేన పార్టీ మాత్రం మొండిగా ముందడుగు వేసి 8 స్థానాల్లో 5 వేల కంటే తక్కువ ఓట్లు మాత్రమే సాధించింది. అనూహ్యంగా నలబై వేల ఓట్లు సాధించడం రాజకీయ విశ్లేషకులను కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇప్పుడు అదే అంశం వైసీపీ 1-పాక్ టీంని కూడా ఆందోళనలో పడేసింది. అంటే రేపు ఏపిలో 2024లో జరగబోయే ఎన్నకల్లో కాపులు ప్రధానంగా ఉన్న దాదాపు 60 నియోజకవర్గంల్లో ఇదే ఓటింగ్ సరళి ఉండబోతోందని ప్రశాంత్ కిషోర్ 1-పాక్ టీం వైసీపీ అధినాయకత్వాన్ని హెచ్చరించినట్లు సమాచారం. దీన్ని అడ్డుకోవడం కోసం వ్యూహాల సిద్ధం చేసుకోవాలని వైసీపీ అధినాయకత్వం భావిస్తోందట.

## గొప్ప నాయకుడు ... జగన్

- మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు



11లో

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

**- గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



గాజువాక,డిసెంబర్7, ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం జీవీయంసీ 75వ వార్డు అయ్యన్నపాలెం సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజవాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సచివాలయం పరిధిలో 18కోట్ల 85లక్షల 78వేల 349వందల రుపాయలతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.అమ్మఒడి, విద్యాదీవెన, రైతు భరోసా, కాపునేస్తం, వైయస్ఆర్ఆసరా, బీసీ నేస్తం, డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైయస్ఆర్ భీమా మిత్ర, తదితర పథకాలతో పేద ప్రజలకు అన్ని విధాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మేలు చేసారని అన్నారు. ఒక్క 75వ వార్డులోనే సుమారు రూ. 13కోట్ల 75లక్షలతో పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసిన ప్రతిపక్షాలు కుళ్ళికుంటున్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలలో మరోసారి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. అనంతరం పథకాల పట్టికను అమలు జరిపే తీరును తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాజువాక వైకాపా నాయకులు మర్దపూడి పరదేశి, ధర్మాల శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, వాసు,వెంపాడ పెంటయ్య గోవింద్, మొల్లి ఆనంద్ కార్యకర్తలు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భవాని భక్తుడు దుర్మరణం



గాజువాక డిసెంబర్ 7, ప్రభాతవార్త

లారీ ఢీకొన్న ప్రమాదంలో సైకిల్‌పై వెళుతున్న భవాని మాల ధరించిన వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. గాజువాక కణితిరోడ్డు జగ్గు జంక్షన్ వద్ద జరిగిన ఈ సంఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... పెదగం ట్యాడలో నివాసం ఉంటున్న బి.భాస్కరరరావు(65) తుక్కును సేకరించి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం తుక్కును సేకరించి అమ్ముకు నేందుకు వై జంక్షన్ నుంచి జగ్గు జంక్షన్ మీదుగా వెళుతుండగా గంగవరం పోర్ట్‌నుంచి బొగ్గు లోడుతో వెళుతున్న లారీ జగ్గు జంక్షన్ వద్ద ఢీకోనడంతో లారీ చక్రాల క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. శరీరమంతా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుడు భవాని మాల ధరించి ఉన్నాడు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

## తుఫాన్ బాధితులను పరామర్శించిన దాడి రత్నాకర్

కశింకోట, డిసెంబరు 7, ప్రభాతవార్త



ఇటీవల మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను గురువారం అనకాపల్లి వైసీపీ పార్లమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్ గురువారం పరిశీలించి రైతులను పరామర్శించారు. మండలంలోని ఏను గతుని, తీడ,చెరకాం, గొబ్బూరు, నూతగుంటపాలెం గ్రామాలలో పర్యటించారు. తుఫాన్ కారణంగా నీటి మునిగిన పంటనలు పరిశీలించారు. నష్టం ఎంతవరకు వాటిల్లిందని రైతులను అడిగి తెలుసు కున్నారు. పంట నష్టంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తానన్నారు. కార్యక్ర మంలో రైతులు అందే రమణ, యాదగిరి రామారావు,సర్పంచ్ కలిగట్ల అప్పలస్వామినాయుడు, చిరికి సత్యనారాయణ,మళ్ల మణిగోపి,వెన్నెల చినదేముళ్ళ,తీడ ఎంపిటీసి దేగల అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ పైలా దేవుళ్ళ,కోయిలాడ నాగు,దాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సిమెంట్ కార్మికుడ్ని యాజమాన్యం ఆదుకోవాలి



కశింకోట,డిసెంబరు 7, ప్రభాతవార్త

బయ్యవరం వద్ద గల సాగర్ సిమెంటు ప్యాక్టరీలో పని చేస్తున్న ఒమ్మి శ్రీను విధుగు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తున్న తరుణంలో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయిన విషయం తెలిసిందే.గురువారం సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు,ఆర్ శంకర్‌లు శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకాల మరణం చెందడం వల్ల ఇప్పుడు ఎలా బతకాలో అని విలపిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబాన్ని సాగర్ సిమెంట్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆదుకోవాలని కోరారు. కార్మికుని కుటుంబానికి రావలసిన పిఎఫ్,ఇఎస్ఐ, బీమా, గ్రాట్యుటీ,ఆర్థిక సహాయం అందేలా మాజమాన్యం, తోటి కార్మికులు,ఉద్యోగులు ఆదుకోవాలని కోరారు.

## నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి

**- మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**

కశింకోట,డిసెంబరు 7, ప్రభాతవార్త



మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుకు ఎకరాకి 30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గురువారం రైతులతో కలసి మండలంలోని ఏనుగుతుని, జె.తుని, నూతనగుంటపాలెం, చిన్నఏనుగుతుని గ్రామాలలో గురువారం పర్యటించారు.ఈ నీటి మునిగిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని ప్యాలెస్‌లో పడుకుంటే రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయని విమర్శించారు.స్థానిక మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపీలకు దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు.రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు.కనీసం తుఫాన్ బాధితులకు పునరావాసం కూడా కల్పించలేకపోయారని విమర్శించారు.నష్టపోయిన రైతులకు ఎకరాకి 30 వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేసారు.ఈయన వెంట పార్టీ నాయకులు కాయల మురళీ,గొంతిన శ్రీనివాసరావు, మజ్జి నిరంజన్‌కుమార్, నైనంశెట్టి రమణారావు, పేట్‌దర్రా, యలమంచిలి వెంకటరావు,ఒల్లెంగల రమేష్,ద్వారపురెడ్డి సత్తిబాబు,అంటే సన్యాసిరావు,ఉప్పుగూడ వెంకటేష్, కాపుశెట్టి శివ,వెంకటఅప్పారావు సంతోష్,మలసాల నాగాజ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యవరంలో కూలిన చర్చి భవనం



కశింకోట, డిసెంబరు 7, ప్రభాతవార్త

ఇటీవల మిచాంగ్ తుఫాన్ వలన భారీ వర్షాల కారణంగా మండలంలోని బయ్యవరం గ్రామంలో గల చర్చి భవనం కూలి పోయింది.ఈ చర్చిలో క్రైస్తవ మతస్తులు ప్రార్థనలు చేస్తారు.భారీ వర్షాల వలన ఎవరూ వెళ్లకపోవడంతో పెద్ద మొత్తంలో ప్రాణనష్టం తప్పింది.చర్చిలో భక్తులు ఉంటే చాలా ఘోరం జరిగి ఉండేదని స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

## తుఫాన్ తాకిడికి గిరిజన రైతు మృతి?

కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో గురిసిన భారీ వర్షాల తాకిడికి మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ, ముకుడుపల్లి గ్రామానికి చెందిన కొర్రాశరత్ అనే రైతు మృతిచెందినట్లు తెలిసింది. ఈనెల6న కురిసిన కుండపోతవర్షం సమయంలో గ్రామానికి దగ్గరలోని పొలానికివెళ్లి తిరిగొస్తూ రైతు కొర్రాశరత్ మార్గమధ్యలో చిక్కుకుని మృతిచెందినట్లు ప్రాథమిక సమాచారంబట్టి తెలుస్తోంది. ఈ విషయమై పూర్వాపరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## ఫ్రెండ్లీ పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

**- కొయ్యూరు సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌కె.బాజీలాల్**




కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్ధవంతంగా అమలు చేస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషిచేస్తానని కొయ్యూరు సర్కిల్ నూతన సిఐ ఎస్.బాజీలాల్ తెలిపారు. ఇంతవరకు రాజ వొమ్మంగిలో పనిచేసిన ఆయన కొయ్యూరు బదిలీ కాబడి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ-సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమన్నారు. గంజాయి, నాటుసారాలను పూర్తిగా నిర్మూలిస్తానన్నారు. రానున్న ఎన్నికలను అందరి సహకారంతో ప్రశాంతంగా నిర్వహించడానికి విశేషకృషి చేస్తానన్నారు. కాగా నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన బాజీలాల్‌ను కొయ్యూరు ఎస్ఐ రాజారావు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఇదిలా ఉండగా ఇంతవరకు ఇక్కడ సిఐగా పనిచేస్తున్న ఎ.స్వామినాయుడు రాజవొమ్మంగి బదిలీ కాబడిన విషయం పాఠకులకు విధితమే.

## 20 లీటర్ల సారాతో ముగ్గురు మహిళల అరెస్టు



కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

మండలంలోని సూరేంద్రపాలెం శివారులో వేర్వేరుచోట్ల నాటుసారా తయారుచేస్తున్న ముగ్గురుమహిళలను పట్టుకుని వారివద్దనుండి 20లీటర్ల నాటుసారా స్వాధీనంచేసుకుని వారిని అరెస్టుచేసినట్టు కొయ్యూరు ఎస్ఐ రాజారావు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారంమేరకు తమసిబ్బంది, మహిళాపోలీసులతో కలిసి దాడులు నిర్వహించగా అంబటిగంగమ్మ అనే మహిళ 10లీటర్లసారాతోనూ ఒకచోట, సాగినదేవి, అరిమెల ఆదిలక్ష్మి అనే మరోఇద్దరు మహిళలు 10 లీటర్ల సారాతోనూ మరోచోట పట్టుబడ్డారని ఎస్ఐ వివరించారు. ఈమేరకు వారిపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సిఐ బాజీలాల్ నేతృత్వంలో నాటుసారా,గంజాయి నిర్మూలనకు ప్రత్యేకచర్యలు చేపడుతున్నామని, సారా,గంజాయి విక్రయించినా,తరలించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజారావు హెచ్చరించారు.

## రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం!

**- మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి**



కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో మండలంలో 202 హెక్టార్లలోని పంట నాశనమైనట్టు ప్రాధమికంగా గుర్తించా మని, అయితే తడిచిన ధాన్యం రంగుమారినా స్థానికంగా రైతుభరోసా కేంద్రాల వద్ద కొనుగోలుకేంద్రాలు ఏర్పాటుచేసి కొనుగోలుచేస్తామని, రైతులు అధైర్యపడవద్దని మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు. గురువారం ఆమె తమసిబ్బందితో కలిసి పలుగ్రామాల్లో నీటమునిగిన వరిని పరిశీలించారు. అయితే తడిచిన వరిపనలను ఒడ్డుపై ఆరబెట్టి 5శాతం ఉప్పుద్రావణాన్ని పిచికారి చేస్తే మొలకెత్తకుండా ఉంటాయని రైతులకు సూచించారు. అలాగే జిల్లాస్థాయి వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు వరి నష్టతీవ్రతకై అంచనా వేసేందుకు గణన నిర్వహించనున్నట్టు ఆమె వివరించారు.

## సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ




కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

ఈనెల 11 నుంచి 15 వరకు మండలంలోని 23 గ్రామసచివాలయాల పరిధి సిబ్బంది, గ్రామవాలంటీర్లకు మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయం మరియు వెలుగు కార్యాలయంలో శిక్షణాకార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య గురువారం ఒకప్రకటనలో తెలిపారు. కావున ముందుగా వివరించిన షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామసచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు విధిగా శిక్షణాకార్యక్రమానికి హాజరుకావాలని ఎంపిడిఒ సీతయ్యకోరారు. ఈనెల 4 నుంచి 9 వరకు నిర్వహించతలపెట్టిన శిక్షణ కార్యక్రమాలు తుఫాన్ కారణంగా రద్దయిన విషయం పాఠకులకు తెలిసిందే.

## ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాల్సిందే!

**అధికార వైసిపి జెడ్పీటిసి వారా నూకరాజు డిమాండ్**



కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో వరిపంట తడిచిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని జెడ్పీటిసి వారానూకరాజు డిమాండ్ చేసారు. గురువారం ఆయన మండలంలోని గుమ్మడివానిపాలెంలో తుపాన్‌ప్రభావంతో తడిచిన వరిచేలను పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో రైతులు శ్రమ, పెట్టుబడి వృధా అయిపోయాయని విచారం వ్యక్తంచేసారు. ప్రతిరైతును ప్రభుత్వం అదుకుంటుందన్న విశ్వాసం తనకుందన్నారు. సర్పంచ్ పొట్టిక భవాని, మండల వైసిపిబూత్‌కన్వీనర్ పొట్టికపోతురాజు, స్థానిక విఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

## మినుములూరు గడ్డికాలనీలో నీళ్ల ట్యాంక్ నిర్మించాలి



పాడేరు, డిసెంబర్7, ప్రభాతవార్త:

మండలం మినుములూరు గడ్డికాలనీ 4వార్డులో సుమారు యాభై కుటుంబాలు నివసిస్తున్నాయని అయితే మే మంతా త్రాగటానికి ఒక నుయ్యి మాత్రమే ఉందని అయితే వర్షాలు పడితే ఆ నుయ్యిలో నీళ్లు కూడా కలుషితం అవుతున్నాయని మహిళలు వాపోతున్నారు.దీంతో బందపొలం గ్రామం శివారు పొలాల్లో ఉన్న చిన్నపాటి ఊట గెడ్డ నీటిని తోడుకొని మినుములూరు రావలసి వస్తుందని కావునా నాల్గవ వార్డులో త్రీగునీటి సమస్య పరిష్కారానికి త్రాగునీటి ట్యాంక్‌ను నిర్మించి నీటి సమస్యను పరిష్కరించాలని మినుములూరు సచివాలయం సెక్రటరీ చిన్నికి మహిళలు గురువారం కలిసి వినతి పత్రం అందజేసారు.వినతి పత్రం అందజేసిన వారిలో గడ్డికాలనీ మహిళలు డి.భీమలమ్మ,కె. రాజులమ్మ,కె.లక్ష్మి,జి.నీలమ్మ గడ్డికాలనీ నాల్గవ వార్డుకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాడివలసలో కూలిపోయిన పెంకిటిళ్లు

పాడేరు,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పాడేరు మండలం దోకులూరు పంచాయితీ గాడివలస గ్రామానికి చెందిన డి.చిన్నమ్మికి చెందిన పెంకిటిళ్లు కూలిపోయిందని బర్సింగి పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి సత్తిబాబు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. తుఫాన్‌లో ఇళ్లను కోల్పోయి నిరాశ్రయురాలైన చిన్నమ్మికి ఆర్థిక సహాయం అందించాలని లేదంటే కొత్తగా గృహం మంజూరు చేసి న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ సత్తిబాబు కోరారు.

## బాధితులను పట్టించుకున్న నాథుడే లేడు

**- జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్**





నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్‌రాయవరం మండలం పెనుగోలు గ్రామంలో వర్షం కురిస్తే వరాహనది వల్ల ప్రాంతవాసుల కష్టాలు వర్ణనాతీతంగా నెలకొంటాయని అయితే బాధితుల సమస్యలు పట్టించు కోవడంలో అధికారులలో చిత్తశుద్ధి కొరవడిందని జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. బుధవారం మీచౌంగ్ తుపాను ప్రభావం వల్ల పెనుగోలు గ్రామం నీటమునిగిన ప్రాంతాలు పర్యటించి భాదితుల కష్టాలపై ఆవేదన వ్యక్తంచేసారు. ఈసంధర్భంగా శివదత్ మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు పెనుగోలు ప్రాంత భాదితుల సమస్యలను అధికారుల దృష్టికి తెలియచేసినా పరిస్థితిని చక్కదిద్దడంలో విఫలం చెందారన్నారు. గత20ఏళ్ళుగా వర్షంనీరు వెళ్ళేందుకు దారిమార్గం లేదన్నారు. వరాహనది పొంగిన ప్రతిసారీ వరదనీరు గ్రామంలోనికి చొరబడి ప్రాంతాలను ముంచేస్తున్నప్పటికీ పాలకులు అధికారులు ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. నీటిముం పుకు గురౌతున్న గ్రామంలో ప్రధానంగా పెనుగోలు సమస్య ఉందన్నారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసారన్నారు. ఈవిషయంపై పాదయాత్రలు వినతిపత్రాలు అందచేసినా చెవిటోడుచెవిలో శంఖం ఊదినట్లుగా ప్రస్తుత పరిస్థితి ఉందన్నారు.రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన పార్టీ కలయికతో ప్రభుత్వాని స్థాపిస్తామని ప్రజల సమస్యలను నెరవేరుస్తామని ఈసంధర్భంగా జనసేన రాష్ట్రపార్టీ కార్యదర్శి శివదత్ తెలియచేసారు.

## క్షేత్రస్థాయిలో పంటనష్టం అంచనా వేసి ఆదుకోవాలి



మాకవరపాలెం, డిసెంబరు 7,ప్రభాతవార్త :

అకాల వర్షాలకు అతాకులమైన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను అదుకోవాలని మండల టిడిపి డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మండలంలో తుఫాన్ కారణంగా అతాకుతలమైన వరి పంటను నేరుగా పోల్లాలోనికి వెళ్లి నేరుగా పరిశీలించి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈమేరకు టిపిడి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు అర్.శేషుకుమార్ అధ్వర్యంలో మండలంలోని సర్పానది పరివాహక ప్రాంతం జి.కోడూరు మాకవరపాలెం జి.గరం గ్రామాల పంటపొలాల్లో పర్యటించిన టిపిడి నాయకులు అరుకాలం కష్టించి పండించిన పంట ఫలసాయం అందే సమయంలో తుఫాన్ విపత్తుతో రూపంలో సర్వనాశం చేసిందన్నారు.దీనిపై వెంటనే ప్రభుత్వం స్పంధించి పంట నష్టాన్ని అంచనావేసి రైతులను అదుకోవాలని వారు డిమాండ్ చేసారు. చిన్న,సన్నకారు రైతులు ఎకరానికి రూ,30వేలు చొప్పన పెటుబడులు పెట్టి పంట చేతకందే సమయంలో విపత్తు కారణంగా పూర్తి స్థాయిలో నష్టపోయామని రైతులు టిడిపి నాయకులు వద్ద తమ గోడు వినిపించారు.పంట నష్టంపై తీవ్రస్థాయిలో స్పంధించిన టిడిపి నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పకునే వైసిపి ప్రభుత్వం రైతులను అదేకోవడంలో చిత్తశుద్ధి కనబరచాలన్నారు. మండలంలో గతంలో ఒక్కరే వ్యవసాయాధికారి ఉండేవారని రైతుబరోసా కేంద్రాలు పేరిట ప్రతీ సచివాలయ పరిదిలో వ్యవసాయ అధికారులు ఉన్నప్పటికి నష్టపరిహారం అంచనావేయడంతో ఎందుకు జాప్యం జరుగుతుందే చెప్పాలని డిమాండ్ చేసారు. మండల తెలుగుదేశంపార్టీ తరుపున మండలంలో రైతులు నష్టపోయిన పంట వివరాలు నష్టపోయిన నష్టాన్ని అంచనా వేసి నివేదికను తహాశీల్థార్ వ్యవసాధికారితోపాటు తమ నాయకుడు అయ్యన్న పాత్రుడుకి అందజేయడం జరుగుతుందన్నారు. టిపిపి నేతలు లాలంరాము సిద్దాబత్తుల వెంటరమణ (శ్రీను) రుత్తల జోగిపాత్రుడు కేతిరెడ్డి చిరంజీవి శీరంరెడ్డి రమణ దుంగల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బకులూరులో వైనీడ్స్ ఎపి జగన్, పల్లెనిద్ర

కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త




మండలంలోని బకులూరులో మండలవైసిపినేతలు 'వై నీడ్స్ ఎపి జగన్' అలాగే పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి బడుగురమేష్, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, గాడిసత్యనారాయణ, సర్పంచ్ పొట్టికశ్రీను, ఉపసర్పంచ్ కుమారి, కన్వీనర్లు, గృహసారథులు, పంచాయితీపెద్దలు దేవుడు, కూడాచిన్నయ్య, వెంకన్నతాత, గోవింద్, బంటుబుజ్జి, కాళ్లవనంబాబు, వేములరమణ, మూర్తి, పెయ్యలరాజుబాబు తదితరులు పాల్గొని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ఇంటింటికివెళ్లి ప్రచారంచేస్తూ, మరలా రాష్ట్రానికి సిఎంగా జగనే ఎందుకు కావాలో? ప్రజలకు వివరించారు.

## 'వెలుగు సిసి'ని పరామర్శించిన ఎంపిపి!



కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన మండలంలోని బాలారం గ్రామానికి చెందిన వెలుగుసిసి నాగమణిని గురువారం ఎంపిపి బడుగురమేష్, మండలపార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపిసీనియర్‌నేత గాడిసత్యనారాయణ, కాళ్లవనంబాబు, బంటుబుజ్జి పరామర్శించారు. ఈ సంధర్భంగా ప్రమాదం జరిగినతీరును, ప్రస్తుతం అందుతున్న వైద్యచికిత్సను ఆరాతీసారు. ఆందోళన చెందవద్దంటూ ధైర్యంచెప్పారు. కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



కూనవరం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

విలీన మండలాల్లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను మాజీ శాసనసభ్యురాలు వంతల రాజేశ్వరి గురువారం టిడిపి శ్రేణులతో కలిసి సందర్శించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా కూనవరం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి నష్టపోయిన పంట పొలాలను సందర్శించారు. తుఫాన్ కారణంగా చేతికందిన పంటలు మొత్తం నీటిపాలయ్యాయని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆమె అన్నారు. మిర్చి, వరి, పొగాకు, మినుము, పత్తి తదితర పంటలు పూర్తిగా నష్టం వాటిల్లిందని, ఇంకా వర్షపు నీటిలో పంట పొలాలు ఉన్నాయని ఆమె అన్నారు. వివిధ గ్రామాలలోని రైతులు తాము ఎదుర్కొంటున్న బాధలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని అంటూ పంట నష్టపోయిన ప్రతీ ఎకరానికి రూ.50వేల రూపాయలు నష్ట పరిహారం ప్రభుత్వం తక్షణం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం పరిహారం ఇచ్చిన వ్యవసాయ భూములకు సైతం పంట నష్టపరిహారం ఇవ్వాలని ఆమె అన్నారు. రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆమె అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రెండు రోజుల్లో మా పార్టీ కార్యాచరణ ప్రకటిస్తామని కూడా ఆమె అన్నారు. ఆమె వెంట టిడిపి, జనసేన సమన్వయ కమిటీ అధ్యక్షులు కుర్ల రాజశేఖరరెడ్డి, తోటకూరి వెంకన్న, షేక్ రసూల్, జనసేన నాయకులు నరేంద్ర కుమార్, టిడిపి సీనియర్ నాయకులు చెలకాని ఉమ, వెంకటలక్ష్మి, తెలుగు యువత నాయకులు గడేసుల రంజిత్ కుమార్, శీలం నాగేశ్వరరావు, వరలక్ష్మి, సైదులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో గీతం పరిశోధనా కేంద్రాలు

## - వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త




బోధనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రూ. 100కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని తద్వారా శాస్త్ర విజ్ఞానంలో దేశం గర్వించ తగ్గ అత్యున్నత పరిశోధనలను నిర్వహించాలనేది తమ లక్ష్యం అని గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం వెల్లడించారు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న గీతం కెమిస్ట్రీ రీసెర్చి కాన్ఫడెన్స్ 2023 ను ఆయన ప్రారంభించారు ఇంజనీరింగ్ సైన్స్ ఫార్మశీ వైద్య విభాగాల మధ్య అనుసంధానంతో అతర్విభాగ పరిశోధనలపై తాము దృష్టి సారిస్తున్నామన్నారు. ఈసందర్భంగా ఆయన రసాయనిక శాస్త్ర వేత్తలు పరిశోధకులు పర్యావరణ హితం కోరే విధంగా హరిత రసాయన శాస్త్ర ఉత్పత్తులను అందించాలన్నారు. పరిశ్రమల నుంచి ప్రకృతికి హాని కలిగించని ఉత్పత్తులను తయారు చేసే సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు. ఆహార ఉత్పత్తుల వృద్ధికి క్రిమిసంహారకాలను రసాయన ఎరువులను వాడటం ప్రజల ఆరోగ్య భద్రతకు మితిమీరిన యాంటీ బయాటిక్స్ వాడకం తగ్గేలా ప్రత్నామ్మాయ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని శాస్రత వేత్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న తరివనంత పురం లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడు య్కేషన్ అండ్ రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ జె ఎన్ మూర్తి ప్రభుత్వ పరిశోధన కేంద్రాలతో పాటు గీతం వంటి విశ్వవిద్యాలయాలలో సైన్స్ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ పరిశ్రమల నుంచి మనిషి ప్రాణాలు నిలిపే ఔషధాల వరకు రసాయన శాస్త్రంతో రసాయన శాస్త్రంతో ముడి పడి ఉన్నాయని అన్నారు. బయోకెమిస్ట్రీ జియో బయోకెమిస్ట్రీ వంటి నూతన శాస్త్రాలు రసాయన శాస్త్రం నుంచి పుట్టాయన్నారు. అయితే శిలాజి ఇంధనాలు ప్లాస్టిక్ వంటివి పర్యావరణాన్ని దెబ్బ తీయకుండా హరిత రసాయన ఉత్పత్తులపై పరిశోధనలు జరపాలన్నారు. రసాయన విభాగం అధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు విభాగం ప్రగతిని వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ, సదస్సు కన్వీనర్లు డాక్టర్ శివాజీ బారక్ డాక్టర్ అనిక్ సేన్ డాక్టర్ ఎ జనా, డాక్టర్ భట్టాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

## - జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాధన్



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 13నుంచి 2024 జనవరి 11వకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ సమన్వయకర్త కమిటీ చైర్మన్ కె యస్ విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాసోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా గత ఉత్సవాల కంటే మెరుగైన వసతులను కల్పించాలని సూచించారు. మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లపై సమన్వయకమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షత గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లు దివ్యాంగుల కొరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు పారిశుధ్యం వైద్య శిబిరాలు విద్యుత్ శాఖాధికారులతో సమీక్షిస్తూ జెసి పలు సూచనలు చేశారు. అనంతరం మార్గశిర మాసోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈసమావేశంలో శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం సహాయ కమిషనర్ కార్య నిర్వహణాధికారి కె శిరీష, సహాయ కార్యనిర్వహణ అధికారి వి రాంబాబు, జివిఎంసీ అదనపు కమిషనర్ వై శ్రీనివాస్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యులు పోలీసు జివిఎంసీ రెవెన్యూ దేవాదాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి నిత్యవసరకులు వితరణ



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా పావర్‌హిమ్ కమిటీ ప్రేరణ తో హెచ్‌ఆర్ పరివర్తన ప్రక్రియలో భాగంగా గురువారం విశాఖ పట్నం ఆదర్శనగరంలో వృద్ధాశ్రమానికి కొత్త బట్టలు, కిరణా సామాగ్రి, బియ్యం, కుక్కర్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి ఆదాయ వనరులు లేని సీనియర్ సిటిజన్స్ వారు బ్యాంక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సిఎస్ఆర్ కార్యక్రమం ఉద్యోగులు అందరిలో సామాజిక బాధ్యత బావాన్ని పెంపొందించడానికి సామాజ శ్రేయస్సు కొసం తిరిగి ఇవ్వడానికి నిర్వహించబడింది. కార్యక్రమంలో హృషికేష్ మిశ్రా డిజిఎం, సంతోష్ ప్రభు డిజిఎం, సుధాకర్ ఏజిఎం జూనియర బ్యాంకు పార్‌హిమ్ ప్రతినిధి డివిఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శానిటేషన్ చేపట్టాలి : డిఎంహెచ్‌వో

జగదాంబ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను వెలిసిన తర్వాత పారిశద్యం విజ్రుంబించే అవకాశం ఉన్నందున శుక్రవారం నుండిప్రత్యేక శానిటేషన్ చేపట్టాలని డా.జగదీశ్వరరావు ప్రాధమిక, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు ఆదేశించారు, పంచాయతి మునిసిపల్‌అధికారులతో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు సమన్వయంతో వ్యవహరించి శానిటేషన్ డ్రైవ్‌జరిగేలా, తుఫాను భారీ వర్షాల కారణంగా నీరు కలుషితమై పలు వ్యాధులు సోకే ప్రమాదముందని ప్రజలుజాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కలుషితనీరు తాగడం వల్ల డయేరియా , టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదముందన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. చల్లని గాలులు చెవులలోనికి వెళశ్రీడం వలన దగ్గు, జలుబు వచ్చే అవకాశం ఉంద్నారు. కనుక చెవులకు మఫ్లర్లు, దూది ధరించాలన్నారు. ప్రజలు బయట ఆహార పదార్థాలు తినరాదని, కాచిన నీళ్ళు త్రాగాలన్నారు. ఎటువంటి అనారోగ్యం ఉన్నాఅన్నిఆరోగ్యకేంద్రాల సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికరి డా.పి.జగదీశ్వరరావు తెలిపారు.

# 9వ తేదీన హారేరామ,హారే కృష్ణ సంకీర్తన

జగదాంబ, డిసెంబర్ 7,ప్రభాతవార్త

రాగమయి సినీ సంగీత సంస్థ వ్యవస్థాపకురాలు కందర్పరాధ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6 గంటలవరకు హారేరామ, హారేకృష్ణ సంకీర్తనాకార్యక్రమాన్ని వన్‌టౌన్ బురుజుపేట ప్రాంతంలో గల రామాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కందర్పరాధ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, భక్తులంతా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

**వార్త రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996

# విశిష్టసేవలతోనే విజయం సాధిస్తా!

## -విజెఎఫ్ అధ్యక్షుడిగా గంట్ల నామినేషన్

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



వీజేఎఫ్ అధ్యక్షునిగా నామినేషన్ వేసిన గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. వైజాగ్ జర్నలిస్ట్ ల ఫారమ్ కార్యవర్గం ఎన్నికలు ఈనెల 22న జరగనున్న నేపధ్యంలో ప్రసిడెంట్ స్థానానికి సంబంధించి గురువారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి బి ప్రభాకర్ శర్మకు గురువారం పలువురు సభ్యులతో శ్రీను బాబు మాట్లాడుతూ గతంలో తనాఉ సభ్యులకు చేసిన విశిష్ట సేవలే తనను గెలిపిస్తాయన్నారు. అంకిత భావంతో సభ్యుల ప్రోత్సాహంతో పనిచేసే విజెఎఫ్ ను అంతర్జాతీయ జాతీయ స్థాయి గుర్తింపు కు కృషి చేశాన్నారు. గతంలో ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడు గా తన పరిధి మేరకు సేవలు అందించానన్నారు. సభ్యులకు విధ్య వైద్యంతో పాటు రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించమన్నారు. జర్నలిస్టు పిల్లలకు ఉపకార వేతనాలు ప్రతిభా అవార్డ్సు అందజేశామన్నారు. అన్ని పండుగల నిర్వహణ చేశామన్నారు. అన్ని పండుగలు నిర్వహన చేశామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నామని ఇందుకు తమ వంతు సాయ సహకారాలను పూర్తిగా అందిస్తామన్నారు. శ్రీనుబాబు నామినేషన్ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి నారాయణ పెద్ద ఎత్తున జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు. అప్పన్న సన్నిధిలో పూజలు తొలుత సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారిని గురువారం గంట్ల శ్రీను బాబు దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు.

# కొత్త ఓటర్ లిస్టులో అవకతవకలపై ఫిర్యాదు : బుద్ధ

అగనంపూడి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ పాల్గొని ఇటీవలే ఓటర్ లిస్టులు ఇచ్చిన దానిపై గతంలో జరిగినఅవకతవకలు చనిపోయినవారు వలస వెళ్లిన వారు డబుల్ ఎంట్రీలు, 79,559మది ఉన్నారని వాటిని తొలగించమని గతంలోనే చెప్పినప్పటికీ వాటితోనే కొత్త ఓటర్ లిస్టు ఇచ్చారని ఆయన తెలిపారు. దీనిపై అనకాపల్లి జిల్లా ఎన్నికల పర్యవేక్షకులు యువరాజు సమాధానం చెబుతూ ఈనెల 15వ తేదీ లోపు అన్ని సరిచేసి కొత్త ఓటర్ లిస్టులు ఇస్తామని తెలియజేశారని తెలిపారు.

# దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేసిన ఆడారి



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

గురువారం 61వ వార్డు ప్రకాష్ నగర్‌కు చెందిన దివ్యాంగురాలు పొంక్కళ్ళ వరలక్ష్మీ కి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వీల్ చైర్ అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భంలో స్థానిక నాయకులు ఆమె దయనీయ పరిసిత్థిని ఆడారి ఆనంద్‌కుమార్ కి వివరించారు. దానికి ఆయన స్పందించి వీల్ చైర్ ఇస్తానని మాట ఇచ్చిన ప్రకారం గురువారం వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా తో కలిసి చక్రాల కుర్చీని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక కస్టమర్ చర్యలు ప్రారంభించిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

అల్లిపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తమ కస్టమర్ సెంట్రిక్ విధానానికి అనుగుణంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ చెన్నై ఆంధ్రప్రదేశ్ లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నెల్లూరు తిరపతి, ఒంగోలు విజయవాడ రాజమండ్రి కాకినాడ, గుంటూరు) ప్రభావిత ప్రాంతాల్లో నెల్లూరు తిరిపతి ఒంగోలు విజయవాడ, రాజమండ్రికాకినాడ గుంటురు) వినియోగదారులు కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది టీ కేఎం దాని డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ లను ఏర్పాటు చేసింది అవసరమైన కస్టమర్ కు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది అదనంగా టొయోటా సుషో ఇన్సూరెన్స బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితిలలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికి టీ కేం ఎం తన డీలర్ అవుట్‌లేట్‌ల ద్వారా కస్టమర్‌లకు చురుగ్గా సేవలందించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగించడంలో స్థిరత్వంను ప్రదర్శిస్తుంది టాయోటా కస్టమర్లు టొయోటా హెల్ప్‌లైన్ డెస్క్ ద్వారా సహాయం కోసం సంప్రదించవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# అమెజాన్ ఫ్యాషన్‌తో వార్డ్‌రోబ్ రిఫ్రెష్ సేల్

జగదాంబ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అమేజాన్ ఫ్యాషన్ సంస్థ ఇప్పుడు తమ 13వ ఎడిషన్‌తో ఉన్న అత్యంత అంచనా వేయబడిన వార్డ్ రోబ్‌రిఫ్రెష్ సేల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థప్రతినిధి వెల్లడించారు. డిసెంబర్ 8వ తేఈ నుంచి 13 వరకు, ఈ ఆరు రోజుల షాపింగ్ విలాసం ప్రముఖ అంతర్జాతీయ మరియు దేశంలో అభివృదిలి చెందిన ఫ్యాషన్ బ్రాండ్సయైన వాన్ హ్యూషేన్, వీరో మోడా, ఎవీస్, ఆడిదాస్‌ప్యూమా, ఫాసిల్, ఐటాన్, అమెరికన్ టూరిస్టర్, మోకోబర గివా, జెనీమ్ తదితర ఎన్నో బ్రాండ్స్ విస్రత శ్రేణిపై ఆకర్షణీయమైన డీల్స్ మరియు ఆఫర్స్‌ను వాగ్ధానం చేస్తుంది. మనం 2023s వీడ్కోలు చెబుతున్న సందర్భంలో , రాబోయే వత్సరం ముగింపు సంబరాలు క్రిస్మస్‌బ్రంచెస్ మరియు ఇళ్ళల్లో జరుపుకునే పార్టీలు వివాహాలుకోసం నూతన ఉత్పత్తులు ఆమెజాన్‌లో ఉన్నాయన్నారు.

# నేడు కన్యమరియమ్మ కొండగుడి పండుగ

జగదాంబ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వన్‌టౌన్ ప్రాంతంలో గల ప్రసిద్ధి గాంచిన కన్యమరియమ్మ కొండగుడి పండుగ నేడు ఘనంగా నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తున్న సందర భంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లును చేస్తున్నారు. అంతేకాకుండా కొండగుడిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అంతేకాకుండా పరిసరప్రాంతాలను పరిశుభ్రంచేయించారు. అంతేకాకుండా కన్యమరియమ్మ గుడిని, వెనుకభాగంలో ఉన్న గుహను, అక్కడి కన్యమరియమ్మ విగ్రహానికి అలంకరించారు. కొండగుడిని గత నెలరోజులుగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును వన్‌టౌన్ పోలీసులు ఏర్పాటు చేసారు. తరలివచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా వాహన పార్కింగ్‌లకు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేసారు.

# ఘనంగా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ క్రిస్మస్

జగదాంబ, డిసెంబర్ 7,ప్రభాతవార్త



పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం పెంటపాడు మండలంలోని మేనవల్లూరులో గురువారం పెంటపాడు మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ సభకు రెవరెండ్ శామ్యూల్ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ విచ్చేసిన వారందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే క్రిస్మస్ పండుగ అంటేనే యేసుక్రీస్తును ఆరాధించడమేనన్నారు. ఆయన జననమే ఒక ప్రతే్యకతను సంతరించుకుందని, మానవాళికోసం ఆయన భువికేతెంచారన్నారు. భూతభవిష్యత్ వర్తమాన కాలాలకు సాక్ష్యంగా యేసుక్రీస్తు పుట్టుక జరిగిందని తెలిపారు. మనం జన్మించిన తర్వాత అత్యున్నత స్థానానికి ఎదగడానికి కృషి, పట్టుదలతో చేరుకోవాలని సూచించారు. మన ప్రియతమ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఈ రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యప్రసంగీకులుగా రెవరెండ్ జి.జ్యోతిఆనంద్, రెవరెండ్ మోజెస్, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ నాయకులు,క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఓట్ల కుంభకోణంలో చంద్ర, పవన్‌కు ఓటమి తప్పదు

## - తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్



విశాఖసిటి, డిసెంబర్ 7,ప్రభాతవార్త

ఎపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో నారాచంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌తోపాటు తెలుగుదేశం–జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులంతా ఓటమిపాలవుతారని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ పేర్కొన్నారు. అక్రమంగా ఓట్ల తొలగింపు కారణంగా తెలుగుదేశం జనసేన పార్టీలు ఓటమి చెందుతాయన్నారు. ఇదే విషయమై గురువారం మధ్యాహ్నం వెలగపూడిలో సెక్రటరియట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖేష్‌కుమార్ మీనా, ఐఎఎస్ ప్రధాన ఎన్నికల అధికారి, పదవి రీత్యా, ప్రభుత్వం ముఖ్యకార్యర్శి సాధారణ పరిపాలన (ఎన్నికల) శాఖ ఓట్ల తొలగింపు అక్రాలను వివరించామన్నారు. అధికార వైసిపి వలంటీర్లసహాయంతో తెలుగుదేశంపార్టీ అనుకూ వ్యక్తులఓట్లను తొలగించిందన్నారు. ఇదేవిధంగా తన ఓటును కూడా తొలగించారని ప్రస్తావించారు. ఈవిషయమై ఇప్పటికే విశాఖపట్నం జిల్లాకలెక్టర్‌కు , జిల్లా ఎన్కిల అధికరి ఎ.మల్లిఖార్జునకు ఫిర్యాదుచేస్తే ఈఆర్వో రామ్మోహనరావు స్వయంగా మ ఇంటివద్దకు వచ్చి ఫారం 7 ద్వారా ఓటు గల్లంతుకాలేదని కేవలం గరుడాయాప్ కారణంగాఓట్లు గల్లంతయ్యాయని స్పష్టం చేశారన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల సంఘం తక్షనమే జోక్యం చేసుకునిమొత్తం ఓటర్ల జాబితాను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని తెలుగుశక్తి అధ్యక్షుడ బివిరామ్ డిమాండ్‌చేసారు. ఇదేవిషయమై ఆయన కేంద్ర ఎన్నికల కమిషన్‌కు బుధవారం ఫిర్యాదు చేసారు. రాబోయే ఎన్నికలలో గెలుపే పరమావధిగా సిఎం జగన్మోహనరెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. ఈక్రంలోనే ఎవరైతే తమ పార్టీకి ఓటు వేయరని భావిస్తున్నారో వారి ఓట్లను తొలగించి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి పాల్పడని విధంగా అతి భారీకుంభకోణానికితెరతీసారని ఆరోపించారు. మరోవైపు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి గడచిన పది సంవత్సరాలుగా బెయిల్‌పై ఉన్నారని, టువంటి వ్యక్తిని తక్షణమే ఎన్నికలలో పోటీచేయకుండా అనర్హత వేటు వేసే విధంగా సంస్కఐనలు తీసుకురావాలని బివిరామ్ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసారు. ఈ విషయమై కేంద్ర ఎన్నికల కమిషన్‌తోపాటు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి, సుప్రీంకోర్టు ఛీఫ్‌జస్టిస్‌కార్యా లయాలకు వినతిపత్రం సవర్పించానన్నారు. ఓటుహక్కు తొలగింపుపై ఎనిమిది వారాల్లోగా నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తిచేసారు.

# గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కారా ్యలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలను దరఖాస్తులను తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు మరికొన్ని సంబంధిత అధికారులను రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఘాట్‌లో రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన కొండచరియలు

## - తొలగించిన రోడ్లు భవనముల శాఖ



పాడేరు,డిసెంబర్7,ప్రభాతవార్త:

మిచౌంగ్ తుపాన్ కారణంగా గత మూడు రోజులుగా కురిసన కుండపోత వర్షానికి పాడేరు ప్రధాన ఘాట్ రోడ్డులో బుధవావారం రాత్రి కొండచరియలు విరిగిపడి రోడ్డుమీదకు పడటం అలాగే చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా పడిపోవడం అలాగే కొండ ప్రాంతాల నుంచి మట్టి రాళ్లు కొట్టుకు రావడంతో బుదవారం రాత్రి పాడేరు ఘాట్‌లో వాహనాలు రాకపోకలు నిలిపివేసారు. దీంతో రాత్రంతా మైదాన ప్రాంతాల నుంచి పాడేరుకు పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు ఎటువంటి వాహన రాకపోకలు జరగలేదు. బుధవారం రాత్రి కూడా ఆర్‌అండ్‌బి అధికారులు అప్రమత్తం అయి రోడ్డుపై పడిన కొండచరియలను జెసిబితో తొలగించే పనులు చేపట్టారు. గురువారం ఉదయం ఆర్‌అండ్‌బి అధికారులు సిబ్బందితో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘాట్ పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పాడేరు ఘాట్‌లో ఎక్కడెక్కడ కొండచరియలు విరిగిపడ్డారో అలాగే చెట్లు రోడ్డుపై పడ్డాయో వాటిని పాడేరు ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బాలసుదం రబాబు సిబ్బందితో ఘాట్ రోడ్డు అంతా పరిశీలించారు. దీంతో రోడ్డుకు అడ్డంగా పడిఉన్న మట్టిపెల్లలను, మట్టిని, పెద్ద పెద్ద బండరాళ్లను, అలాగే చెట్లను జెసిబితో తొలగించి ఉదయం నుంచి సాయంత్రం వరకూ యుద్ధ ప్రాతిపదికన తొలగింపు పనులను పూర్తిచేసి ఘాట్ రోడ్డును క్లీయర్ చేసారు. పాడేరు ఆర్‌అండ్‌బి ఈఈ బాలసుందరబాబు రోజంతా దగ్గరుండి రోడ్డుపై పడిఉన్న రాళ్లు, మట్టి, చెట్లను స్వయంగా దగ్గరుండి తొలిగించే పనులను పర్యవేక్షించారు. ఈఈ వెంట సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు. దీంతో ఇరువైపులా వాహన రాకపోకలు యధావిధిగా నడుస్తున్నాయి.





## ప్రత్యేక శానిటేషన్ చేపట్టాలి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు

పీఎం పాలెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వెలిసిన తర్వాత వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున శుక్రవారం నుండి ప్రత్యేక శానిటేషన్ చేపట్టాలని డా.జగదీశ్వరరావు వారు ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు ఆదేశించారు. పంచాయితీ మునిసిపల్ అధికారులతో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు సమన్వయంతో వ్యవహరించి శానిటేషన్ డ్రైవ్ జరిగేలా, తుఫాను భారీ వర్షాలు కారణంగా నీరు కలుషితమై పలు వ్యాధులు సోకే ప్రమాదముందని ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కలుషిత నీరు త్రాగడం వలన డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదముందన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. చల్లని గాలులు చెవులలోనికి వెళ్ళడం వలన దగ్గు, జలుబు వచ్చే అవకాశం ఉంది కనుక చెవులకు మఫ్లర్లు, దూది పెట్టుకోవలన్నారు. దోమలు కూడా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కాచి చల్లార్చిన నీటిని త్రాగవలెను, వ్యాధులు సోకిన వారు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రమునకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను పొందాలని, క్షీణించిన పారిశుధ్యం కారణంగా అంటు వ్యాధులు ప్రబలినట్లు ఎక్కడ వినిపించకూడదని వైద్య ఆరోగ్య సిబ్బందికి ఈ అంశంపై పూర్తి శ్రద్ధ కనపర్చాలని, మలేరియా సిబ్బంది కూడా తమవంతు బాధ్యతగా గ్రామాలు, పట్టణాలలో దోమలు నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కనుక పై విషయాలను గుర్తుపెట్టుకుని ప్రజలందరూ బయట ఆహార పదార్థాలు తినకూడదని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సాధ్యమైనంత వరకు మంచి నీటి పాత్రలపై మూతలు పెట్టాలని, వేడి ఆహారం తీసుకోవాలని, పిల్లలపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రముల వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలియచేశారు.

## డా.కుప్పిలి సురేష్ బాబుకు సోషల్ సర్వీస్ డాక్టర్ అవార్డు



పీఎం పాలెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పాత గాజువాకలో ప్రమీల కళ్యాణ మండపంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జరిపిన ఆత్మీయ సమ్మేళనములో ఆ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామ చంద్రారెడ్డి ఆ సంస్థ ఉక్కునగరం కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అందులో భాగంగా సమాజంలో వివిధ రంగాలలో సేవ చేస్తున్న వారికి వారికి సన్మానించారు. అందులో భాగంగా వైద్య విభాగం నుండి అనేక ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు అనేక గిరిజన గ్రామాలు వైద్య సేవలు చేసినందుకుగాను సామాజిక ప్రజా వైద్యులు డా కుప్పిలి సురేష్ బాబుకు సోషల్ సర్వీస్ డాక్టర్ అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. డా.సురేష్ మాట్లాడుతూ తన సేవలు 24గం.లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందులో గాజువాక మానవతా గాజువాక కమిటీ చైర్మన్ డి రామకృష్ణంరాజు, సెక్రెటరీ బి.సత్యరావు, గౌరీ ప్రసాద్, గోవిందరావు, శ్రీనివాసరావు తిరుపతిరావు, అశోక్ బుచ్చిరాజు, శ్రీకాంత్, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రావికమతం వరకే ఆర్టీసి బస్సులు : నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్

నర్సీపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వడ్డాది బ్రిడ్జి, బంగారుమెట్ట వద్ద కల్వర్టు దెబ్బతిన్న కారణంగా నర్సీపట్నం నుంచి చోడవరం వెళ్లే బస్సులను రావికమతం వరకు మాత్రమే నడపటం జరుగుతుందని నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కల్వర్టు మరమ్మత్తులు పూర్తి కాగానే తిరిగి యధావిధిగా బస్సులు నడుస్తాయని, ఈ విషయాన్ని ప్రయాణీకులు గమనించాలని కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నర్సీపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నర్సీపట్నం మండలం ధర్మసాగరంకు చెందిన తోటకూర సీతారాం అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన భార్యకు 2లక్షలు, కానేటి ఆనంద్‌కు రూ.70వేలు, నారికానపు సంధ్యకు రూ.18వేలు, యామగిరి నూక రాజుకు రూ.లక్షా 20వేలు, భీమిరెడ్డి స్వామినాయుడుకు రూ.56వేలు, బంగారు లోవతల్లికి రూ.52వేలు, జాలరి గంగాతల్లికి రూ.60వేలు మొత్తం రూ.5.76లక్షల చెక్కులను ఏడుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, సర్పంచ్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



నర్సీపట్నం, డిసెంబర్ 7,ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా మిచింగ్ తుఫాన్ భీభత్సంతో చేతికి అందించిన రైతు పంటలు నేలపాలై అనకాపల్లి జిల్లాలో రైతాంగం కన్నీరు మున్నీరవుతున్నారని, కావున తక్షణమే తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ డిమాండ్ చేశారు. నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం మండలాల్లో కల్లాలలో తడిసిన అరబెట్టిన ధాన్యాన్ని, పొలాల్లో నీటిలో మునిగిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చెబుతున్న మాటలకు ఆచరణలకు పొంతనలేదని ఆయన విమర్శించారు. ఇక్కడ రైతు భరోసా కేంద్రాలు ఏమీ పని చేయడం లేదని కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయడం లేదన్నారు. మరోపక్క జిల్లా వ్యవసాయ అధికారులు మండల అధికారులు తడిసిన ధాన్యాన్ని అమ్ముకోవాలని సలహాలు ఇస్తున్నారని, రైస్ మిల్లర్లు చాలా తక్కువ ధరకు అడుగుతున్నారని రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారన్నారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న నీటి నిల్వను బయటకు పంపేందుకు అవసరమైన యంత్రాలను ప్రభుత్వం సరఫరా చేయాలని, తడిసిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి మాక్ రెడ్డి రామునాయుడు మాట్లాడుతూ నష్టపోయిన ఆహారపు పంటలకు ఎకరానికి 40000 వాణిజ్య పంటలకు 75 వేలు చొప్పున పరిహారం చెల్లించాలని, పంటలన్నిటికీ బీమా వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు. రంగు మారిన తడిసిన ధాన్యం అరటి మొక్కజొన్న ప్రతి పంటలను నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని వారన్నారు. చాల్వా వరి సాగు చేసే రైతులకు అవసరమైన వరి విత్తనాలు ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని కౌలు రైతులు తీసుకున్న పంట రుణాలు రద్దుచేసి తిరిగి రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం నాయకులు గొల్లు గురుబాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, రైతులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను సమీక్షించి అంచనా వేయాలి



యలమంచిలి, డిసెంబర్ 7,ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో గురువారం యలమంచిలి, కట్టుపాలెం, కొత్తపలెం, పులపర్తి, రామారాయుడుపాలెం, తేరువుపల్లి, బాయ్యవరం గ్రామాలలో వ్యవసాయ జిల్లా అధికారి బి.మోహనరావు పర్యటించారు. మండలంలో తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న వరి పంటలను సమీక్షించి మండల స్థాయి లెవెల్లో అంచనాలు వేసి రిపోర్ట్ వేయమని అడిగి రైతుల పంట పొలంలో అవసరం మేరకు అందుబాటులో ఉన్న రైతులను చిన్న, సన్న కారు రైతులను దృష్టిలో పెట్టుకొని మురుగునీరు పోయే విధంగా ఉండాలని, పడిపోయిన వరి పంట మొలక రాకుండా 5% ఉప్పు ద్రావణంనీ 50 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, పడిపోయిన వరి పంట నిలబెట్టే విధంగా చేసుకోవాలని రైతులకు చేయించాలని గ్రామ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలములో ఇప్పటి వరకు 312 హెక్టార్ల నీట మునిగి 832 హెక్టార్లలో వరి పంట పడిపోయిన వాటికి ప్రభుత్వ ఆదేశముల మేరకు రైతుల పొలాలను పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి ఒక్క నష్ట పోయిన రైతును కూడా గుర్తించడం జరుగుతుందని ఏ ఒక్కరూ కూడా ఇబ్బంది పడకుండా చేస్తామని, అలాగే 2వ పంట కింద మినుములు, పెసలు విత్తనములు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి వాటిని సబ్సిడీ మీద వినియోగించు కోవాలని రైతులను కోరారు. డివిజనల్ అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ ఆర్బికే సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు అని అలాగే మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుత ప్రభుత్వ జీవో వచ్చిన వెంటనే గ్రామ స్థాయిలో పర్యటించి నష్ట పోయిన రైతుల వివరాలను నమోదు చేస్తామని అని తెలియజేశారు. ఏఈఓ దేముడు, గ్రామ స్థాయి అధికారులు రైతులు హాజరు అయ్యారు.

## సహాయ చర్యల్లో టిడిపి



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్య పేట గ్రామంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, మాజీ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తుఫాను కారణంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, ఎంపిటిసి పిక్కి సత్తియ్య, సొసైటీ ప్రెసిడెంట్ కోదండరావు ఆధ్వర్యంలో గ్రామంలో వర్షాలకు చాలా ఇల్లు పడిపోయాయి కొన్ని ఇల్లు ఎస్సీ కాలనీ నీటి మట్టం అయ్యాయి దయచేసి తక్షణమే అధికారులు స్పందించి సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. లోతట్టు ప్రాంతాలో ఉన్న ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించేవారు. అదే కాకుండా తుఫాన్ సమయంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసేవారు గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలకు అధికారకంగా ఎవరు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పలుచోట్ల టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వాసపల్లి శివాజీ, వాసపల్లి రాము, బొండి బాబూరావు, దైలపల్లి శ్రీను, కారే తాతాజీ, నానాజీ, మడదా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన కల్వర్టు... రాకపోకలకు అంతరాయం



యలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ రామారాయుడుపాలెం రోడ్డు వద్ద కల్వర్టు ఇటీవల వర్షాలకు కూలిపోవడంతో రాకపోకులకు అంతరాయం ఏర్పడి ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలమంచిలి పట్టణము నుండి రామారాయుడుపాలెం మీదుగా సుమారు 10 గ్రామాలకు ఈ రహదారి ప్రధానమైనది. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మంగళవారం అధికారులు ఎడ్లగడ్డ మధుం వద్ద నీరు ఎక్కువగా చేరుతుందని ఉద్దేశంతో రోడ్డును తవ్వేశారు. దీంతో సుమారు 10 గ్రామాలకు వెళ్లే రహదారి మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఎలమంచిలి మీదుగా రామారాయుడుపాలెం 10 గ్రామాలు వెళాలంటే ప్రస్తుతం జాతీయ రహదారి పైనుండి రాంగ్ రూట్లో ఆయా గ్రామాల ప్రజలు వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది అధికారులు తొందరపాటు చర్య అనే కొందరు గ్రామస్తులు వాపోతున్నారు తాము ఎలమంచిలి రావాలన్న ఎలమంచిలి నుంచి వివిధ గ్రామాలకు వెళ్లాలన్న ఈ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉండేదని ఇప్పుడు ఈ రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనవలసి పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులను సంప్రదించగా ఇది నీటిపారుదుల శాఖ చెందినదని వారే దీన్ని నిర్మిస్తారని తెలియజేస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు తమ వద్ద ప్రభుత్వ గ్రాంట్లు లేవని వారు తెలియజేస్తున్నారు. మరి ఈ రోడ్డున తవ్వారు ఎవరు పునర్ నిర్మిస్తారని అనే ప్రశ్న అధికంగా మారింది. అధికారులు సమన్వయంతో ముందుకు వచ్చి ప్రజల ఇబ్బందులను తీర్చాల్సింది పోయి నువ్వా నేనా అన్న చందంగా వ్యవహరించడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా కల్వర్టును ఆధునికరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలింగ్ బూత్ 15ను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు యువరాజ్

యలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

యలమంచిలి మండలం లక్కవరం గ్రామంలో పోలింగ్ బూత్ 15ను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు యువరాజ్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు యువరాజ్ స్థానిక బిఎల్ఓ లను ఓటర్ నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారు ఏ విధంగా చేస్తున్నారన్న విషయాలను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేర్పులు తొలగింపుల్లో పూర్తిగా ధృవపత్రాలనుపరిశీలించి అనంతరం ప్రక్రియ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ మనోరమ యలమంచిలి తహశీల్దార్ రాణి అమ్మాజీ రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా సహాయ సొమ్మును అందజేసిన రంజిత్ కుమార్

అరకులోయ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని చినలబుడు గ్రామ పంచాయతీ చినలబుడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గోల్లోరి గిరిబాబు (43) వైఎస్సార్ భీమ సహాయం సొమ్ము రూ.10 వేలను ఆయన కుటుంబ సభ్యులకు గురువారం వైసిపి నాయకుడు మొస్య రంజిత్ కుమార్, చినలబుడు గ్రామ పంచాయితీ సర్పంచ్ బురిడీ ఉపేంద్రతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ వైఎస్సార్ బీమా సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దురియా నిర్మల, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అధికారి మల్లీశ్వరి, గ్రామ వార్డు వాలంటీర్లు మొస్య ఉల్లష్, సింహాద్రి, మల్లన్న పాల్గొన్నారు.



## నేడు సిబిఎం చర్చి గ్రౌండ్‌లో ఐక్య క్రిస్మస్

అరకులోయ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అరకులోయ సిబిఎం చర్చ్ గ్రౌండ్‌లో నేడు క్రైస్తవ ఐక్యవేదిక బృందం ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ జరగనుంది. ఈ మేరకు గురువారం ఐక్య క్రిస్మస్‌కు సంబంధించిన గోడ పత్రికను క్రైస్తవ ఐక్యవేదిక బృందం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్త మానికులు రెవరెండ్ డా.వెయిన్ జోసెఫ్, ఐక్యవేదిక అధ్యక్షులు బురిడి ఆనంద్‌రావులు విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ సి.బి.ఎం చర్చి గ్రౌండ్ లో సాయంత్రం నాలుగు గంటల నుండి 9గం.ల వరకు క్రైస్తవ ఐక్యవేదిక బృందం ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా ఐక్య క్రిస్మస్ సందేశాన్ని వర్తమానికులు రెవరెండ్ డాక్టర్ ఆచార్య చాగంటి సిలువగంటి, రెవరెండ్ డా.వెయిన్ జోసఫ్ అందించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు, స్థానిక జడ్పిటిసి శెట్టి రోషిని ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో క్రైస్తవ ఐక్యవేదిక బృందం పెద్దలు బాబురావు, డేవిడ్, సెమినో, హుస్సేన్ పాల్గొన్నారు.

## కాజ్ వే దాటుకు గల్లంతైన ముగ్గురు గిరిజనులలో ఇద్దరి మృతదేహాలభ్యం

### సంఘటన స్థలంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ -ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటన -అంగన్వాడి లక్ష్మి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం



అరకులోయ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మిచౌంగ్ తూఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహించిన అనంతగిరి మండలం భీంపోల్ పంచాయతీ లువ్వగెడ్డలో గల్లంతయిన సీతం పాడు గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజనల మృతదేహాలలో గురువారం నాటికి లక్ష్మి, కుమార్ రెండు మృతదేహాలు లభ్యం కాగా ఇంకొకరి మృతదేహం కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు జరుగుతున్నాయి. లభ్యమైన రెండు మృతదేహాల్లో ఒక్కొక్కటి ఒక్కో చోట లభ్యమయ్యాయి. కాజ్ వే దాటుతూ ముగ్గురికి గిరిజనలు గల్లంతైన విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తక్షణమే స్పందించి ముమ్మర గాలింపు చర్యలకు అధికారులకు ఆదేశించారు. అలాగే సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించి, మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా మృతిచెందిన ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రభుత్వం నుండి ప్రకటిస్తున్నట్లు చెప్పారు. అలాగే మృతిచెందిన అంగన్వాడి టీచర్ లక్ష్మీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం కారణంగా ముగ్గురు అమాయక గిరిజనులు వాగులో కొట్టుకుపోయి మృతి చెందడం విచారకరమన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, మృతి చెందిన ముగ్గురు కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని, ఇల్లులు కోల్పోయిన బాధితులను ఆదుకుంటామన్నారు. తుఫాన్ నష్టాన్ని అంచనా వేసి అధికారుల ద్వారా సహాయ చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. కాగా మిచౌంగ్ తుఫాన్ అల్లూరి సీతారామరాజు జిల్లాను అతలాకుతలం చేసింది. పలుచోట్ల బండరాళ్లు జారిపడిగా, మరికొన్నిచోట్ల మట్టి దిబ్బలు రోడ్డుమీదకి రావడంతో ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనప్పటికీ మిచౌంగ్ తుఫాన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గ మండలాల్లో ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని, తీవ్ర విషాదాన్ని నింపిందని చెప్పవచ్చు.

## మొట్టమొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తం క్రీడా కార్యక్రమం :డిప్యూటీ సీఎం



### ఆడుదాం ఆంధ్ర గోడపత్రికను ఆవిష్కరణ

మాడుగుల,డిసెంబరు7, ప్రభాతవార్త

క్రీడలు ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సహించడం, ప్రతిభవంతులైన క్రీడాకారులను కనుగొని వారికి పెద్ద వేదికను పరిచయం చేసి, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గురువారం తారువలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా గోడపత్రికను ఆవిష్కరించారు. 15 ఏళ్ల పైబడిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన పురుషులు మహిళలు అర్హులని, ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రభుత్వం నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తేజ కరమైన బహుమతులు అందజేస్తుందన్నారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకు టోర్నమెంట్ నిర్వహించనున్నామని, ఆసక్తి కలిగిన వారు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా లేదా సమీపంలోని సచివాలయంలో పూర్తిస్థాయి వివరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎల్.వి.రమణ తెలిపారు. వీఆర్వో పోతల శంకరరావు, చల్లా నాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది రైతులకు భూమి పట్టాలు పంపిణీ



రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజుజిల్లా, రాజవొమ్మంగి మండల తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం తహశీల్దారు వై.వి సుబ్రమణ్యాచారి అధ్యక్షతన భూమి పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం.పి.పి గోము వెంకట లక్ష్మి మాట్లాడుతూ 2006 సం. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి భూహక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2012సం.లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేడు జగన్మోహన్ రెడ్డి పాలనలో పట్టాలు పంపిణీ జరుగుతుందన్నారు. సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పోడు హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. తహశీల్దారు సుబ్రమణ్యాచారి మాట్లాడుతూ రీసర్వేలో దీర్ఘకాలికంగా సాగు చేసుకుంటున్న 70 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వారిలో 30 మంది గిరిజన రైతులకు 58. 28 ఎకరాల భూమికి హక్కు పత్రాలను ఇస్తున్నామన్నారు. అనంతరం ఎం.పి.పి గోము వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ సంబంధిత సర్పంచులు పార్టీ నేతలు చేతుల మీదుగా పట్టాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి, సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ ఎం.పి.పి గోము వెంకటలక్ష్మి, అడ్డతీగల జడ్పిటిసి మద్దాల వీర్రాజు, వైసీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, చీడి శివ, తొంటా ఆదిరాజు, దాసరి నాగేశ్వరరావు, లోతా రాజ్యలక్ష్మి, పార్టీ నేతలు అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, చిడిపల్లి అప్పారావు, బొడ్డు వెంకటరమణ, బంటుపల్లి చంద్రరావు, లోతా లక్ష్మనరావు, వి.ఆర్.ఓలు, పార్టీ శ్రేణులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజవొమ్మంగి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి సొసైటీ కార్యాలయం వద్ద గురువారం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కలిగిస్తున్నారని గత ఏడాది కంటే ఈ ఏడాది ధర పెరిగిందన్నారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయుడు మాట్లాడుతూ 75 కిలోలకు రూ.1637లు గ్రేడ్"ఎ"రకము రూ.2203లు అని వెల్లడించారు. 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు కష్టాలు తెలిసిన ప్రభుత్వమని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు,వైసీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బొడ్డు వెంకటరమణ, నాగులపల్లికు సురాజు, చీడిపల్లి అప్పారావు, అధికారి సత్యనారాయణ, జుర్రా జాన్‌బాబు, చప్పా ప్రసాద్, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, చిడి శివ, సవిరాల చంద్రుడు, తొంటా ఆదినారాయణ, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి రాజబాబు, కనిగిరి వీరబాబు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగు పొంగి దారి లేక తీవ్ర స్వస్థత వైద్యానికి తరలిస్తుండగా మృతి



రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలం, తంటికొండ గ్రామం నుండి గింజర్తి గ్రామానికి వెళ్లడానికి బుధవారం రాత్రి వాగు పొంగడంతో గింజర్తి గ్రామానికి చెందిన కొంగర అప్పారావు (55) అనే గిరిజనుడు రాత్రంతా కాలువ ఒడ్డున ఉండి స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. స్థానికులు గురువారం ఉదయం గుర్తించి రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలించారు. వైద్యం చేసి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఏలేశ్వరం అంబులెన్స్‌లో తరలిస్తుండగా అప్పారావు మృతి చెందినట్లు సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు. మృతునికి భార్య అమ్మాజీ, దుర్గాప్రసాద్, వెంకటలక్ష్మి ఇద్దరు సంతానం ఉన్నారు.

## ఊపిరి పీల్చుకున్న అధికారులు తుఫాను నష్టాన్ని అంచనా వేస్తున్న మండల స్థాయి అధికారులు...



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

బీభత్సం సృష్టించిన తుఫాను తీరం దాటడంతో మండల స్థాయి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అటు సముద్ర తీర ప్రాంతంలోని ఉన్నవారిని ఇటు దిగు ప్రాంతంలో ఉన్నవారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ పంచా యితీరాజ్ సిబ్బంది కలిసికట్టుగా చేసిన ప్రయత్నానికి పెద్ద నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టారు. ప్రత్యేక అధికారి ప్రభాకర్, ఎండిఓ శ్రీనివాసరావు, నీటిపారుదల శాఖ అధికారి నాగభూషణం, ఐసిడిఎస్ పిఓ, ఎంఈఓ నరేష్, ఏవో దెందుకూరు సీతారామరాజులతోపాటు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు గ్రామాల వారిగా సిబ్బందిని సమన్వయపరుస్తూ ముందస్తు చర్యలు చేపట్టారు. నక్కపల్లి వీవర్స్ కాలనీ తప్ప ఎక్కడ కూడా పెద్దగా ప్రమాదం లేకపోయినప్పటికీ కొంత మేరకు పాక్షికంగా పూర్తి స్థాయిలో ఇల్లులు సుమారు 70 వరకు నష్టం వాటిల్లినట్లు చేనేత మగ్గాలు పాడినట్లు చేనేత కాలనీలో కార్మికుల ఆహార పదార్థాలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. తహశీల్దార్ అంబేద్కర్ ఈ వివరాలను వెల్లడించారు. మండలంలో జరిగిన పంట నష్టాన్ని వివిధ ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని తహశీల్దార్ అంబేద్కర్‌కు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నానాజీలు కోరారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలి : ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు డా.ఎన్.యువరాజ్



అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఎటువంటి పొరపాట్లకు అవకాశమీయకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారయ్యేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు వెన్నెముక అయితే ఎన్నికలు నిర్వహణకు ఓటర్ల జాబితాయే మూలమని చెప్పారు. ఆయన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టితో కలిసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో తప్పక నమోదవ్వాలన్నారు. ముఖ్యంగా యువ ఓటర్లు ఎక్కడ ఉన్నది గమనించి వారిని జాబితాలో చేర్చాలన్నారు. ఓటు నమోదుకు లేదా తొలగింపుకు డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్ల లిస్టులో జనాభాపరంగా, స్త్రీ పురు షపరంగా తగిన నిష్పత్తిలో ఉండాలన్నారు. తేడా గమనించినప్పుడు క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. ఓటు తొలగించినప్పుడు ఇచ్చే నోటీసుకు సరియైన ఎకనాలడ్జ్ మెంట్ ఉండాలన్నారు. వలసలు వెళ్లిన వారి విషయంలో జాగ్రత్తగా విచారించి నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ రికార్డులు, అంతిమ సంస్కరణ రికార్డులను తనిఖీ చేయవచ్చున్నారు.వ్యత్యాసం గుర్తించేందుకు నియోజకవర్గంలో గల పోలింగ్ స్టేషన్లను ముందుగా గమనించాలన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఉన్న పాయకరావుపేట యలమంచిలి అనకాపల్లి చోడ వరం మాడుగుల నర్సీపట్నం నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత మాట్లాడుతూ ఓటర్ల లిస్టు నమోదు తనిఖీ చేసే సమయాల్లో అధికారులు సానుకూల దృక్పథంతో పూర్తి నమ్మకంతో వ్యవహరించాలన్నారు. అనుభవజ్ఞుల, పైఅధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ఎక్కడా రాజీ పడకుండా అవసరమైన రుజువులతో జాబితా తయారు చేయాలన్నారు.

### రాజకీయ పార్టీలతో సమావేశం....

### అర్హత గల ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

అర్హత గల ప్రతి ఓటరు జాబితా చేరేలా రాజకీయ పార్టీలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకారం ఎంతో ఉందని ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు డా.ఎన్.యువరాజ్ చెప్పారు. అధికారులతో జరిగిన సమావేశం అనంతరం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడారు. ఒకసారి తొలగించిన ఓట్లే తిరిగి వస్తున్నాయని టిడిపి పార్టీ ప్రస్తావించగా ఇటువంటి విషయంలో బిఎల్ఓపై చర్యలు తప్పవన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ మొదలైనప్పటి నుంచి రాజకీయ పార్టీలు స్పందించినట్లయితే వీలైనంత వేగంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందన్నారు. జిల్లాలో అందిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి మార్పులు చేర్పులు తొలగింపులు చేశారని రాజకీయ పార్టీల వారు తెలియజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి, ఈఆర్ఓలైన ఆర్డీవోలు హెచ్.వి.జయరాం, ఎ.చిన్ని కృష్ణ, ఎస్డిసిలు డి.ప్రమీల గాంధీ కె.వి.రామలక్ష్మి కె.మనోరమ టి.ఈ.ఎం.రాజు జిల్లాలోని తహశీల్దారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బుద్ధ నాగ జగదీశ్వరరావు (టిడిపి) సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి) పి.రామకృష్ణ (వైసిపి) డి).సంతోష్ (కాంగ్రెస్) ఏ.రాజు (సిపిఎం) పాల్గొన్నారు.

## ఖరీఫ్ రైతులను ఆదుకోవాలి వైకాపా నాయకులు చిన్న పేర్రాజు (బాబు)

నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తుఫాను కారణంగా మండలంలోని గునుపూడి ప్రాంతంతోపాటు మిగతా ప్రాంతాల్లో ముంపు గురై పాడైన వరి పొలాల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీనియర్ వైకాపా నాయకులు, ఆ గ్రామ సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) కోరారు. గురువారం గునుపూడి గ్రామంలో సుమారు 150 ఎకరాలు పైబడి తుఫాన్ కారణంగా వరిపొలాలు నీట మునిగాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ముంపుకు గురైన పొలాలు పరిశీలించినప్పుడు రైతుల ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. నీటితో మునిగిన పొలాలను రైతులతో కలిపి గ్రామ సర్పంచ్ చిన పేర్రాజు రైతులు కృపానందం, వాతాడ అప్పారావు, అనుసూరి, గోవిందు, బొల్లం వర్మబాబు, దేవుళ్ళు కలసి పొలాలను సచివాలయ అగ్రికల్చర్ నాయుడుకు చూపించారు. ఈ విషయమై అధికారులకు తెలియజేస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఎకరాకు ఒక్కొక్క రైతు రూ.30 వేలు పైబడి ఖర్చు చేశారని బాబు అన్నారు.

## నేడు డా.ఎం.ఆర్.ఎన్.వర్మ విజేఎఫ్ అధ్యక్ష స్థానానికి నామినేషన్ దాఖలు



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం (వీజేఎఫ్) అధ్యక్ష స్థానానికి సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఎం.ఆర్.ఎన్.వర్మ శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు నామినేషన్ వేయనున్నారు. విశాలాంధ్ర దినపత్రికలో 33 ఏళ్ళపాటు జర్నలిస్ట్‌గా సేవలందించిన ఎం.ఆర్.ఎన్.వర్మ పలు జర్నలిస్ట్ సంఘాలకు వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించారు. విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్న వర్మ విద్యార్థి, యువజన సంఘంలలో వామపక్షా పార్టీలో కూడా సేవలందించారు. జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వర్మ, వీజేఎఫ్‌లో సభ్యులకు ఆమోద యోగ్యమైన మార్పులు తీసుకొచ్చి, సమర్థవంతమైన సేవలు అందిస్తానని అధ్యక్ష బరిలో దిగుతున్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి నినాదంతో పాత్రికేయ మిత్రమా పుట్టినప్పుడు పేరు ఉండదు. ఊపిరి మాత్రమే ఉంటుంది... మరణించినప్పుడు ఊపిరి ఉండదు.. పేరు మాత్రమే ఉంటుంది... ఈ రెండింటి మధ్య ఉన్నదే.. జీవితం... ఊపిరి ఎలాగో నిలుపుకోలేము.. కనీసం పేరు అయినా నిలుపుకోవాలి.. వివిధ జర్నలిస్టు సంఘాలు కలిసి ఉండే విజేఎఫ్ సంస్థ ప్రతిష్టను పెంచుదాం, శతశాతం వర్కింగ్ జర్నలిస్టుల సంస్థగా అభివృద్ధి చేద్దాం.. ఒక్క అవకాశం ఇవ్వండి.. అందరి సహకారంతో విజేఎఫ్ అధ్యక్ష స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్నారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంలో మార్పు రావాలి, నూతన నాయకత్వం రావాలని, శతశాతం పాత్రికేయుల సంక్షేమ నిలయంగా విజేఎఫ్‌ను అభివృద్ధి చేయాలనేదే నినాదంగా ముందుకెళ్తున్నారు.

## 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి : గాజువాక బీజేపీ కన్వీనర్ నరసింగరావు



గాజువాక, డిసెంబర్ 7,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు అధ్యక్షులు గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో గాజువాక హైస్కూల్ రోడ్‌లో బీజేపి వార్డు కార్యాలయంలో గురువారం కార్యవర్గ సమావేశం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. నరసింగరావు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో కమిటీలను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో 67వ వార్డు అధ్యక్షులు గూటూరు శంకరరావు, ప్రధాన కార్యదర్శి కే.నాగరాజు, ఉపాధ్యక్షులు మణికుమార్, కమిటీ సభ్యులు కే.రమణ, ఎల్.సత్తిబాబు, ఆర్.శంకర్ రావు, ఎస్.బాలకృష్ణ, బి.సత్యనారాయణ, జి.అప్పలరాజు, బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలం

మిగతా 11లో

పంటనష్టం అంచనా వేయడానికి త్వరితగతిన క్షేత్రస్థాయిలోకి రావాలని, నష్టపోయిన పంటలను రికార్డు చేయాలని వరి పొలాల్లో వేసిన కుప్పల్లో కూడా నీరు తేరిందని వరి పంటకు ఎకరానికి 30000 వేలు, చెరుకు రైతులకు ఎకరానికి 30000 వేలు, జీడి పంటకు 50000 వేలు, చనిపోయిన ఆవులకు నష్టపరిహారం, పూర్తిగా ఇళ్ళు ధ్వంసం అయ్యాయని వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సర్వం కోల్పోయిన ప్రతి రైతు కన్నీళ్లు ముఖ్యమంత్రి తుడవలసిన బాధ్యత ఉందని, నిబంధనలను పక్కన పెట్టి మానవతా దృక్పథంతో జగన్‌రెడ్డి అన్నదాతలకు అండగా నిలవాలని మల్ల నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దాడి ముసలినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు చూపించిన చొరవ హుదూద్ తుఫాను, మాండూస్, నివర్ తుఫానులో రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవడంలోనూ ఎనిమిది రోజుల పాటు కరెంటు లేక అల్లాడు తున్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన కరెంటును పునరుద్ధరణ చేశారని మంచినీరు ఆహారం పాలు కాయ గూరలు బియ్యం సకాలంలో అందించి ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాడు ప్రభుత్వం ఆదు కున్నారని తెలుగుదేశం ప్రభుత్వంతో పోలిస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం 10 శాతం కూడా తుఫాను బాధి తులకు సహాయక చర్యలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ముసలి నాయుడు ఎద్దేవా చేశారు.

## అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

కార్పొరేటర్ కొణతాల సుధా, వార్డు అధ్యక్షులు వాను ఆధ్వర్యంలో మల్కాపురం మార్కెట్‌లో సిసి రోడ్లు డ్రైన్స్ కల్వర్ట్స్ మరమ్మతులు నిర్మాణానికి రూ. 19.50 లక్షలతో మల్కాపురం ప్రైమరీ స్కూల్ బ్యాక్ సైడ్ సిసి రోడ్స్ ఎస్ .డబ్ల్యు డ్రైన్స్ మరమ్మతులకు రూ.19.85లక్షలతో , మల్కాపురంలో మార్కెట్ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 48.60లక్షలతో బాపూజీ కాలనీలో సిసి డ్రైన్స్ కల్వర్ట్ రూ. 15.00 మరమ్మతులకు లక్షలతో మల్కాపురం హనుమాన్ టెంపుల్ రోడ్డు ప్రాంతంలో సిసి రోడ్ల డ్రైన్, కలవర్టు నిర్మాణానికి రూ. 19.45లక్షలతో శంకుస్థాపన చేశారు. అదే విధంగా ప్రియదర్శిని కాలనీలో రూ. 20లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన అన్నారు. అభివృద్ధికి చిరునామాగా పశ్చిమ నియోజకవర్గం మారిందని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వాటి నిర్మాణం పూర్తి చేసి ఆ పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ క్లస్టర్ ఇంచార్జి బోగవల్లి నాగభూషణం, 63వ వార్డు ఇంచార్జి పీలక రామ్మోహన్‌రెడ్డి, వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, జింక్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్ చల్లపల్లి అప్పలరాజు, పశ్చిమ నియోజకవర్గం యూత్ లీడర్ సూరాడ అనుదీప్ సీనియర్ నాయకులు పొందు దాసరి రవి , బోగవల్లి వెంకటరావు, శంకరరావు సచివాలయ కన్వీనర్లు లాయరు రాజు, ఎన్‌వి రమణ, బివి రెడ్డి చిట్టి నూకరాజు, గుంటు రవి, నక్క సోను, సుమతి పీలక వర మంగ, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, జేసీఎస్ సైన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

28వ వార్డులో కార్పొరేటర్ పల్లా అప్పలకొండ ఆధ్వర్యంలో సచివాలయం స్థూపితాని దిబ్బా వద్ద నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పనుల వివరాలు బోర్డు ఆవిష్కరణ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో గడచిన నాలుగున్నర ఏళ్ళుగా విశాఖ ఎంతో అభివృద్ధి చెందిందని అదేవిధంగా ఈ ప్రాంతములో కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు రోడ్ల ఆధునికరణ పనులు వైద్య కేంద్రాలు నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాలలు అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఇసుకతోట పలు ప్రాంతాలలో సోలార్ విద్యుత్ దీపాలు అమర్చారని సామాజిక భవనాలు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ఎంతో ఆధునికరణ పనులు నిర్మాణాల పనులు ఈ ప్రాంతంలో చేపట్టామని తెలిపారు. రానున్న కాలంలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించి గెలిపించాలని వెల్లడించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అటు వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెచ్చారని తల్లుల ఖాతాల్లో అమ్మఒడి పథకంలో భాగంగా అమ్మఒడి వసతిదీవెన ఫీజు రియంబర్స్‌మెంట్ పక్కా గృహాల నిర్మాణం వంటి పథకాలు ముఖ్యమంత్రి అందజేశారన్నారు. రానున్న కాలంలో మరల ఏపీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించి గెలిపించాలని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 28వ వార్డు వైసీపీ నాయకులు పల్లా దుర్గారావు పార్టీ శ్రేణులు మహిళలు గృహసారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనను ఏ పార్టీలోనూ విలీనం చేయను

విశాఖసిటీ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



తాను ఓటమిచెందిన తరువాత విశాఖ వాసులు తనను గుండెల్లో పెట్టుకున్నారని, తనపై ప్రేమచూపించిన వారి కోసం తాను ఏమిచెయ్యటానికైనా సిద్ధంగా ఉన్నానని అందుకోసమే తాను ప్రజలల్లోనే ఉంటున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అన్నారు. గురువారం ఎంవీపీ కాలనీలో గల ఏఎస్‌రాజా గ్రౌండ్‌లో సుందరపు సతీష్‌కుమార్ జనసేన పార్టీలో చేరే కార్యక్రమంలో పాల్గొనడానికి పవన్‌కళ్యాణ్ నగరానికి వచ్చారు. సుందరపు సతీష్‌కుమార్‌కు పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ . సుందరపు సతీష్ ఎన్నో ఏళ్ళుగా తనకు తెలుసునని పది సంవత్సరాల క్రిందటే ఆయనకు పార్టీలోకి ఆహ్వానించానని ఆయన వ్యాపార రీత్యా రాజకీయాలలోకి రాలేనని తన వంతు మద్దతు ఇస్తానని తెలిపినట్లు చెప్పారు. అయినప్పటికీ ఆయన మద్దతు ఉన్నప్పటికీ ప్రత్యేక రాజకీయాలలోకి సతీష్ రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.ఉత్తరాంధ్ర అంతా వైసిపీ విముక్తి ప్రకటించేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఎవరికీ కష్టం వచ్చినా నేను ఉంటాను అని అది ఎవరూ మరచిపోవద్దు అని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే తాను టీడీపీ , బీజేపీ తో మద్దతు ఇస్తున్నాను స్పష్టం చేసారు. ఓటు మార్పు, సుస్థిరత తో పాటు బలమైన రాష్ట్రనిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ ఓటు వెయ్యాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు అధికారం కోసం ఓట్లు అడగటం లేదు మార్పుకోసమే ఓట్లు అడుగుతున్నానని ఉత్తరాంధ్ర వైశిష్ట్యంగా ప్రకటనలో వైన నేల అని కానీ ఇది వంటి ప్రకటన చేయడం నుండి యువత ఉద్యోగాల కోసం వలస వెళ్ళిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. యువత ఉత్తరా ంధ్రలోనే ఉండాలంటే ఉద్యోగాలు రావాలని అభివృద్ధి చెందితేనే ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. గతంలో విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోతే జనసేన ఆదుకుందని సుమారు 30 లక్షలరూపాయలు వరకు సహాయం అందించామని వాళ్ళకు తాము ఇచ్చినవి సరిపోవు కానీ తమకు జనసేన అండగా ఉందేందుకే అందించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పొత్తులు తప్పని సరి అని తిరిగి 5 సంవత్సరాలు చేతిలోనుండి జారిపోతే నేటి యువత భవిష్యత్తు ఏమైపోతుందని వీటి కోసం తాను ఎంతైనా తగ్గుతానని తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది ఆడపిల్లలు కనిపించడంలేదని పోతున్నారని వాటిపై తాను స్పందిస్తే ఎద్దేవాచేసారని అన్నారు. పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు అయితే గాని లెక్కలు తెలియవని తను ఎఫ్ఐఆర్ వేయకుండా నే తన వద్ద లెక్కలు ఉన్నాయని ఆయన అన్నారు. తాను విశాఖ లో జనవాణి నిర్వహించే సమయంలో అనకాపల్లి నుండి ఒక వ్యక్తి వచ్చి తన కుమార్తె కనిపించటంలేదని చెప్పడంతో జనసైనుకుల వాటిపై ఆరా తీసేసరికి వారం రోజుల్లో ఆపిల్ల ఇంటికి చేరిందని ఆయన తెలిపారు. పోలీసు వ్యవస్థను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వాళ్ళు బలపడాలని ఆయన సూచించారు. జనసేన, టీడీపీ సంయుక్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసాకా పోలీసులకు పూర్వవైభవం వస్తూందని ఆయన తెలిపారు. తన సినిమా వస్తే ఛీఫ్ సెక్రటరీ దగ్గర నుండి ఎంఆర్ఓ వరకూ సినిమాథియేటర్లు వద్ద ఉంచి టికెట్లు ధర తగ్గించిన ఉద్యోగాలు చెయ్యించారని ఇంత దిగజారుడు రాజకీయాలు తాము చెయ్యామని తెలియజేశారు. కొణెదల నాగేంద్రబాబు మాట్లాడుతూ 2019 వ సంత్సరంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో జనసేన ఒంటరిగా టీడీపీ పై పోటీ చేయ్యవలసి వచ్చిందని అప్పట్లోనే జనసేనకు మంచి ఓట్లు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై ఎంతో వ్యతిరేకత ఉందని ప్రతీ వ్యక్తి ఎంతో జాగ్రత్త గా ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణాలో కెసిఆర్ అభివృద్ధి చేసారని అంటారని అయినప్పటికీ బీఎస్ఆర్ పార్టీ ఓటమి పాలైందని ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి చెందలేదని ఆయన తెలిపారు. పిఎసి అధ్యక్షులు నాదేండ్ల మనోహార్ మాట్లాడుతూ సుందరపు సతీష్‌కుమార్ పార్టీలో చేరడం తో మరెంత బలం చేకూరిందని చెప్పారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రయాణం లో ఉత్తరాంధ్ర అంటే ఎంతో అభిమానం అని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేయడం లేదని విశాఖను రాజధాని చేస్తానని చెప్పి రుషికొండ ను తవ్వి గెస్టుహౌస్‌లు కట్టుకున్నాకున్నారని 451 కోట్లు ఖర్చు ఏవిధంగా చేశారని చెప్పారు. గ్లోబల్ సమ్మెట్‌లో 13వందల కోట్లు వస్తూందని చెప్పారని అవి ఎక్కడకి పోయాయని వైసీపీ ప్రభుత్వం మధ్యం, ఇసుక పై సోమ్ములు సంపాదిస్తూన్నారని అందరూ అనుకుంటున్నారని కానీ విద్యా దీవెన పేరు పెట్టుకొని పాఠశాల విద్యార్థుల పై న కూడా సోమ్ములు సంపాధించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఇంకా మూడు నెలలో శాసన సభ ఎన్నికలు వస్తాయని ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. సుందరపు సతీష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రజల కోసం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చేస్తూన్నా కృషి చూసి తాను ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలను కొని నిర్ణయించుకున్నానని తెలిపారు. రాజకీయాలలో గెలవాలని రాజకీయనాయకులు పనిచేస్తారని ప్రజల కోసమే పనిచేసే నాయకుడు అంటే పవన్‌కళ్యాణ్ ఒక్కడే అని తెలిపారు. జనసేన నాయకులు కె.నాగ బాబు,ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు,సుందరపు విజయ్‌కుమార్, టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కోనతాతారావు, పంచకర్ల సందీప్, భీశెట్టి వసంతలక్ష్మి.మూగి శ్రీనివాస రావు, పరుచూరి భాస్కరావు, పశుపులేటి ఉషాకిరణ్, శివదత్తు , కందులనాగరాజు పాల్గొన్నారు.

## తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు

### నీట మునిగిన వరి పొలాలను స్వయంగా పరిశీలించిన డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

### -ప్రతీ ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం ప్రజలు ఎవ్వరూ అధైర్య పడొద్దని రైతులకు మంత్రి భరోసా

మాడుగుల, డిసెంబర్7, ప్రభాతవార్త

రైతులను అన్ని విధాల ఆదుకుంటామని, తేమశాతంతో సంబంధం లేకుండా ప్రతీ ధాన్యం గింజ కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని రైతులకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు భరోసా నిచ్చారు. గురువారం ఆయన మాడుగుల మండలం చింతలూరు పోతనపూడి అగ్రహారం ఓమ్మలి జగన్నాథ పురం కింతలి గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ద్విచక్రవాహనంపై మంత్రి పర్యటించారు. దెబ్బతిన్న వరి పొలాలు, ధాన్యం రాశులు పరిశీలించి రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి, రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరబెట్టిన ధాన్యం రాశులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిచోంగ్ తుఫాన్ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతాంగానికి అండగా ఉంటామన్నారు. ఎన్యుమరేషన్ బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి పంట నష్టం వివరాలు నమోదు చేసుకుని, అంచనాలు రూపొందించి, రైతులకు పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తేమశాతంతో సంబంధం లేకుండా రైతుల నుండి ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఆన్ లైన్లో 1.37 లక్షల మెట్రిక్ టన్నులు, ఆఫ్‌లైన్‌లో 1.10 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయ డం జరిగిందని, ఇప్పటివరకు రైతులకు 1,070 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు వేగంగా చెల్లింపులు చేస్తామని, రెండు, మూడు రోజులకోసారి రైతులకు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకుంటామని, రవాణా, హమాలీ చార్జీలు సత్వరమే చెల్లించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. కౌలుదారి రైతులు సొసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని మంత్రి సూచించి అట్టి వారికి సొసైటీల ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామాల్లో భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న పంటను పరిశీలించి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే ధాన్యాన్ని మిల్లులకు తరలింపు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు.

### నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం....

మిచాంగ్ తుఫాను వలన నష్టపోయిన బాధిత రైతులకు న్యాయం చేస్తామని మంత్రి ముత్యాల నాయుడు హామీ ఇచ్చారు. ఇటుక బట్టీ లను, కోళ్ల ఫారం రైతుల కష్టాలు తనకు తెలుసని ప్రకృతి వైపరీత్యాల పట్ల అవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే చర్యలు చేపట్టారని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇప్పటికే వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు ఎంత నష్టం జరిగిందో తగు అంచనాలను రూపొందిస్తున్నార న్నారు. రైతులకు పంట నష్ట పరిహారంతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామన్నారు. తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సీత బండ వద్ద కాజీ వే...

కాగా సీత బంధ నుండి చిన్న గోర్రిగడ్డ మీదుగా ప్రవహించే కాలువ ప్రవాహం ఎక్కువై శీవారు గ్రామ ప్రజలకు రాకపోకలు నిలిచిపోవడంతో వృద్ధులు చిన్నారులు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది గమనించిన మంత్రి స్వయంగా కాలువ పై ఉన్న వంతెన నిర్మాణాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. పాక్షికంగా దెబ్బతిన్న వంతెన ద్వారా మహిళలు వృద్ధులు బడికి వెళ్లే చిన్నారులు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించారు, ఉన్నపాటున ఉపాధి హామీ నిధుల ద్వారా కాజు వే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అదే విదంగా పలు చోట్ల కృంగిపోయిన పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లు వంతెనలు కల్వర్టులు మరమ్మతులను తక్షణమే మెరుగు పరచాలని అధికారులకు సూచన చేశారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

### భైరా ఫౌండేషన్ సేవలను కొనియాడిన చేనేత కార్మికులు...

నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా ముంపునకు గురై నష్టపోయిన నక్కపల్లి చేనేత కార్మికుల కుటుంబాలకు నిత్యావసరకులు అందించేందుకు భైరా ఫౌండేషన్ అధినేత భైరా దిలీప్ చక్రవర్తి ముందుకొచ్చారు. ఈ మేరకు నష్టం వాటిల్లిన కుటుంబాల పరిస్థితులను రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, జనసేన అనకాపల్లి పార్లమెంట్ నాయకులు గెడ్డం బుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి యువ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తిల ద్వారా తెలుసుకున్న ఆయన వారికి నిత్యవసర సరుకులు అందజేసేందుకు ముందుకు వచ్చారు. గురువారం రాత్రి భైరా ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తి సోదరుడు బ్రహ్మనాయుడు, బషీర్ చేతుల మీదుగా చేనేత కాలనీ ఉన్న బాధితులకు నిత్యావసర సరుకులను 140 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలు అందించేందుకు భైరా ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటదని బ్రహ్మనాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ, ఆకేటి శాంతి, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, గిడుతూరి బాబ్జి, కోసూరి నాని, కోసూరి శ్రీను తదితరులు ఉన్నారు.



## ఉత్సాహంగా సాగిన సెమినార్లు

గాజువాక, డిసెంబర్ 7,ప్రభాతవార్త

మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన వివిధ సెమినార్లు ఉత్సాహంగా కొనసాగాయి. నాయక త్వంపై, విపత్తుల నిర్వహణపై, సామాజిక సేవపై, పర్యా వరణ పరిరక్షణపై, న్యాయంపై, రాజ్యాంగంపై వివిధ తరగతుల వారికి సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో భాగంగా పలువురు విద్యార్థిను లు తమ అధ్యయన పత్రాలను సమర్పించారు. మరి కొందరు బృంద చర్చలను చేసి, తమ అభిప్రాయా లను తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి గురువారం రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవి ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేసి అభినందించారు. ఇటువంటి సదస్సుల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి బయటపడుతుందని వారు అన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డా,సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

## కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా కాలభైరవ విగ్రహ ప్రాణప్రతిష్ట

గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త



కాలభైరవ విగ్రహ ప్రాణప్రతిష్ట వైభవంగా జరిగింది. జీవీఎంసీ 69వ వార్డ్ కాపు తుంగ్లాం శివాలయం ప్రాం గణంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమానికి ఉత్తర పిఠాధిపతులు శ్రీ శ్రవణ చైతన్యానంద చిన్న స్వామి, శ్రీ దుర్గ మహా పిఠాధిపతులు విగ్రహ ప్రతిష్ట చేసి భక్తి భావాలు వివరించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సలాది అచ్చిబాబు, మజ్జి రాజు, కోన అప్పారావు, భక్తులు,స్థానికులు పాల్గొన్నారు.



## అధ్వానంగా మారిన పాకలపాడు రోడ్డు

### ఎగుడు దిగుడు ప్రయాణం ఎన్నాళ్ళు అంటున్న గ్రామస్తులు

గొలుగొండ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పాకలపాడు రోడ్డు అద్వానంగా మారి భారీ గోతులతో రాక పోకలకు ఇబ్బందిగా తయారైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే స్థితి ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు గాని పట్టించుకో కపోవడంతో భారీ గోతులు ఏర్పడి ప్రమాదాలు జరు గుతున్నాయని చెబుతున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా పాలకులు తీర్పు మారక అధికారులు పట్టించుకోక తమ గోడు ఎవరికి వివరించాలో తెలియక అయో మయంలో ఉన్నామన్నారు. గ్రామస్తులే కాకుండా ప్రజా ప్రతినిధులు కూడా ఈ రోడ్డు వెంటే ఎన్నో కార్యక్రమాలకు గ్రామాలకు వచ్చి వెళ్తున్నప్పటికీ చీమకుట్టినైనట్టైనా లేదని గ్రామ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఇదేనా తీరు మారదా మా రోడ్డు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడో రోడ్డు మంజూరైన పుడు వేసిన రోడ్డు ఇప్పటికి మరల ఎన్నడూ కూడా ఒక్క గుంత కూడా కప్పిన పాపాన్ని పోలేద న్నారు. చింత పల్లి రోడ్డుకు లింకుగా ఉన్న పాకలపాడు రోడ్డు దుస్థితి మరింత దారుణంగా రోజురోజుకు తయారై దర్శనమిస్తుంది. గ్రామం నుండి ప్రజా ప్రతినిధులు ఉన్న ఈ రోడ్డుపై ఎందుకు దృష్టి సారించ లేదో అర్థం కాకుండా పోతుందని చెబుతున్నారు. ఎన్నోసార్లు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ రోడ్డు వెంటే వచ్చి గ్రామంలో ఎన్నో సమావేశాలు నిర్వహించారని అయినప్పటికీ తీరు మార లేదు అన్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ రోడ్డుపై దృష్టి సారించి ఆధునికరించాలని కోరుతున్నారు. నిత్యం ఎంతోమంది పట్టణానికి నిత్యావసరాల కోసం, రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తరలిం చడానికి ప్రయాణం చేస్తూనే ఉన్నారు. ప్రధాన రహదారి చేరేవరకు పట్టువదలని విక్రమార్కుల్లా జాగ్రత్త వహిస్తూ ఈ రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తుందని రైతులు చెప్పుకొస్తున్నారు. ఏళ్ళ తరబడి గోతులు పడి ప్రయాణానికి పలు ఇబ్బందులు పడుతూ అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారు లు స్పందించి తక్షణం రోడ్డు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అణువుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

## అద్దె ఇల్లు తీసుకొని గంజాయి రవాణా

### విశాఖ నుండి చెన్నై, ముంబైకి రవాణా -8 మంది గంజాయి నిందితులు అరెస్ట్ -మీడియా సమావేశంలో డీసీపీ-1 శ్రీనివాసరావు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 శ్రీనివాస్‌రావు తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీన అచ్చియ్యంపేటలో 226 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అద్దెకి ఇంటిని తీసుకొని ఈ గంజాయి రవాణా చేస్తున్నారన్నారు. బీబీపట్నం ఏరియాకి మా టీమ్స్ పంపించి తనిఖీ చేశామని చెప్పారు. ఈ కేసులో జెర్రిపోతుల తాతాజీ, జెర్రిపోతుల రమణ కొర్ర చిరంజీవి, ఆది రాజు నాయుడు, జాన దుర్గా ప్రసాద్, అధికారి కూర్మారావు, నీలపు శివలను అరెస్ట్ చేశామన్నారు. మిగిలిన వాళ్ళను అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు..ఈ గంజాయిని ట్రైన్ ద్వారా చెన్నై, ముంబైకి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఎల్.టీ.టీ, కోణార్క్ ట్రైన్స్ ద్వారా ఈ రవాణా జరుగుతుందన్నారు. ఇంటిని ఎవరికైనా అద్దెకి ఇచ్చే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ శ్రీనివాస్‌రావు సూచించారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ తిరుమలరావు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధ శవానికి అంత్యక్రియలు

గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం 58వ వార్డు రాంనగర్ అన్నమ్మ స్కూల్ యాక్సిస్ బ్యాంక్ వద్ద సుమారు 65సం.లు వయసు గల గుర్తుతెలియని వృద్ధుడు శవానికి గురువారం శ్రీహరిపురం స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మల్కాపురం పోలీసులు ఆదేశాల మేరకు పివీ.ఎస్.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు 60 వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ కార్పొరేటర్ పివి సురేష్ తెలిపారు. ప్రతీ ఒక్కరు మానవత్వంతో మెలగాలని, ప్రజాసేవలో భాగస్వాములు కావాలని సురేష్ కోరారు. మల్కాపురం పోలీసులు, ట్రస్ట్ సభ్యులు సంతోష్, అప్పలరెడ్డి రాంజీ, సత్తిబాబు, సుధా, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను సీపీఆర్ ద్వారా గణనీయంగా తగ్గించవచ్చు

### -పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదాలను సీపీఆర్ ద్వారా గణనీయంగా తగ్గించవచ్చని విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ అన్నారు. గురువారం ఉదయం ఆర్మడ్ రిజర్వ్ ఆవరణలో గల కల్యాణమండపంలో నగర ట్రాఫిక్ పోలీసులకు వైద్యులచే సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ నందు తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం 350 మంది ప్రాణాలు రోడ్డు ప్రమాదాల కారణముగా పోతున్నాయని, సీపీఆర్ ద్వారా వాటి సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చన్నారు. కేవలం ట్రాఫిక్ పోలీసులకు కాక నగర పోలీసులందరికీ వైద్యులచే సీపీఆర్ ఫస్ట్ ఎయిడ్‌పై పూర్తి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒక మనిషి ప్రాణంపోయే పరిస్థితులలో చాలా పోరాటం చేస్తారని అటువంటి క్లిష్టమైన పరిస్థి తులలో, ఇప్పుడు నేర్పిస్తున్న సీపీఆర్‌ను కొన్ని నిమిషాల పాటూ వారికి చేయడం వలన చాలా పెద్ద సహాయంగా, ఉత్తమ సేవగా మారుతుందన్నారు, క్లిష్టపరిస్థితులలో చాకచక్యంగా వ్యవహరిస్తూ, సరైన సమయంలో, సరైన పద్ధతిలో, సరైన విధముగా సీపీఆర్ చేస్తే బాధితుడికి మీరు చేసే సహాయం దైవ సహాయంతో సమానమని తెలిపారు. కాబట్టి అందరూ సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌ను చేయడం పూర్తిగా తెలుసుకొని, మిగతా వారికి నేర్పించాలని, త్వరలో అందరూ నేర్చుకొనే విధంగా మరింత పెద్ద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. యంగ్ ఇండియన్స్ ఎన్.జీ.ఓ ముందుకు వచ్చి ఈ కార్యక్రమం పట్ల చొరవ తీసుకోవడమే కాకుండా, పూర్తి చేసినందుకు, పోలీసు సిబ్బందికి తర్ఫీదు ఇచ్చి మరింత దృఢముగా చేసినందుకు పోలీసుశాఖ తరపున తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ట్రాఫిక్ ఉన్నతాధికారులతో పాటుగా డాక్టర్ జి.బుచ్చి రాజు, ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కాలేజీ, డాక్టర్ అల్లు పద్మజ,హెచ్ఓడి, అనస్థీషియాలజీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్, కెజిహెచ్, రాయ్ కొడాలి, చైర్- యంగ్ ఇండియన్స్ ఎన్‌జిఓ, కో-ఛైర్ హర్ష నందన్ , యంగ్ ఇండియన్స్,ఎన్‌జిఓ, త్రిప్తి ఎరమిల్లి, అసిస్టెంట్ ప్రొఫెసర్, కెజిహెచ్, రేవతి పైలా, అసిస్టెంట్ కమిషనర్- విజిలెన్స్, డాక్టర్ శ్రావణి బెల్లం, డాక్టర్ కిరణ్, డాక్టర్ శ్రీకృష్ణ, యంగ్ ఇండియన్స్ సభ్యులు, పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు పాటించి నేవీ డేను విజయవంతం చేయండి

### -మీడియా సమావేశంలో డీసీపీ-1 శ్రీనివాసరావు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నేవీ డే సందర్భంగా విశాఖ నగరంలో ఈ నెల 8న రామకృష్ణ బీచ్ రోడ్ ఫుల్ డ్రెస్ రిహార్సెల్స్ ఎన్టీఆర్ విగ్రహం నుండి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నౌకాదళ యుద్ధ విన్యాసములు జరుగుతాయని డీసీపీ-1 శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ రోజు మధ్యాహ్నం 1 నుండి రాత్రి 8 గంటల వరకు సాధారణ వాహనదారులు, యుద్ధ విన్యాసాలను వీక్షించవచ్చని అన్నారు.

### వాహనదారులు, పాసులు కలిగిన వాహనదారులకు సూచనలు

కలెక్టరేట్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ, సిరిపురం జంక్షన్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు మరియు ఆల్ ఇండియా రేడియో జంక్షన్ నుండి పాండు రంగాపురం డౌన్ వరకు, నావెల్ క్యాంటీన్ జంక్షన్ నుండి నావెల్ పోస్టల్ బ్యాటరీ వరకు, పంది మెట్ట జంక్షన్ నుండి నోవాటేల్ హోటల్ వరకు, సెంచరీ క్లబ్ నుండి నోవాటెల్ హోటల్ వరకు పాసులు లేని వాహనములు అనుమతించబడవు. కావున ప్రజలు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణం ప్రయాణించవలసిందిగా కోరారు. ఎంవిపి నుండి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించు సాధారణ వాహనదారులు, సిరిపురం నుండి బీచ్ వైపు వచ్చే సాధారణ వాహనదారులు పార్క్ హోటల్ పక్కనగల ఎంజీఎం గ్రౌండ్‌లో పార్క్ చేసి, పార్క్ హోటల్ మీదుగా బీచ్ రోడ్ లోకి రాకుండా బీచ్‌లోన ఉన్న ఎన్ క్లోజర్స్ లోనికి కాలినడకన వెళ్ళవలెను. పార్క్ హోటల్ నుండి ఎటువంటి వాహనాలను బీచ్ రోడ్డులోకి అనుమతించబడవు.వెహికల్ పాసులు కలిగిన వాహనదారులు వారికి కేటాయించిన ఏపీఐఐసీ గ్రౌండ్ నందుగాని, ఎయు ఇంగ్లీష్ మీడియం గ్రౌండ్ వద్ద గానీ లేదా ఫుట్బాల్ గ్రౌండ్లో గాని పార్క్ చేసు కోవలెను. తర్వాత కాలినడకన బీచ్ రోడ్‌లోకి తమకు కేటాయించిన ఎన్ క్లోజర్స్‌లోనికి వెళ్ళవలెను. జగదాంబ జంక్షన్ నుండి వచ్చిన వాహనదారులు, సెవెన్ హిల్స్ హాస్పిటల్ నుండి వచ్చే వాహనదారులు కేజీహెచ్ వైపు నుండి వచ్చు వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో గల జిల్లా పరిషత్ ప్రాంగణంలో గాని లేదా ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నందు గాని పార్క్ చేసుకొని కోస్టల్ బ్యాటరీ జంక్షన్ మీదుగా బీచ్ రోడ్డులోనికి రాకుండా బీచ్‌లోనే ఉన్న ఏంక్లోజర్స్ లోనికి నడిసి వెల్లవలెను.నేవల్ కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హోటల్ వరకు నివసిస్తున్న వారు పోలీసులకు సహకరించి కార్యక్రమమును దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. అత్యవసరమైనట్ల యితే వారి ఆధార్ కార్డును చూపించి వేరే ప్రత్యేక మార్గం లేనట్లయితే వారికి సందర్భాన్ని బట్టి అనుమ తించబడును. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి విశాఖ నగరంలో జరుగుతున్న కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## పాలనలో గొప్ప విజన్ ఉన్న నాయకుడు జగనన్న అంటున్న అవంతి

భీమునిపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో కణమాం పంచాయతీలో మొదటి రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీని వాసరావు పాల్గొన్నారు. మొదటి రోజు పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి పినిశెట్టి సింహా చలం నాయుడు ఆధ్వర్యంలో అడగడుగునా సాదర స్వాగతం పలకారు. ఈ నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అబివృద్ధి ప్రజాసేవలో పట్టువదలని విక్రమార్కుడు అయిన అవంతి శ్రీనివాసరావు కృషితో పంచాయతీలో చేసిన ప్రతీ అభివృద్ధి ని ప్రజలకు సింహాచలం నాయుడు వివరించారు. మొదటి రోజు పర్యటనలో భాగంగా (11 క్లస్టర్స్ ) 588 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి వివరించారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూప కుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసన సభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందింస్తున్నందుకు చాలా సంతో షంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలతో అవంతి మాట్లాడుతూ తన తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి లాగే పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని సంక్షేమ పథకాలు అమలు పాలనకొనసాగిస్తూ తన వ్యక్తిత్వంలో, పాలనలో,ప్రజలకు మంచి చేయడంలో తాను వేసే ప్రతీ అడుగు లోనూ తండ్రిని గుర్తు చేస్తూ అంధ్ర ప్రజలకు రాజన్న లేని లోటును మన జగనన్న తీరుస్తున్నారని, జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రత్యర్థులు సైతం మేము వస్తే కొనసాగిస్తాం అంటున్నారు. అంటే జగనన్న పాలనపై వారు కూడా అంగీకరించినట్లే మరి ఇలాంటి పాలన మీకు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపుకై ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. యాత కణమాం - అయ్యవారి కణమాం - గోరింట - యర్రవాని పాలెం లలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని రైతు భరోసా కేంద్రంకి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఏరుకొండ సూరి ఇంటి నుంచి శ్మశానంకి సిసి రోడ్డు నిర్మాణం చేప ట్టాలని మినీ అంగన్వాడీ కేంద్రం నిర్మాణం చేపట్టాలని గొర్లి రమణ ఇంటి నుంచి గండేటి గణేష్ ఇంటి వరుకూ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని బూర్లే అప్పలనాయుడు ఇంటి నుంచి శినగం పరదేశమ్మ ఇంటి వరుకూ సిసి డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని గోరింట నుంచి అరిగిమెరక వరుకూ బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపిపి స్కూల్ నుంచి సామాజిక భవనం వరుకూ బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అంతర్గత సిసి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని యర్రవాని పాలెం శ్మశానం వాకిట నుంచి అరిగి మెరక గ్రామం వరుకూ సిసి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని మినీ అంగన్వాడీ కేంద్రం నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షే పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికా రులు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు విని పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతో షంతో ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు మండల వైసిపి శ్రేణులు -ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా శానిటేషన్ పనులు దగ్గరుండి పరిశీలిస్తున్న అధికారులు...



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తుఫాను కారణంగా నీట మునిగిన చేనేత, రాజీవ్‌నగర్ కాలనీలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు యుద్ధ ప్రాతి పదికన శానిటేషన్ పనులు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానా జీల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ చేపట్టారు. వీధుల్లో ఎక్కడ కూడా వర్షం నీరు ఉండకుండా చర్యలు చేపట్టి బ్లీచింగ్ ఫెనాయిలు చల్లారు. పెనుగొల్లు, గుడిచర్ల పీహెచ్ సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి, ఈవోపీఆర్డి సత్యనారాయణ, ఎండిఓ శ్రీనివాసరావులు బుధవారం పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, మామిడి వరహాలు ఉన్నారు.

## చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాదంలో హెటిరో కార్మికుడు మృతి... పలువురు సంతాపం

నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు కుక్క అడ్డుగా రావడంతో దాన్ని తప్పించే ప్రయత్నంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన..! మండలంలోని నక్కపల్లి సాయి నగర్ కాలనీకి చెందిన దేశెట్టి నాగేశ్వరరావు 33 హెటిరోలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు.. గత నెల 26వ తేదీన ఇంటికి వెళ్లేందుకు తన వాహనంపై గాంధీ నగర్ మీదుగా వెళుతుండగా వినాయకుడి గుడి వద్దకు వచ్చేసరికి కుక్కను తప్పించే ప్రయత్నంలో ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడి నాగేశ్వరావును కుటుంబ సభ్యులు విశాఖలోని ప్రైవేట్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందు వైద్యులు పరిస్థితి సీరియస్‌గా ఉందని చెప్పడంతో అక్కడి నుంచి బుధవారం రాత్రి నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొచ్చారు. చికిత్స పొందు బుధవారం రాత్రి మృతి చెందాడు.

## సీతంలో 90ని.లో 10వేల అడుగుల ఛాలెంజ్ వాకింగ్




మాధవధార, డిసెంబర్ 7, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ వద్దనున్న సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 90 నిమిషాల్లో 10,000 అడుగుల ఛాలెంజ్ వాకింగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ సహ్యాన్ని పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకుల నుంచి సానుకూల స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి విజయనగరం వెంకటపద్మ హాస్పిటల్స్ చిన్నపిల్లల డా.ఎం.వెంకటేశ్వరరావు, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దినచర్యలో నడక, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఎందుకంటే ఇది వారి విద్యా ప్రయాణంలో శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించే సమగ్ర విధానం అని, అలాగే వారు తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి కొన్ని విలువైన చిట్కాలను కూడా విద్యార్థులతో పంచుకున్నారు. గాయత్రీ విద్యా పరిషత్ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల దినచర్యలో వ్యాయామం ప్రాముఖ్యతను, అలాగే వ్యాయామం విద్యావిషయక విజయంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును సృష్టించేందుకు సుస్థిర అభివృద్ధి ఒక నిబద్ధత అని సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు పునరుద్ఘాటించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు, నైతిక బాధ్యత కూడా అని, నడక సహజమైన ఒత్తిడి నివారిణి అని, ఇది సానుకూల మనస్తత్వాన్ని సృష్టించడంలో, విద్యా పరమైన ఒత్తిడిని నివారించడంలో సహాయపడుతుందని, అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి కళాశాల ద్వారా ఇది అద్భుతమైన చొరవ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన గిరిజనుడు



పెదబయలు, డిసెంబర్ 7,ప్రభాతవార్త

ఫోటో కిల్లో రామకృష్ణ మండలంలోని పెదకోడపల్లి పంచాయితీ పరదనా పుట్టు గ్రామానికి చెందిన గిరిజనుడు మూడురోజుల పాటు కురిసిన మిచాంగ్ తుఫానుకు పరదనాపుట్టు వంతెనలో నీటిప్రవాహానికి కిల్లో రామ కృష్ణ 38 కొట్టుకుపోయి మృతిచెందినట్లు స్థానిక ఎస్ఐ పులి మనోజ్ కుమార్ గురువారం విలేఖరులకు తెలిపారు. అనంతరం ఎస్ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ తుఫాను కురుస్తున్న సమయంలో ఉదయం 9గం.కు మూగజీవులైన పశువులను మెత్తకు తీసుకొని పోయి తిరిగి ఇంటికి చేరేదేవని మృతుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతకడం ప్రారంభించారు పశువులు ఉన్నాయి కానీ మనిషి లేదని వంతెన వైపు వెతకగా గెడ్డలో మృత్యువై కనిపించడని దింతో కుటుంబసభ్యులు పోలీసుస్టేషన్‌కు ఆశ్రయించారని పోస్టుమట్టం పంచనామా అనంతరం తదుపరి చర్యలు తీసుకొని కేసు నమోదు చేశామని మృతుడు రామకృష్ణకు భార్య ఇద్దరు పిల్లలున్నారని తెలిపారు.

## పంటపొలాలు పరిశీలిస్తున్న సిపిఎం నాయకుడు బొండ సానిబాబు

### అల్లూరి జిల్లా పెదబయలు మండలం కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఎం పార్టీ డిమాండ్ -నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలి



పెదబయలు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పెదబయలు మండలం సీతగుంట పంచాయితీ రోగుల పేట గ్రామంలో సిపిఎం పార్టీ బృందం గత నాలుగు రోజుల నుండి మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను అలాగే వరి కుప్పలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బోండా సన్నీబాబు మాట్లాడుతూ సీతగుంట పంచాయతీ రోగులుపేట గ్రామంలో నష్టపోయిన వరి రైతులు బోండా ఆనంద్‌రావు, బొండా భీమన్న, బొండా కృష్ణమూర్తి, బొండా రామారావు, కించే సత్తిబాబు, బొండా సింహాద్రి, బొండా రామ్ నాయుడు, బోండా పండన్న, బొండగుండన్న, బొండా బలరాం, బోండా మచ్చులింగం, కొర్ర భీమన్న, కొర్లచ్చన్న, గంపరాయి రాజారావు, బొండా మన్మథరావు, జెర్సింగి సన్నిబాబు, జెర్సింగి మల్లన్న, జర్సింగ కోటేశ్వరరావు, గబ్బుడు తెల్లన్న, గబుడు రాంబాబు, గబుడు బలరాం, గబుడు సన్యాసిరావు, వారీ పంట పొలాలు పూర్తిగా నీట మునిగి భారీగా నష్టపోయింది. పంట పొలాల్లో కట్టలు పొలాల్లో ఉండడం మూలంగా వరి అంతా నష్టం జరిగింది. తడిసిపోయిన వారి కళ్ళంలో కుప్పలు వేయగా నాలుగు రోజులు భారీ వర్షానికి మొత్తం మొక్కలు వచ్చి పూర్తిగా నష్టపోయారు. రైతులు, అలాగే పెద్దబయలు మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీలు పరిధిలో సుమారు 1000కి పైగా రైతులు వరి పొలాలు నష్టపోయారు. అలాగే గలగండ పంచాయతీ గసాబు ఈదులు పుట్టు రైతులు రాజ్మా చిక్కుళ్ళు వరి మొత్తం నష్టపోయారు, కావున ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామాలకు అగ్రికల్చర్ ఆఫీసర్లకు పంపించి పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించి పెదబయలు మండలం కరువు మండలంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సన్నీబాబు పార్టీ జిల్లా కమిటీ సభ్యులుసాగిన ధర్మాన్న పడాల్, పార్టీ మండల కమిటీ సభ్యులు బొండా గంగాధరం, బొండా ఆనందు, బోండా భీమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ అందక గ్రామస్తుల అవస్థలు...

### -గత మూడు నెలలు నుంచి ఇదే పరిస్థితి అని ఆరోపణలు -ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్



ఎటపాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక పంచాయితీలో గల నెల్లిపాక, గోగుబాక గ్రామంలో గత మూడు నెలల నుంచి రేషన్ సరుకులు ఇవ్వండం లేదని దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బయట దుకాణంలో బియ్యం రూ.60 పెట్టి కొనుక్కొని తినలేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఇబ్బందులు తెలుసుకున్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ జన సైనికులతో ఆ గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు నెలల నుంచి బియ్యం నిత్యావసర సరుకులు రావడం లేదని అకాల వర్షాలతో పనులు లేక రేషన్ నుంచి వచ్చే బియ్యం నిత్యవసర సరుకులు రాక తినటానికి తిండి లేక పూట గడవక ఇబ్బందులు పడుతున్నాము అని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ అధికారులు తక్షణమే స్పందించి మూడు నెలలకు సంబంధించిన రేషన్ రెండు రోజుల్లో ఇవ్వాలని అలా ఇవ్వని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నెల్లిపాక పంచాయితీలో మూడు నెలల నుంచి సరుకులు అందనీ బాధితులనుతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు రాయల సాగరాజు కొట్టే కృష్ణ తోకల పవన్ కాంపాటి సాయి లాడే ప్రవీణ్ వరక ప్రశాంత్ గద్దల సాయిరాం ఎన్నా పండు సూకల దివ్య తెలుగు మహిళా ప్రెసిడెంట్ తేజార్ ప్రమీల బాసిపోయిన నాగేశ్వరరావు కుర్రం రాంబాబు బురం వెంకటప్పయ్య కాకర చంటి చింత సావిత్రి చింతామణిక్యం చింత తిరుపతమ్మ ఈసుపల్లి శారద పోసి బాబు మల్లాది ఇంకా అధిక సంఖ్యలో గ్రామస్తులు జనసైని పాల్గొన్నారు.

## జికెవీధి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### మండల నాయకులతో అఖిలపక్ష భేటీ



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

జికెవీధి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మీచౌంగ్ తుఫాను వల్ల భారీ వర్ష పరిస్థితుల కారణంగా మండలంలో 16 పంచాయితీలలో వరి మినుములు రాజ్మా రాగులు సామాలు పంటలు పండించే రైతులు తీవ్రంగా నష్టపోయారని మీచౌంగ్ తుఫాను రైతుల కష్టానికి కన్నీరునిచ్చిందన్నారు. పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితిని పరిగణంలోకి తీసుకుని తక్షణమే ప్రభుత్వం ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, బిజెపి జిల్లా నాయకులు కాకూరు శేఖర్,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, బిజెపి మండల ప్రెసిడెంట్ వనపాల జోగిరాజు, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిలో చిరంజీవి, టిడిపి మండల యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, గేమిలి రఘునాథ్, పాంగి లక్ష్మణ్, గెమ్మెలి సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

## పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ. 50 వేలు చెల్లించాలి : సిపిఎం



వి.ఆర్.పురం, డిశంబర్ 7,ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంటలు కోల్పోయిన, దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ. 50.వేల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణలు డిమాండ్ చేశారు. గురు వారం ఎంపిపి లక్ష్మి ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల బృందం తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించి, బాధిత రైతులకు ధైర్యం చెప్పింది. సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సాయం చిన్నబాబులు మాట్లాడారు. ఏజన్సిలో ప్రతీ ఏటా అతివృష్టి, అనావృష్టి షరా మామూలై పోయిందన్నారు. తుఫాన్ కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో వరి, మిర్చి, పొగాకు, మినుము, పెసర, జొన్న, మొక్క జొన్న లాంటి పంటలు వందల ఎకరాల్లో నీట మునిగిపోయి దెబ్బ తిన్నాయన్నారు. బాధిత రైతులందరు అందిన చోటల్లా వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేసినవారే అన్నారు. తుఫాన్ రైతుల కుటుంబాల్లో విషాదం మిగిల్చిందన్నారు. రైతులు అప్పుల ఊబిలోకి చిక్కుకునే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామాల్లో పంటనష్టం సర్వే చేపించి, బాధిత రైతులకు సకాలంలో నష్టపరిహారం అందించి ఆదుకోవటంతోపాటు, రైతు రుణాలను మాఫీ చేయాలన్నారు. సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, సొడి మల్లయ్య, గుండిపుడి లక్ష్మణ్ రావు, నాళ్ళవరపు ప్రకాష్ రావు, కారం సుందరామయ్య, సి.హెచ్ సుబ్బారావు తదతరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ సీఎం అయితే ఏపీ మరింత అభివృద్ధి

### యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబు రాజు



మునగపాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త

జగన్ మళ్ళీ సీఎం అయితే ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని యలమంచిలి నియోజవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు అన్నారు. మండలంలో నాగవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన హామీ ఇచ్చిన నవరత్న పథకాలను 99% మేరకు నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి ఆంధ్రప్రదేశ్‌ను అధోగతి పాలు చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అంతు చిక్కిన వ్యాధులకు కూడా మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్యశ్రీలో లేని వాటికి మించి కార్పొరేటర్ వైద్యం పేద ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు,ఎంపిటిసి మరిసా రమణ, మాజీ ఎంపిపి దాసరి అప్పారావు,మండల మహిళా వైసిపి అధ్యక్షురాలు సీరా రమణమ్మ, కరణం కాంతమ్మ, నాగవరం, మల్లవరం సర్పంచులు పొలిపిని రమణమ్మ, ఇందల హేమలత, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మందా రాము, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆడారి కాశిబాబు, సర్పంచులు కాండ్రేగుల నూకరాజు, కిల్లాడిదేముల్లు, జిల్లా పార్టీ నాయకులు బొద్దపు శ్రీరామమూర్తి,ఎంపిటిసిలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, మునగపాక పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జ్ కోనపల్లి రామ మోహనరావు, నాగవరం సచివాలయ కన్వీనర్లు ఇందల రమేష్, ఎండిఓ, ఈవోఆర్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయానికి డెక్కన్ కంపెనీ రూ.లక్ష కంప్యూటర్ వితరణ హర్షనీయం

### ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్



పాయకరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయానికి లక్ష రూపాయల విలుగల కంప్యూటర్ సహా ప్రింటర్ ను మండలంలోని కేశవరంలో గల డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వితరణగా అందజేయడం హర్షనీయమని రాష్ట్ర బిజెపి నాయకులు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. పట్టణంలోని ఈ గ్రంథాలయ అభివృద్ధికి ఇతోధిక కృషి చేసిన తోట నగేష్ విజ్ఞప్తి మేరకు డెక్కన్ కంపెనీ ప్రతినిధి వెంకటపతి రాజు కంప్యూటర్, ప్రింటర్‌ను గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇంచార్జ్ గ్రంథాల అధికారి వామాల లక్ష్మణరావుకు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ కంప్యూటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట నగేష్ మాట్లాడుతూ గతంలో ఉన్న కంప్యూటర్ పాడైపోవడం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డెక్కన్ కంపెనీ యాజమాన్యాన్ని కోరగా ఈ మేరకు డెక్కన్ కంపెనీ యాజమాన్యం వెంటనే కొత్త కంప్యూటర్ సహా ప్రింటర్‌ను అందించినట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని నగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి వామల శ్రీను, కేశవరం మాజీ సర్పంచ్ మేడిశెట్టి శ్రీను, ఎన్‌టి సీతారామమూర్తి, ఎస్. సీతారామమూర్తి, జెర్రిపోతుల జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి పంట పొలాలను పరిశీలించిన వైసిపి నాయకులు

### ప్రకృతి వైపరీత్యం రైతులకు తీవ్ర విషాదాన్నిచ్చింది : వైసిపి ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తుఫాను ప్రభావం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు.గురువారం దామనాపల్లి, రింతాడ, సంకాడ గ్రామ సచివాలయాల పరిధిలో తుఫాను ప్రభావంతో పాడైన పంట పొలాలను ఆయన సందర్శించి రైతులకు భరోసానిచ్చారు.ప్రకృతి వైపరీత్యాలను ఎవరు ఆపలేరని రైతులు ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఆదుకున్న చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన సర్పంచ్ కాసులమ్మ



గూడెంకొత్తవీధి డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీలో మిచ్చాంగు తుఫాన్ వల్ల పంట నష్టపోయిన ప్రాంతాలను స్థానిక సర్పంచ్ వనపలా కాసులమ్మ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో కలిసి పరిశీలించారు. వర్షానికి తడిసిన వరిపనాలను, మొలకెత్తిన రాజ్మా చిక్కుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు అని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా అధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందని అన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడగరపల్లి, వీరవరం, కొత్తపాలెం, వంచులా తదితర గ్రామాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు రాజేష్, సత్తిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సింహాచలం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీచౌంగ్ తుఫాన్ రైతులకు తీవ్ర విషాదాన్ని నింపింది

### ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మీచౌంగ్ తుఫాన్ గిరి రైతులకు తీవ్ర విషాదాన్ని నింపిందని చేతికొచ్చిన పంట చేజారిపోయేంత ఘోరాన్ని చూపించిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి అల్లూరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు అన్నారు. గురువారం పలు గ్రామాలలో పంట పొలాలను సందర్శించారు. తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం తక్షణమే అందజేసి ఆదుకోవాలని కోరారు. వరి రాజ్మా వంటి పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతాంగానికి మీచౌంగ్ తుఫాను ఘోర నష్టాన్ని చూపించి కన్నీటిని మిగిలించిందని చేతికొచ్చిన పంటలు చేజారిపోవడం బాధాకరమన్నారు. అధికార యంత్రాంగం పంటలు నష్టపోయిన రైతుల ఆర్తనాధాలను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పరిహారం చెల్లించే చర్యలు చేపట్టాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరారు.

## ఎటపాక సిఐ రామారావుకు టిడిపి నేతల శుభాకాంక్షలు




వి.ఆర్.పురం, డిసెంబర్ 7,ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇటివల ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చి బాధ్యతలు చేపట్టిన రామారావును కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో వి.ఆర్.పురం ఎస్ఐగా పనిచేసిన రామారావు, శాంతి భద్రతల పర్యవేక్షణలో తనదైన ముద్రవేసుకున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది ఉన్నారు. మండల ప్రజలతో మంచి సంభాందాలు కలిగి ఉన్న రామారావు, సిఐగా రావటాన్ని వారు ఆనందం వ్యక్తం చేశారు. సిఐ రామారావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వి.ఆర్.పురం జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, యూనిట్ ఇన్చార్జి ముత్యాల చంద్ర శేకర్, మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ పులి సాహెబ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారికి మాత్రమే ప్రకటిత ఉద్యోగాలను భర్తీ చేయాలి

పాడేరు, డిసెంబర్7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఉద్యోగుల భర్తీ విషయమై గతంలో నామా మాత్రపు ప్రకటనలు, నియామకాలు జరిపినట్టు కాకుండా ప్రత్యక్ష పరీక్ష నిర్వహణ, ఇంటర్వ్యూ ల ద్వారా అర్హులైన వారికి మాత్రమే ప్రకటిత ఉద్యోగాలను భర్తీ చేయాలని ఈ భర్తీ నిర్వహణ లో ఎటువంటి అవకతవకలు, జిఓలకు విరుద్ధంగా స్వంత అభ్యర్థులకు స్వంత ప్రయోజనాల దృష్ట్యా లంచాలకు తావు లేకుండా భర్తీ నియామకాలు పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా వినియోగదారుల సొసైటీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు స్పష్టం చేశారు. అలాగే మారుమూల ప్రాంతాల నుండి నిరుద్యోగులు చాలా వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రంలో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన అందరికీ కూడా అవస్థలు తప్పడం లేదని, నిర్ణీత డీడీ లు బ్యాంక్ లో తీసి సమర్పించాల్సిన తరుణంలో బ్యాంక్‌లలో ప్రతి రోజూ కొద్దిమందికి మాత్రమే అనుమతి ఇవ్వడం, ముందురోజు తీసిన డీడీలకు తర్వాతి రోజు ఇవ్వటం వల్లకూడ దరఖాస్తులు సమర్పణలో అభ్యర్థులు తీవ్ర అసౌకర్యంనకు గురవుతున్నారని దీనిపై అధికార యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రత్యక్షంగా బ్యాంక్ లాంటి వ్యాపార సంస్థలు ఖాతాలు నిర్వహిస్తున్న వినియోగ దారుల వల్లే కాబట్టీ బ్యాంకర్లు కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని, సేవల్లో జాప్యం, అలసత్వం జరగకుండా చూసుకొనే భాధ్యత సదరు బ్యాంక్ నిర్వాహకుల దేనని ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు జరిగిన పూర్తి భాధ్యత అటు జిల్లా అధికార యంత్రాంగం మరియు బ్యాంకర్లు వహించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్సుమార్ సొసైటీస్ ఫెడరేషన్ అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి రమేష్, జాయింట్ సెక్రటరీ బాలరాజు, ఉపాధ్యక్షులు జి.రమేష్, కార్యవర్గం పాల్గొన్నారు.

## లంకపోగాకు తోటల పరిశీలన,రైతుల పరామర్శ



వి.ఆర్.పురం, డిశంబర్ 7, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా మండలంలోని ఒడ్డిగూడెం, శ్రీరామగిరి, సీతంపేట తదితర గ్రామాల వెంబడి దెబ్బతిన్న లంకపొగాకు తోటలను జనసేన పార్టీ నాయకులు పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించారు. ప్రభుత్వం రైతులకు పంట నష్టరిహారాన్ని అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, ఆ పార్టీ రంపచోడవరం నియోజకవర్గ నాయకులు, జనసేన టిడిపి సమన్వయకర్త శ్రీ కుర్ల రాజశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ మండల నాయకులు బాగుల ప్రమీల, కెచ్చల పోసిరెడ్డి, పెట్ట నాగేంద్రబాబు, సమ్మరాజు, మణికంత, పవన్ కళ్యాణ్, సాయిబాబు, దుర్గా ప్రసాద్, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలకు మార్కెట్లో మంచి గిరాకి

### రైతులు నష్టపోకుండా అధిక ధరకు అమ్ముకోండి..

### మిరియాల రైతులకు కలెక్టర్ సూచన: రైతులకు పంట నష్టం



పాడేరు, డిసెంబర్7, ప్రభాతవార్త

మిరియాల పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, ఇటువంటి సమయంలో రైతులు ఆచి తూచి మంచి ధరకు అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మిరియాల రైతులకు సూచించారు. మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో కురిసిన వర్షాలకు పాడైన పంట నష్టాల పరిశీలనకు మండలంలోని వంతాడపల్లి, తుంపాడ, వి.కరకపుట్టు గ్రామాలలోని పంట పొలాలను గురువారం కలెక్టర్ సందర్శించారు. మిరియాలు, కాఫీ, వారి పండించే రైతుల గూర్చి ఆరా తీసిన కలెక్టర్ మాట్లాడుతూ, మిరియాలకు మంచి డిమాండ్ ఉందని, ధర కూడా అధికంగా ఉందని అందుకు తగ్గ విధంగా కిలో రూ.500కు తగ్గకుండా అమ్మాలని సూచించారు. గత ఏడాది కూడా రూ.500లకు తక్కువ లేకుండా అమ్మిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్య దళారీలను నమ్మకుండా నేరుగా వర్తకులకు అమ్మడం ద్వారా ఎక్కువ లబ్ధి పొందవచ్చని వివరించారు. ఒకవేళ వర్తకులు తగిన ధర చెల్లించటానికి ముందుకు రాణి పక్షంలో ఫిబ్రవరి, మార్చి నెలల వరకు ఆగితే ఇంకా మంచి ధర వస్తుందని యేదేమైనప్పటికీ, కిలో రూ.500లకు పైబడి మాత్రమె అమ్మాలని హితభోద చేసారు.

### పంట నష్టాలపై నివేదికలు సిద్ధం చేయండి.. రైతులకు తగు సలహాలు ఇచ్చి ఆదుకోండి

అనంతరం పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు ఎటువంటి నష్టం జరగని విధంగా పంట నష్టాలను అంచనా వేయాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట పొలాలలో ఉన్న పంటను, కల్లాలలో ఉన్న పంటను శుభ్రం చేసుకోవాలని, ఒక వేల తడిస్తే ధాన్యం రంగు మారకుండా, మొలకేత్తకుండా ఉండేందుకు ఒక లీటరు నీటిలో 50 గ్రాముల ఉప్పు కలిపిన నీటిని పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి స్పందన వాయిదా : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, డిసెంబర్7 ప్రభాతవార్త

ఈ నెల 8వ తేదీ శుక్రవారం జిల్లాలో జరుగనున్న జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి,ఎన్నికల రోల్ అబ్జర్వర్ జె.శ్యామలరావు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం సమీక్ష నిర్వహించనున్నందున ప్రజలు ఈ విషయం గమనించి శుక్రవారం స్పందనకు హాజరు కారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోజు జరగనున్న స్పందన మరుసటి గురువారం (తేది 14.12.23)న పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ స్పందన కార్యక్ర మానికి జిల్లా అధికారులందరూ ఉదయం 10గంటలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరుకు ఐఎస్‌ఓ గుర్తింపు



పాడేరు,డిసెంబర్7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వనము చిట్టబ్బాయి వెల్లడించారు. ఇందులో భాగంగా ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్, ప్రొవైడింగ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మరియు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ గ్రీనరీ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రమోషన్ ఆక్టివిటీస్ గుర్తింపులను కళాశాల సాధించినట్లు అయన తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఐఎస్ఓ సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్‌కి గురువారం విశాఖపట్నంలో అందజేశారు. ఇటువంటి గుర్తింపులను ఇంకా సాధిస్తూ కళాశాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని ప్రిన్సిపల్ కళాశాల సిబ్బందిని కోరారు. ఈ గుర్తింపు వచ్చినందుకు గాను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్ రసూల్, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, విద్యార్థులు ప్రిన్సిపల్‌ని అభినందించారు.

## 10న అనకాపల్లిలో సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ



పాడేరు, డిసెంబర్7, ప్రభాతవార్త

ఈ నెల 10న అనకాపల్లిలో తలపెట్టిన ఆత్మగౌరవ సభకు అల్లూరి జిల్లా నుంచి సిపిఎస్ ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం అల్లూరు జిల్లా పాడేరు పిఎంఆర్సీలో ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఎస్ జిపిఎస్ రద్దు కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 10న జరగనున్న ఆత్మగౌరవ సభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో సిపిఎస్ ఎంప్లాయిస్ హాజరు కావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జర్ర కూర్మారావ్ ఆర్థిక కార్యదర్శి సింగోయి లోహిత, రాష్ట్ర నాయకులు కుర్ర రమేష్ చింతపల్లి మండల అధ్యక్షులు సాగేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ గడువు పొడిగించాలి

### గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు, డిసెంబర్7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ పోస్టులు భర్తీ నోటిఫికేషన్ గడువు పొడిగించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలు తెలిపారు. వారు మాట్లాడుతూ పాడేరు మెడికల్ కాలేజీ నందు కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ అల్లూరి జిల్లాకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయడం విధితమే, గత నాలుగు రోజులు తుఫాను కారణంగా ఆదివాసి ప్రాంతం నలుమూలలంతా జనజీవనం స్తంభించినటువంటి పరిస్థితుల్లో, ఆదివాసులు రాకపోకలకు అనేక ఇబ్బందులు కలిగిన పరిస్థితి ఉంది. ఈరోజు వరకు మారుమూల ఆదివాసి గ్రామాలలో గడ్డలు పొంగి ప్రవహిస్తున్న పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగ యువత జిల్లా కేంద్రంలో వచ్చి వైద్య ఆరోగ్య శాఖలో పోస్టులు అప్లై చేసేందుకు గడ్డలు పొంగి దారులు మూసివేయడంతో, నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతూ జిల్లా కేంద్రంలో రావడానికి కష్టంగా మారింది. అదేవిధంగా జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉన్న స్టేట్ బ్యాంకు యూనియన్ బ్యాంకులలో డీడీలు తీసేందుకు నిరుద్యోగ యువత బ్యాంకులు చుట్టూ తిరుగుతా ఉంటే బ్యాంకుల్లో (డిడి చెక్కులు) లేదు అంటూ బ్యాంక్ అధికారులు చెబుతున్న పరిస్థితి ఉంది. ఈ కారణాలతో ఆదివాసి నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి .కనుక అధికారులు దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్యారోగ్య శాఖ పోస్టుల నోటిఫికేషన్ తేదీలను పొడిగించాలని వరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం లక్ష్మణరావు, కే నవీన్, వంతాల కృష్ణారావు ఎం ఆమోస్, జి అనిల్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సామాజిక భవనానికి ఎకరా స్థలం కేటాయించాలి

నర్సీపట్నం డిసెంబర్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా హెడ్ క్వార్టర్‌లో అంబేద్కర్ సామాజిక భవనానికి ఒక ఎకరా స్థలం కోటి రూపాయలు నిధులు ప్రభుత్వమే కేటాయించాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంబే ద్కర్ సామాజిక భవనం అత్యంత ప్రాముఖ్యతమైం దని, ఎందుకంటే అంబేద్కర్ అడుగుపెట్టిన నెల అనకాపల్లి జిల్లా అయిన తర్వాత నుండి జిల్లాలో నలుమూలల నుండి సమస్యలపై వచ్చే వారికి మా సమావేశాలకు అంబేద్కర్ సామాజిక భవనం ఎంతో అవసరమ న్నారు. కావున ఈ భవన నిర్మాణానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు.

## కంచరపాలెం పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంచరపాలెం శాంతి భద్రతల విభాగం పోలీస్ స్టేషన్ ను నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యర్ గురువారం ఉదయం సందర్శించారు. ఈ మేరకు ఆయన స్టేషన్‌లోని సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు. అంతేకాకుండా స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి, న్యాయం జరిగేలా చూడాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ కేసులపై దృష్టి సారించారని సిపి చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి అక్కడి నుండి వెళ్లిపోయారు. సిపి స్టేషన్ సందర్శించినప్పుడు డిసిపి-2 ఆనంద రెడ్డి, సిఐ ఎన్‌సాయి, అదనపు ఎస్సై సతీష్ ఉన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ ఉద్యోగాలకు దరఖాస్తులు



పాచిపెంట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జక్కువ, మక్కువ, పాచిపెంట మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ, మినీ అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ ఉద్యోగాలు కోసం ఆసక్తిగల వివాహితులు, దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ పి.ఒ బి.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. మక్కువ మండలంలో గల కాశీపట్నం పంచాయతీ పాపయ్యవలస, చప్పబుచ్చంపేట పంచాయతీ, మోసూరువలస, గ్రామాల్లో గల అంగన్వాడీ కార్యకర్తలు ఖాళీలు, ఎం.వెంకంపేట గ్రామంలో అంగన్వాడీ హెల్పర్స్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవాలని పిఒ కోరారు. అలాగే పాచిపెంట మండలంలో, పనుకువలస పంచాయతీలో గుంట మామిడి వలస గ్రామల అంగన్వాడీ కార్యకర్త ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవాలని అలాగే మండలంలో కోటికిపెంట పంచాయతీ ఒడిసెల మడ గ్రామంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు, మోదుగు పంచాయతీ రావాల్సి లోవవలస అలాగే బొర్రా మామిడి పంచాయతీ, రావివలస,మూలుకూరు పంచాయతీ నేరేడు వలస గ్రామాల్లో మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా మోదుగు, ములుకురు, చిట్టివలస మిలియకుం చూరు, ఆజూరు పంచాయతీ కుంబువలస గ్రామంలో అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం దరఖాస్తులకు కోరమైందని పిఓ తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారు స్థానికంగా ఉండాలని పదోతరగతి పాస్ అవ్వాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న సర్టిఫికేట్లపై గెజిటెడ్ ఆఫీసర్తో ఎటాస్టేషన్ చేయించి వాలని కోరారు. ఈ నెల 14వ తేదీ ఐదు గంటల సమయంలో పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, పోస్టల్లో పంపాలని కోరారు.

## సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలు ఇవ్వండి : జిల్లా కలెక్టర్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

సైనికుల త్యాగాల ఫలితంగానే దేశంలో మనమంతా ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. వారు ఎండనక, వాననక ఎన్నో కష్టాలకు ఓర్చి సరిహద్దుల్లో రాత్రి పగలు పహారా కాస్తూ మనదేశాన్ని రక్షిస్తున్నారని కొనియాడారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సైనికుల సంక్షేమం కోసం విరాళాలను సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభించారు. పతాక జెండాను అందుకున్నారు. దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. సైనికుల సేవలు చూపే దేశం త్యాగం, సాహసాల పట్ల దేశం ఎల్లప్పుడూ గర్వపడుతుందన్నారు. మనసైనిక దళాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడు రుణ పడి ఉంటారన్నారు. సాహసోపేతం వీర జవాన్లకు వందనం సమర్పించి వారి కుటుంబీలకు చేదోడు వాదోడు నిలిచేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలు సేకరించి సైనిక కుటుంబాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎన్.కృష్ణారావు, ఎన్సిసి బాలికల బెటాలియన్ నుంచి కెప్టెన్ ఎం.సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తల్లి,తండ్రి లేని ఆదర్శ వివాహం జరిపించి, కొత్తజీవితాన్ని ఇచ్చిందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ గురువారం ఉదయం జరిగిన ఈ వివాహానికి ఆ శాఖాధికారులే పెద్దలయ్యారు. సీతానాయుల సాక్షిగా పెళ్లి చేశారు. అనంతరం వారికి ఆశీస్సులు అందించారు. జిల్లాలో స్వధార్హోంలో ఆశ్రయం పొందుతున్న పెదనాపు మంగమ్మకు, గొట్లాం గ్రామానికి చెందిన కింతలి గణేష్కు పెళ్లి చేశారు. పాల వ్యాపారం చేసుకున్న గణేష్ ఈ వివాహానికి స్వచ్ఛందంగా ముందుకు రావడంతో మహిళా శిశు సంక్షేమశాఖ సిబ్బంది ఇరువురితో మాట్లాడి ఒప్పించారు. స్థానిక ఎంఆర్ కళాశాల వద్ద ఉన్న గుడిలో వారికి వివాహం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ శైలజ, స్వధార్ హోమ్ సూపరింటెండెంట్ కమల, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదికలను తనకు అందజేయాలని డిఎంఅండ్ హెచ్ఓ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అలాగే స్కానింగ్ సెంటర్లలో ప్రతీ ఒక్కరి వివరాలను తెప్పించుకుని వాటిని పరిశీలించాలని సూచించారు. గర్భస్థ లింగనిర్ధారణ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. గర్భధారణకు పూర్వం, గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994లో అమలులోకి వచ్చిందన్నారు. స్కానింగ్ సెంటర్ తనిఖీలు, నివేదికలు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రోగ్రాం అధికారులకు నిర్ణీత గడువు విధించి తమ పరిధిలోని స్కానింగ్ సెంటర్లను ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. కొత్తగా నాలుగు స్కానింగ్ కేంద్రాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ ఒ. బాస్కర్రావు, డిఐఒ డాక్టర్ అచ్యుతకుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ సూర్యనారాయణ, రవికుమార్లు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి : బీసీ సంఘం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

విజయనగరం మండలం చెల్లపేట, వి.టి అగ్రహారం ప్రాంతంలో పంటలు దెబ్బతిన్న పొలాలను ఉత్తరాంధ్ర బీసీ సంఘం అధ్యక్షుడు ముద్దాడ మధు పరిశీలించారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్లి రైతులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ, తుఫాన్ ప్రభావం వల్ల పంటలు జిల్లా అంతటా తీవ్రంగా దెబ్బతిన్నాయని, గత మూడు రోజులుగా ఎడతెరిపి వర్షాలు వల్ల వరి చేలు నీటిలో ఉండటం వల్ల పూర్తిగా వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. ధాన్యం తడిసి మొలకలు మొలవడంతో, పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. జిల్లా అంతటా పంట నష్టం జరిగిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు ప్రభుత్వం తక్షణమే సహాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధాన్యాన్ని వెంటనే మిల్లర్ల ద్వారా కొనుగోలు చేయించాలని, విత్తనాలను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు టార్పాలిన్లు అందజేయాలని కలెక్టర్ను కోరారు. అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. విజయనగరం నగరపాలక బీసీ సంఘం అధ్యక్షుడు థాట్రాజ్ కృష్ణ, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు ఆత్మీయ కలయిక

విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తూర్పు కాపుల కార్తీక వన సమరాధన కార్యక్రమం ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు రొంగలి రామారావు తెలిపారు. ఆదివారం విజయనగరం నుంచి గంట్యాడ వైపు వెళ్ళే రోడ్డు నందు గల పైడిమాంబ కాలనీ ప్రాంతంలో ఉన్న తూర్పు కాపుల సామాజిక భవనం నందు ఆత్మీక కలయిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు, పిల్లలకు హౌసి, మ్యూజికల్ చైర్ వంటి గేమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీల్లో నెగ్గిన వారికి ఆకర్షిణీయమైన బహుమతులు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో గల తూర్పు కాపు సోదరులంతా ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు.

## వరి రైతులను అన్ని విధాల ఆదుకుంటాం...



శృంగవరపుకోట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వరి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఎస్.కోట ఎంపిడిఒ కార్యాలయంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఎస్.కోట నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పంట నష్టంపై ఎమ్మెల్యే కడుబండి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో వరి పంట పూర్తిగా నీటిలో మునిగి పోయినా, కుప్పలుగా పెర్చిన దాన్యం తడిసిపోయి దెబ్బతిన్నా, మొలకెత్తిన దాన్యాన్ని, రంగుమారిన దాన్యాన్ని కూడా ప్రతీ గింజకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ స్పష్టం చేశారని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం వెంకటరమణపేట గ్రామానికి చెందిన గంధవరపు లక్ష్మి గత కొంత కాలంగా రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే కడుబండి కృషి మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన నాలుగు లక్షల యాభై వేల రూపాయల చెక్కును ఆమె కుటుంబం సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసీసీబీ అధ్యక్షుడు వేచలపు వెంకట చిన రామునాయుడు, కొత్తవలస వ్యవసాయశాఖ సబ్ డివిజన్ ఏడి విజయ, ఎస్.కోట, వేపాడ, కొత్తవలస, జామి, లక్కవరపుకోట మండలాల తహశీల్దార్ ఎంపిడిఒలు, వ్యవసాయశాఖాధికారులు, ఎంపిపి, జడ్పీటీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే సంక్షేమ పాలన సాధ్యం : నియోజకవర్గ ఇన్చార్జ్ బంగార్రాజు



భోగాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తెలుగుదేశంతోనే సంక్షేమ పాలన సాధ్యమని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని తూడెం గ్రామంలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ –భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోపర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి ప్రతి ఒక్కరు శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జ్ దాసరి అప్పలస్వామి, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, యూనిట్ ఇన్చార్జ్ కొండపు ఈశ్వరరావు,గ్రామ టిడిపి అధ్యక్షుడు రీసు రమణ, పార్టీ నాయకుడు పూడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ



పార్వతీపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పేదలకు సహాయం చేయడం తనకు ఎంతో తృప్తి నిస్తుందని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఆ రోజు తనకొక ప్రత్యేకమైన రోజు అని అన్నారు. గురువారం నాడు పట్టణ శివార్లలో నిరాశ్రయులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్, వర్షాలు, ప్రకృతి విపత్తులు కారణంగా నిరాశ్రయులు, అబాగ్యులకు జీవనం సాగించడం కొంత కష్టతరంగా ఉంటుందని, ఇటువంటి వారికి చేసిన ఏ చిన్న సాయమైన కొంతలో కొంత వారిని ఆదుకుంటుందని అన్నార. ప్రతీ సంవత్సరం ఆయా సందర్భాల్లో పేదలకు, అబాగ్యులకు సాయం చేయడం ఆనవాయితీ అని, వారికి సేవ చేయడంలో సంతృప్తి ఉంటుందని డాక్టర్ జగన్మోహనరావు అన్నారు. ప్రతివారం తమకు తోచినంత తమకు అందుబాటులో ఉన్న సహాయాన్ని పేదవారికి చేయాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు కుటుంబ సభ్యులు, శ్రేయోబిలాషుల ప్రోత్సాహం ఉంటుందన్నారు. అదేవిధంగా అక్కడి పిల్లలకు, గర్భిణీలకు ఆరోగ్య పరిశీలన చేసే తగు సూచనలు చేశారు. మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## తడిసిన చేనుపై ఉప్పునీరు పిచికారి



మక్కువ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కురిసిన వర్షాలకు వందలాది ఎకరాల్లో వరి చేను నీటి మునిగి చేతికి అందివచ్చిన పంట తడిసి ముద్దయింది. రైతులు వరి పంట కోత దశలో ఉండి నేలకు ఒరిగిన, కోసిన వరి చేను తడిసిన వరి పనులు మీద ఉప్పు నీరు పిచికారి చేస్తే వరి గింజ మొలకత్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వ్యవసాయశ్రాఖ వారు రైతులకు సూచించారు. లీటర్ల నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేయడం వల్ల మొలక శాతం తగ్గుతుందని రైతులకు వ్యవసాయశాఖ వారు తెలియజేశారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సాలూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, చేతికి అందినటువంటి వరి పంట నీటిపాలు అయిందని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.వై.నాయుడు కోరారు. గురువారం ఉదయం పట్టణ పరిధిలో ఉన్న కూర్మరాజుపేట గ్రామంలో రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి రైతుల పంట పొలాలను సీపీఎం బృందం పరిశీలించింది. అనంతరం నాయుడు మాట్లాడుతూ వాణిజ్య పంటలైన పత్తి, మినుము, పెసర, జొన్న తదితర పంటలు నీటి పాలయ్యాయయని జిల్లా కలెక్టర్ వెంటనే రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార క్రమంలో సీపీఎం పట్టణ నాయకులు బాస్కరరావు, శరత్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే కుడుబండి

కొత్తవలస, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే కుడుబండి శ్రీనివాసరావు గురువారం నియోజకవర్గంలో కొత్తవలస ఒమదలం చిన్నిపాలెం పంచాయతీ పరిధిలో పంట నష్టం జరిగిన ప్రాంతాలలో పర్యటించి పంట నష్ట తీవ్రతను పరిశీలించి అక్కడ ఉన్న ౹రైతులతో మాట్లాడిన ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో నష్ట పోయిన రైతులు తమ గోడును విన్నవించుకున్నారు. నిర్మాణ దశలో ఉన్న నేషనల్ హైవే కోసం దగ్గరలో ఉన్న చెరువు గట్టును సగం తొలగించివేయడంతో తుఫాన్ సమయంలో ఆ చెరువు కింద ఉన్న పొలాలు మొత్తం సుమారు 25 ఎకరాలు నీట మునిగి పోయాయని రైతులు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల లాగ తమది మాటల ప్రభుత్వం కాదని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి రైతులకు న్యాయం చేసే ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమని రైతులకు భరోసా ఇచ్చారు.

## అన్నదాతకు గుండె కోత మిగిల్చిన మిచాంగ్



పాచిపెంట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాన్ కారణంగా గడచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాల్లో వరి కుప్పలు,, కోతకు సిద్ధంగా ఉన్న వరి చేలులో కురిసిన వర్షాలకు ఏరులై నీరు ప్రవహించడంతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని పలు రైతులు వాపోయారు. ప్రకృతి వైపరీత్యంతో నలుగురు అన్నం పెట్టిన రైతాంగం అన్న దాతలకు గుండె కోత మిగిల్చింది తుఫాన్ కారణంగా సంబందిత వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు, సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినప్పటికీ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పండించిన పంటలు సుమారు 315 ఎకరాల్లో వరి పంట నీఈట మునిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మెత్కూర్ గురునాయుడుపేట మధ్య మినీ కాజ్వేకు వర్షాలకు కోతకు గురికావడంతో గురువునాయుడుపేట ఎంపిటిసి సభ్యుడు, మండల ఉపాధ్యక్షుడు రవీ ంద్ర, ఎంపిడివోకు తెలియజేయడంతో ఆయన పరిరక్షణలో రక్షణ చర్యలు చేపట్టారు. అలాగే పాచిపెంట సమీపంలో సాలూరుకి వెళ్ళి మార్గమధ్యంలో చింత చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ప్రయాణీకులు ఈ రోజు కొంత ఇబ్బందికి గురయ్యారు. గత మూడు దినాలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల మండలంలో పూర్తిగా జనజీవనం స్తంభించుకుపోయింది. ఎన్నడూ లేని విధంగా ఏ మాత్రం గ్యాప్ లేకుండా కురిసిన వర్షాలు వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

## మెగా జాబ్ మేళాకు రండి

బొబ్బిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మెగా జాబ్ మేళాకు అందరు ఆహ్వానితులేఅని బొబ్బిలి విద్యాన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్ తెలియజేసారు. శుక్రవారం 10గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తారని దీనికి 13 కంపెనీలు పాల్గొంటాయని తెలియజేసారు.సుమారు 12వందల మందిని ఎంపిక చేసి తీసుకొంటారని అన్నారు. విశాఖ పట్నం, విజయనగరం,తుని, కడప, తిరుపతి, విజయవాడ, ప్రాంతాల కంపెనీలో నియమిస్తారని అన్నారు. 10 వ తరగతి,డిప్లొమా,డిగ్రీ, భిపార్మషీ, బిటెక్ ఉర్తీణులు హాజరవ్వలని అన్నారు.



## ఆ రహదారిలో వెళ్లాలంటే భయం... భయం

బొబ్బిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఆరపదారిలో వెళ్లాంటే భయంభయంతో ముందుకు పోవలసిందే. పట్టణం పరిధిలో ఉన్న గొల్లపల్లి– తెర్లాం కు పోవు రహదారి ఇటీవల పారాది బ్రిడ్జి మర్మత్తులుకు గురికావడంతో భారీ వాహనాలు అటు వైపునుంచి మళ్లించారు. భారీ వాహనాలు ఆరహదారి గుండా పోవడంతో 15 కిలో మీటర్లు వరకు రొడ్డు పూర్తిగా శిదిలమై పెద్దఎద్ద గుంతలు ఏర్పడ్డాయి దీనితో నిత్యం ఏదో ఒక వాహనం గుంతలలో కూరుకు పోవడంతో వాహన చోదకులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.ఇటీవల వర్షాలకు మరీ గుంతలు పెద్దవై వాహన చోదకులకుతీవ్ర అంతరయం కలుగుతుంది. దీనిపై జిల్లా ఉన్నదాదికార్లు స్పందించి చర్యలుతీసు కొవాలని అంటున్నారు. లేని పక్షంలో బ్రిడ్జినిర్మానంకు ఉపక్రమించాలని కోరుచున్నారు.

## తుఫాన్ ప్రభావిత రైతులను ఆదుకోవాలి



రివిడి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

జిల్లాలో తుఫాన్లో ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం పుర్రేయవలస, రామలింగాపురం గ్రామంలో తుఫాన్ వల్ల నష్ట పోయిన పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు రైతుల దయనీయ స్థితి చూసి ఆయన చలించిపోయారు. ఆవరికి ఆయన మనోధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వరి, మొక్కజొన్న ఇతర పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వరి పంట చేతికి అందే సమయంలో తుఫాన్ ప్రభావానికి వరి పంట తడిసి ముద్దయిందన్నారు. మొక్కజొన్న పంట గాలులకు నెలకొరిగిందన్నారు. నష్ట పోయిన పంటను వెంటనే అధికారులు పరిశీలించి రైతులను కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, పుర్రెయవలస సర్పంచ్ సారిక మోహనరావు, దేవర పురుషోత్తం నాయుడు, అరతి సాహు, సబ్బి సోనియా, మీసాల కాశీ, గడి సన్యాసప్పలనాయుడు, పాల్గొన్నారు.

## ఎకరానికి 40 వేలు నష్టపరిహారం అందించాలి...



వేపాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వరి పంటను నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల రూపాయలు నష్ట పరిహారాన్ని తక్షణమే అందించి ఆదుకోవాలని వేపాడ మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ప్రభాతవార్త మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు వరి పంట వేసినప్పుడు వర్షాలు పడక పంట ఎండి పోయిందని, ప్రస్తుతం నీటి వసతి ఉన్న చోట వరి పంటను పండిస్తే తుఫాన్ వర్షాలకు నీట మునిగి పాడైపోయి తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. అతివృష్టి, అనావృష్టి కారణాలతో రైతులు వేలాది రూపాయలు అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టిన సొమ్ము రాక కుటుంబ పోషణ జరగక, పంట రుణాలు తిరిగి చెల్లించలేక ఏమీ చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, అయినా ఈ ప్రభుత్వం, అధికారులు మొద్దు నిద్రపోతున్నారు తప్ప రైతులకు నష్ట పరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు నష్ట పరిహారం అందించకపోతే జిల్లాస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త

## రైతే రాజు అన్న పదానికి జగన్ ప్రభుత్వం తూట్లు : సంధ్యారాణి



సాలూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ దాటికి నష్టపోయే నీట మునిగిన పంటను ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసే అన్నదాతను ఆదుకోవాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభుయరాలు గుమ్మిడి సంధ్యారాణి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం మండలంలో ఉన్న కూర్మరాజుపేట రెవెన్యూ పరిధిలో ఉన్న పంట పొలాలను సంధ్యారాణి పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం నీరు మడుల్లో ప్రవహించడంతో వందల ఏకరాల్లో పంట నేలకొరిగిందని, మిగిలిని పంట నీటిలో ఉండి తెగుళ్ళు సోకి కుల్లిపోయే ప్రమాదం ఉందని, చేలల్లో మూడు నుంచి నాలుగు అడుగుల మేర నీరు నిలిచిపోవడంతో పంట పోయే ప్రమాదం ఉందని రైతులు తెలిపారన్నారు. తుఫాన్ కారణంగా పంటను అధికారులు పరిశీలించి కొనుగోలు కేంద్రాల ద్వారా తడిచిన దాన్యాన్ని పత్రం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాల పరమేష్, నిమ్మాది తిరుపతిరావు, నళిని, వెంకటనాయుడు, కోటి, పాపారావు, త్రినాద్ డబ్బి కృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## 23 కోట్లుతో అభివృద్ధి పనులు

దత్తిరాజేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని వంగర సచివాలయ పరిధిలో ఉన్న గ్రామాలను 23 కోట్ల 49 లక్షల రూపాయలతో వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. స్థానిక సర్పంచ్ దత్తి నారాయణ అప్పలనాయుడు, రంభ చంద్రశేఖర్ జిల్లా టెలికం బోర్డు మెంబర్ దత్తి చిరంజీవి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరణ చేశారు. పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నుంచి ఏదైతే పాదయాత్రలో నవరత్నాలు ఇస్తామని మాటిచ్చారు. అంతకంటే ఎక్కువ పథకాలను పార్టీలు అతీతంగా కుల మతాలు బడుగు బలహీనులు వర్గాల వారికి అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటింటికి చేరవేసిన ముఖ్యమంత్రి మరెవరు ఉండరని ఇతర రాష్ట్ర సీఎంలు జగన్మోహన్రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటూ పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ప్రజలు జగన్మోహన్రెడ్డి మళ్ళీ అధికారంలోకి తీసుకొస్తే ఇంకా ఎక్కువ పథకాలు చేకూరుస్తారని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, టెలికం బోర్డు డైరెక్టర చిరంజీవి, మండల సచివాలయం కన్వీనర్ మహాదేవ ఫణేంద్ర, చుక్క మురళి పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రైతులకు నష్ట పరిహారం



రామభద్రపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావానికి గురైన వరి, కూరగాయలు, పత్తి పంటలకు పూర్తిస్థాయిలో రైతులకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యఒఉడు కరణం విజయబాస్కరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ తుఫాన్లో ఎటువంటి సహాయక చర్యలు చేపట్టడం లేదని, వరి మండలంలో 200 ఎకరాలు, కాయగూరలు 200 ఎకరాలు, పత్తి 150 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలలో ముందుస్తు చర్యలు ఎమ్మెల్యేలు గాని ప్రజాప్రతినిధులు కానీ ఎంటువంటి చర్యలు తీసుకోవడంతో విఫలమైందని దీనిపై తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అధికారులు తూతూ మంత్రంగా నివేదికలను ఇచ్చి చేతులు దలుపుకోవడానికి చూస్తుందని ఈ తుఫాన్లో ప్రతి రైతుకి పంటకి పంట నష్టం జరిగిందన్నారు. ఎంపిటిసి సభ్యుడు వసంతల తిరుపతినాయుడు, గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు చింతల చిన్నమ్మ తల్లి, కనిమెరక వెంకటి, పూడి రామినాయుడు, మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా డిడి కుమార్



నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

స్థానిక మండల ఖజానా కార్యాలయాన్ని జిల్లా ఖజానా మరియు గణాంక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.ఎ.ఎస్.కుమార్ గురువారం వార్షిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పింఛను దారులు 2024 జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ట్రెజరీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం... ఆంధ్రను విజయవంతం చేయండి



నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

డిసెంబరు 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం –ఆంధ్ర' క్రీడోత్సవాలను విజయవంతం చేసేందుకు పంచాయితీ కార్యదర్శులు, విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్లు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీఓ జి.రామారావు సూచించారు,స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పోటీల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని వివరించారు. గ్రామ సచివాలయాల్లో క్రీడాకారుల వివరాలను నమోదు చేస్తున్నామని వివరించారు. క్రీడల నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్లు చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ఎంపీడీఓ రామారావుతో పాటు ఎంఇఓలు ఈపు విజయ్కుమార్, ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఇఓపిఆర్డి కె.సింహాద్రి,పంచాయితీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఎయివమ్స్ సభ్యత్వ నమోదు



నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఎయిమ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నెల్లిమర్లలో గురువారం చేపట్టినట్లు ఆ సంస్థ రాష్ట్ర నాయకుడు బి.వి.రమణ తెలిపారు. సీనియర్ ఐపిఎస్ అధికారి, ఎయిమ్ వ్యవస్థాపకులు పివి సునీల్ కుమార్ ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న పలువురు విఆర్ఓలు కూడా సభ్యత్వాలను నమోదుచేసినట్లు రమణ తెలిపారు. సభ్యులందరికీ ధూ అనే పుస్తకాన్ని పంపిణీచేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ నెల్లిమర్ల అర్బన్ కన్వీనర్ నేతల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నేత చిక్కాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ

నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వైసిపి నగరపంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావును ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్బాబు) గురువారం పరామర్శ చేశారు. వైసిపి నేత సాంబశివరావు తల్లి అప్పయ్యమ్మ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్బాబు తదితరులు చిక్కాల ఇంటికి వచ్చి ఆయనతోనూ, కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. చిక్కాల తల్లి మరణించడం పట్ల వారు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,కౌన్సిలర్ చిక్కాల సంతోష్కుమార్, వైసిపి నాయకులు మైపాడ ప్రసాద్, బూర సత్తిబాబు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, రాష్ట్ర ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, రవ్వా నాని తదితరులు పాల్గొన్నారు.

## పద్యపఠన పోటీల్లో అలుగోలు విద్యార్థులకు బహుమతులు

నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త



గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని విజయనగరంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పద్యపఠన పోటీల్లో మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల విద్యార్ధులు ఎం.హర్షవర్ధన్, బి.భార్గవి బహుమతులు సాధించారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్ధులిద్దర్ని హెచ్ఎం జివిఎస్ కాంతారావు అభినందించారు. వీరితో పాటు తెలుగు ఉపాధ్యాయులు జి.భవాని,దమయంతి, సంగంనాయుడు తదితరులు కూడా అభినందించారు.

# నవంబర్‌లో రైల్వే రక్షణ దళం రికవరీ చేసుకున్న అక్రమ సొత్తు



కోట్లాది రూపాయల విలువగల అక్రమ గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే రక్షక దళం గత నవంబర్ మాసంలో భారీ స్థాయిలో అక్రమ సొత్తు, గంజాయిలను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. నాన్హే ఫరిస్తేలో భాగంగా నవంబర్ 2023లో 107 మంది చిన్నారులను దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బంది రక్షించారు. అలాగే అదే మాసంలో దాదాపు 30 మంది వ్యక్తులను అరెస్టు చేసి రూ.1.79 కోట్లకుపైగా విలువగల అక్రమ విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్)కు రైల్వే ఆస్తులు, ప్రయాణికులు సంచరించే ప్రదేశాలు, ప్రయాణికుల భద్రతను నిర్వహించే బాధ్యతలను అప్పగించబడింది. దీంతో రైల్వే ఆస్తుల పరిరక్షణలో నేరస్తులను గుర్తించేందుకు నిరంతరం అలుపెరగని పోరాటాన్ని కొనసాగించడం, ప్రయాణికుల రక్షణ, భద్రతను కాపాడటంతోపాటు ఆర్‌పిఎఫ్ రైల్వే ఆస్తులను కాపాడటంలో తమవంతుగా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంతో ఊడా ఆర్‌పిఎఫ్ ప్రథమ కర్తవ్యంగా ముందంజలో ఉంటుంది. రైల్వే ఆస్తుల భద్రత, ప్రయాణికుల రక్షణ వివిధ ప్రతికూల పరిస్థితుల్లో ప్రయాణికులకు సహాయం అందించడం వంటి వాటిపై దృష్టి సారించి ప్రభుత్వ పోలీసులు చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ ఆర్‌పిఎఫ్ అనే కార్యకలాపాలను నిర్వహించి మెరుగైన పనితీరును నమోదు చేసింది. నవంబర్ 2023 నెలలో ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాల సంక్షిప్త సమాచారం కింద విధంగా ఉంది.. ఆపరేషన్ యాత్రి సురక్ష ద్వారా నెంబర్-20233లో, ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే 44 మంది నేరస్తులను అరెస్టు చేసి చోరీకి గురైన రూ.25.92లక్షల విలువ గల సొత్తును స్వాధీనపర్చుకోవడంతోపాటు, ఈ ఘటనలకు సంబంధించి 52 కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ అమానత్ సామాను తిరిగి పొందడం, అప్పగించడం కింద నవంబర్ 2023లో ఆర్‌పిఎఫ్ సిబ్బంది 184 ప్రయాణికులకు సంబంధించిన సుమారు 53 లక్షల పైబడి విలువగల సామానులను సురక్షితంగా కాపాడి వారికి తిరిగి అందించడంలో సహాయపడటం జరిగింది. రైల్వేల ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ నార్కోస్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద, నవంబర్ నెలలో 30 మంది వ్యక్తులను అరెస్టుతో రూ.1.79 కోట్లకుపైగా విలువ గల గంజాయిని ఆర్‌పిఎఫ్ జప్తు చేసింది. ఆపరేషన్ నాన్ హే ఫరిస్తే క ఇంద, వివిధ కారణాల వల్ల వారి కుటుంబం నుంచి తప్పిపోయిన/పారిపోయి సంరక్షణ/రక్షణ అవసరమైన పిల్లలను గుర్తించి వీరిని రక్షించే ఒక ఉన్నతమైన గొప్ప కార్యక్రమాన్ని ఆర్‌పిఎఫ్ చేపట్టింది. తద్వారా నవంబర్‌లో మొత్తం 107 మంది పిల్లలకు (93 మంది బాబు+14 మంది బాలికలు) భద్రత కల్పించారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా-ఆపరేషన్ ఆహ్ట్ ని చేపట్టిన తద్వారా ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే 08 మంది ట్రాఫికర్ల భారి నుంచి 46 మంది అబ్బాయిలను విముక్తి చేసింది. నవంబర్ నెలలో ఆపరేషన్ సటార్క్ కింద, రైళ్లలో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.4,56,037 విలువగల అక్రమ మద్యాన్ని, 13 మంది అరెస్టు చేసి, ఆపై ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. వారు నేరస్తులపై 35 కేసులు నమోదు చేశారు. దళారుల కార్యకలాపాలను గణనీయంగా అరికట్టడానికి, సామాన్యులకు రైల్వే టికెట్లను అందుబాటులో ఉంచడానికి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ ఉపలబ్ద్ కింద నవంబర్‌లో, 36 దళారులను అరెస్టు చేయడం ద్వారా 39 కేసులు నమోదు చేశారు. 201 లైవ్ టికెట్లు, మొత్తం రూ.5,13,685 విలువైన టిక్కెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఆస్తికి వ్యతిరేకంగా జరిగే నేరాల కార్యకలాపాలను అరికట్టేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ రైల్ సురక్షను ప్రారంభించింది. నవంబర్‌లో రూ.3,32,591 విలువైన చోరీకి గురైన రైల్వేకు చెందిన 35 కేసులు నమోదు చేసి రికవరీ చేశారు.

## ఎపిలో తగ్గుముఖం పట్టిన మిచౌంగ్ తుపాను

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మీచౌంగ్ తుఫాను ప్రభావం తగ్గింది.తుఫాను తీరం దాటి బలహీన పడి నప్పటికి గురు వారం కుడా పలు జిల్లాలో సాధారణ వర్షాలు కురి సాయి. ఒకటి రెండు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి.అనుహ్యాంగా తుఫాను అన్ని పంటల రైతులను నట్టేట ముంచింది.ధాన్యం లక్షల టన్నుల్లో దెబ్బతింది.ఈ దెబ్బతిన్న పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.



## కృష్ణామిల్క్‌యూనియన్ పాల ఉత్పత్తుల కర్మాగారాన్ని ప్రారంభించిన జీయర్‌స్వామి

**గన్నవరం(కృష్ణా), డిసెంబర్ 7, ప్రభాతవార్త :** సహకార రంగంలో పాడి రైతులకు విశేషసేవలు అందిస్తున్న కృష్ణామిల్క్‌యూనియన్ రూ.188కోట్ల ఖర్చుతో నిర్మించిన అధునాతన పాల ఉత్పత్తుల కర్మాగారం కామధేనువు ను త్రిదండి చినజీయర్‌స్వామి గురువారం ఉదయం ప్రారంభించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో 20ఎకరాల విస్తీర్ణంలో అదునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఈకర్మాగారంలో రోజుకు 6లక్షల లీటర్ల పాలను ప్రోసెస్ చేసే వీలుందని కృష్ణాపాలసమితి చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈసందర్భంగా తెలిపారు.

అవసరమైతే రోజుకు 8లక్షల లీటర్ల పాలను ప్రోసెస్ చేసేందుకు అనుకూలంగా ఈకర్మాగారం నిర్మించినట్లు ఆయన చెప్పారు. విజయవాడలో 59 సంవత్స రాలుగా సేవలు అందిస్తున్న కర్మాగారం పాతది కావటంతో నిర్వహణా వ్యయం అధికమవుతుందని, నూతన కర్మాగారంలో నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుంద న్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో కూడిన పాల ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నట్లు ఆంజనేయులు వివరించారు. జీయర్‌స్వామి మాట్లా డుతూ అటు రైతులతోపాటు, ఇటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ కృష్ణామిల్క్ యూనియన్ మంరింత అభివృద్ధి చెందాలని దీవించారు. ఈసందర్భంగా రూ.12.26కోట్లను బోనస్‌ల రూపేణా జీయర్‌స్వామి చేతుల మీదుగా రైతులకు అందచేసారు. కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకటబాలవర్ధనరావు, డెరెక్టర్‌లు పాలడుగు నాని, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్, యండి కొల్లి ఈశ్వరబాబు తది తరులు పాలకేంద్రాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-530 013.
**e-Tender Notice**
The APEPDCL invites e-Tenders from the registered vendors for Manufacturing and supply of 9.1 M/280 Kg and 11.0M/365Kg WL PSCC Poles to Srikakulam and Vizianagaram Circles & Supply of AB Switches, 12V, 100 Ah Batteries through ap e-Procurement. Further details can be viewed in **www.apeprocurement.gov.in** Contact Phone No: **0891-2582107, 2582302,303**. Email: **cgm_pmm@apeasternpower.com**
Advt-76 **Chief General Manager/P&MM,**

## రూ. 216.05 కోట్లతో దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులు

### పనులు ప్రారంభానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 7, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. రు.216,05కోట్ల నిధులతో ఈ పనులు జరగనున్నాయి. మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిన అధికారులు ఈ మేరకు పనులు చేపట్టనున్నారు. అమ్మవారి ఆలయంలో ప్రసాదాల పోటు, నూతన అన్నదాన భవనం, మల్టీలెవల్ కార్‌పార్కింగ్ వంటి అధునాతన నిర్మాణాలను పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ మహమ్మద్ రుహుల్లా, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, దేవదాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కరాకల వల్లవన్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇతర ప్రజా ప్రతినిథులు, దేవదాయశాఖాధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వారు ప్రచురించిన శ్రీ కనకదుర్గా వైభవం ఉపాసనా విధానం (పరిశోధనాత్మక గ్రంథం)ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గ్రంథ రచయిత ఎస్ ఎల్ సీతారామాంజనేయ శర్మ కు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సిఎం శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. కేరళ సంప్రదాయ డ్రమ్స్, తెలంగాణ కొత్తగూడెం గిరిజనుల కొమ్ముకోయ నృత్యం, తూర్పుగోదావరి మరియు విజయనగరం జిల్లాల గరగ నృత్యం, భద్రాచలం కళాకారుల ఒగ్గుడోలు, గిరిజన గుస్సాడి (నెమలి నృత్యం), కోలాటాలు, కూచిపూడి నృత్యబృందాలు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

## పంట ఆస్తినష్టాల గణన వేగవంతం చేయాలి

### - కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో జిల్లాలో సహాయక చర్యలు, పంట, ఆస్తిని నష్టాల గణన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో తుఫాను అనంతర పరిణామాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. తుఫాను కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధకశాఖ, పౌల్ట్రీ, మత్స్యరంగాలు, రోడ్లు భవనాలు, విద్యుత్ సరఫరా,ఇరిగేషన్, డ్రెయిన్ల తదితర వ్యవస్థలకు జరిగిన నష్టం అంచనాలు, తాత్కాలిక, శాశ్వత పునరుద్దరణకు ప్రతిపాదలనపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్ రెడ్డి అమరావతి నుంచి తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జేసీ ఇలక్కియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో తుఫాను కారణంగా 12వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంటలు నేలకొరిగాయని, 7వేల హెక్టార్లలో పంటలు ముంపులోనయ్యాయని కలెక్టర్ సిఎస్‌కు వివరించారు. 726 హెక్టార్లలో ఉద్యాన పంటలు ప్రభావితమయ్యాయని, ఇందులో 309 హెక్టార్లలో కూరగాయ పంటలు, 225 హెక్టార్లలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. కాకినాడ డివిజన్లో 102, పెద్దాపురం డివిజన్లో 170, వెరసి జిల్లాలో 272 ఇళ్ళకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తుఫాను భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయని, ఉధృతి తగ్గిన వెంటనే ఈనెల 11 నుండి నష్టాల ఎన్యూమరేషన్ నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.



## ప్రజా సమస్యలపై వెల్లువెత్తిన నిరసన గళం



సంతకవిటి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో మిచౌంగ్ తుపాన్ వలన మండల రైతాంగాన్ని ఆదుకోవాలని పంట నీట మునిగిపోవడం వలన ధాన్యం రంగు మారినా కొనుగోలు చేయాలని పూర్తిగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు తగు నష్టపరిహారాన్ని అందించాలని మండల తహశీల్దార్ మరియు వ్యవసాయశాఖ ఏఓలకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, రాజాం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరి గణేష్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు,సంతకవిటి బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు.

## పంట నష్టం జరిగిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం ప్రకటించాలి



టెక్కలడి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

టెక్కలి మండలంలో ఖరీఫ్‌లో వేసిన పంట పూర్తిగా వర్షాలు లేక కొంత పంట నష్టం జరిగింది. మరలా కొంత మోటార్లు, బోర్లు సహాయంతో పండించిన పంట చేతికొచ్చిన సమయానికి గత రెండు మూడు రోజులుగా మిచౌంగ్ తుపాన్ కారణంగా కోసిన పంట, ధాన్యం మొలకలు పెట్టి నీటిలో తడిసిపోయి పూర్తిగా నాశనం అయిన పరిస్థితి జరిగింది. దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కావున మా యందు దయతలచి మీరు పూర్తిస్థాయిలో పంట నష్టం జరిగిన రైతులకు తక్షణమే వారికి పంట నష్ట పరిహారం ప్రకటించాలని టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మట్టా పురుషోత్తం, కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్, పోలాకి షన్ముఖరావు, కెళ్లి శ్రీరాములు, దల్లి ప్రసాద్‌రెడ్డి, చల్ల అప్పన్న, అన్నెపు వాసు, దాసరి వాసు, ప్రపుల్ల పరిడ, యాళ్ల మల్లేష్, అప్పారావు, పొట్నూరు చిరంజీవి, బమ్మిడి కుసుమరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన కేంద్ర మాజీ మంత్రి కృపారాణి



టెక్కలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోవిందమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ కొర్ల రేవతీపతి మెమోరియల్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన కాంపిటేటీవ్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వి.సి లజపతిరాయ్, రిజిస్టర్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, పాతపట్నం ప్రిన్సిపాల్ శ్రీరాములు, మాజీ శాసనసభ్యులు భారతి, ట్రస్టు చైర్మన్ శిరీష శ్రీనివాస్, గణపతి, కోత మధు, రాహుల్, మన్మధరావు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి దానికి అనుసంధానంగా 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించి ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను నేరుగా అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం సరుబుజ్జిలి మండలం సింధువాడ పంచాయతీ పరిధిలోని వీరమల్లిపేట సిందువాడ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమపథకాలను సకాలంలో అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రూ.1000లు పింఛను ఇచ్చినప్పుడు గంటల తరబడి పంచాయతీ కార్యాలయం వద్ద, ప్రజాప్రతినిధుల నివాసాల వద్ద నిలబడి వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడేవారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రూ.2750లు పింఛను ఒకటో తారీఖునే సూర్యోదయం కంటే ముందే ఇంటికి వచ్చి వాలంటీర్లు అందిస్తున్నారని ఇది చారిత్రాత్మక వ్యవస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.వి.జి సత్యన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ రవికాంత్, వైస్ ఎంపీపీ లావేటి అనిల్ కుమార్, బిసి సెల్ డైరెక్టర్ ముడాడ్ల రమణ, ఎస్‌సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ గోవింద కామేశ్వరి, స్థానిక ఎంపీటీసీ మండల వైస్ ఎంపీపీ శివానందబాబు, స్థానిక నాయకులు జలపాల పాపారావు, ఊటపల్లి రామకృష్ణ, కెల్లి సూరిబాబు, లంక దుర్గాభవాని, ఎల్లేటి శ్రీనివాసరావు, రాజారావు తదితర వైఎస్సార్ సీపీ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాలెం పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలం పాలెం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వర్గీయ దారపు నాగరాజు మాస్టర్ జ్ఞాపకార్థం గురువారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. నాగరాజు మాస్టర్ కుమారులు, కోడలు అయిన రాజేష్, దీప్తి దంపతులచే నిర్మాణం కాబడిన ఈ విగ్రహాన్ని పాతపట్నం వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ చేతుల మీదుగా నాగరాజు మాస్టర్ సతీమణి బాలమణిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ద్వారా గతించిన వారి జ్ఞాపకాలను స్మరించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదూరు సర్పంచ్ డి.సింహాద్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారెల్లి ప్రభాకరరావు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత పారెల్లి రామరాజు, గోకవలస రాము, పెద్దింటి తిరుపతిరావు, టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, ఉపాధ్యాయులు ఎం.నవరత్నంతో పాటు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తామర గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎంజీఆర్



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పాతపట్నం మండలం తామర గ్రామానికి చెందిన బొంగు లచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అలాగే బొంగు నారాయణరావు, ముప్పల గోవర్ధనలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అలాగే నగరం వల్లి నాని ఇటీవల మరణించారు. ఈ నాలుగు కుటుంబాలను పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఏ అవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు.

## ఇచ్చిన మాటపై నిలబడిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి



సోంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సోంపేట మండలం మామిడిపల్లి గ్రామసచివాలయ ఈ సచివాలయం 2 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చి ఇచ్చిన మాటపై నిలబడిన నాయకుడని, 75 శాతం సంక్షేమ పథకాలు లబ్ధిదారు కుటుంబాల్లోని మహిళలకే అందిస్తుందని, ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీటీసీ దున్న మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరి, మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఏఎంసి చైర్మన్ బతకల మోహనరావు, జెసిఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాధం, ఎంపీడీఓ బెందాళం వెంకట రమణ, ఇఓపిఆర్‌డి వెంకటరావు, సూరాడ పాపారావు, కె.శ్రీనివాసరావు, గందువల్లి సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం మండలంలోని చంగుడి గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ప్రభాతవార్త-పాతపట్నం

## ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయండి

### -రైతులకు వ్యవసాయశాఖ అధికారులు సూచన



వీరఘట్టం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు వరి పంట తడిచిపోవడంతో తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకు ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని పాలకొండ వ్యవసాయ సంయుక్త సహాయక సంచాలకులు కె.రత్నకుమారి, మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్యలు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని రేగులపాడు గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. పంట దిగుబడి తగ్గకుండా ఉండేందుకు రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. అలాగే ఉప్పు ద్రావణాన్ని ఎలా పిచికారి చేయాలన్న దానిపై రైతులకు వివరించారు. వీరితో పాటు ఏఏఓబి కృష్ణకాంత్, రైతులు తదితరులు ఉన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక కస్టమర్ చర్యలను ప్రారంభించిన టీకేఎం

సరుబుజ్జిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తమ కస్టమర్ సెంట్రిక్ విధానానికి అనుగుణంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టీకేఎం దాని డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సురెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (టీటీఐబీఐ) వరద పరిస్థితుల్లో తమ వాహన నిర్వహణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంతో చురుకుగా పాల్గొంటుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ, టీకేఎం తన డీలర్ అవుట్‌లెట్‌ల ద్వారా కస్టమర్‌లకు చురుగ్గా సేవలందించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగించడంలో స్థిరత్వంను ప్రదర్శిస్తుంది. టొయోటా కస్టమర్లు టొయోటా హెల్ప్‌లైన్ డెస్క్ ద్వారా ఏదైనా సహాయం కోసం సంప్రదించవచ్చని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పరశురాంపురం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. రైతుల కష్టాలను గుర్తించే రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండడం కొరకు రైతు భరోసా కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా మార్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి చెందుతుందని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి గత ప్రభుత్వంలో అనేక కష్టాలు పడే వారిని రైతు కష్టాలను గుర్తించిన జగన్మోహన్‌రెడ్డి పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుంచే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. విత్తనం నంచి విక్రయం వరకు పూర్తిస్థాయిలో రైతుకి అన్ని సౌకర్యాలు రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, తహశీల్దార్ సరోజిని, వ్యవసాయ అధికారి దానకర్ణుడు, వ్యవసాయ మండల చైర్మన్ అలికాన మాధవరావు, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ పల్లి యోగి, సర్పంచ్‌లు ప్రసాద్ ఈశ్వరరావు, గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు శరత్‌కుమార్, రెడ్డి నవీన్, వాసు, షన్ముఖరావు, ధరణ్, రైతులు పాల్గొన్నారు.

## పారాపురంలో రసం పీల్చు పురుగుల నివారణకు నీమాస్త్రం తయారీ



కొత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గూనభద్ర యూనిట్ పరిధిలో గల పారాపురంలో స్థానిక సర్పంచ్ కుంచాల రత్నం ఆధ్వర్యంలో వెలమ కృష్ణమూర్తి నాయుడు వ్యవసాయ క్షేత్రంలో పెసర, మినుము పంటలో రసం పీల్చు పురుగు నివారణ కొరకు సామూహికంగా నీమాస్త్రం తయారు చేశారు. నీమాస్త్రంలో అజాడిరెక్టన్ అనే అల్కాయిడ్ ఉంటుందని దీంతో రసం పీల్చు పురుగులను నివారించవచ్చనని ఎల్ 2 ఎన్‌ఎఫ్ వరికుమార్ రైతులకు వివరించారు.ఐసిఆర్‌పి కె.భూదేవి, బాలకృష్ణ, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సిఎం కావాలి





సంతబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా కావాలని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో వైసీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డు జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలోనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టైటిల్ యాక్ట్ రద్దు చేయాలి



ఆముదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ టైటిల్ యాక్ట్ 23లో పొందుపర్చిన క్లాజ్ 37, 38 వెంటనే రద్దు చేయాలని ఈ క్లాజస్ న్యాయవాదులకు గొడ్డలిపెట్టు విధంగా ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైటిల్ చట్టం (2023) అమలు చేసినందుకు నిరసనగా జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు స్థానిక న్యాయవాదులు గురు, శుక్రవారాల్లో విధులు బహిష్కరించేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా గురువారం ఆముదాలవలస కోర్టు ప్రాంగణంలో గల బార్ అసోసియేషన్ కార్యాలయం ముందు బార్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టంలోని ప్రొవిజిన్స్‌లో పేర్కొన్న అంశాలు లిటిగంట్, పబ్లిక్ న్యాయవాదులకు చెంపపెట్టు లాంటిది అన్నారు. సివిల్ కోర్టు పరిధి నుంచి పూర్తిగా లిటిగేషన్ తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారిని నియమించి లిటిగెంట్, పబ్లిక్ యొక్క ఆస్తిపై హక్కులను పరిష్కరించి అవకాశం కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన చట్టంలో స్థానికంగా ఉన్న సివిల్ కోర్టులకు పరిధి లేకుండా చేసి హైకోర్టుకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చట్టంలో పేర్కొవడం దురదృష్టకరమన్నారు. ఈ నిబంధన వల్ల రాష్ట్రంలో దిగువ కోర్టులో ఉండే 90వేల మంది న్యాయవాదుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఈ చట్టాని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. విధులు బహిష్కరించిన వారిలో న్యాయవాదులు నరసింహులు, తమ్మినేని అన్నంనాయుడు, బి.సీతారాం, బి.రాజేశ్వరరావు, బి.మోహనరావు, హెచ్.అచ్చంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రజలు ప్రవేటు సంస్థలను ఆశ్రయించకుండా పోస్టల్ ద్వారా అందిస్తున్న ప్రతిపథకం వినియోగించుకోవాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ పి.శ్రావణ్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక తపాలా కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 550 బిపిఎంల సేవలు మరింత విస్తరించాలని ఆ దిశగా బిపిఎంలు పని చేయాలని కోరారు. ఇండియా పోస్టు పేమెంట్ ద్వారా 400 రూపాయలు చెల్లించి ఖాతాను తెరుచుకుంటే సదరు వ్యక్తి ఎలాంటి ప్రమాదానికి గురైనా పది లక్షల రూపాయలు బీమా పొందవచ్చన్నారు. టాటా, బజాజ్ కంపెనీలతో సంయుక్తంగా పోస్టల్ ఇన్సురెన్స్ పని చేస్తుందన్నారు. ఈ పథకానికి సంబంధించి పోస్టల్ వరకు రాకుండా ఆన్‌లైన్ యాప్‌ద్వారా ఆధార్ నెంబర్‌తో అవుతుందన్నారు. ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందితే దాని ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయల వరకు అందివ్వడం జరుగుతుందన్నారు. పిల్లల చదువుల కోసం లక్ష రూపాయల వరకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల్లోపు మధ్య వయస్కులు అర్హులన్నారు. పథకానికి సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 500 ఖాతాలు తెరవడం జరిగిందన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లుకు గాను రెండు సంవత్సరాల వ్యవధిలో అధిక మొత్తంలో వడ్డీ చెల్లింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టెక్కలి ఎఎస్‌పి ఈ.వీ.ప్రతాప్, స్థానిక ఎస్‌పిఎం ఎం.ఉపేంద్రలు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పాముకాటుకు ఆటోడ్రైవర్ మృతి



కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన గురువెల్లి గోవిందరావు గురువారం పాముకాటుకు గురై మృతి చెందాడు. గోవిందరావు పొలంకు వెళ్తుండగా పాముకాటుకు గురయ్యాడు. అక్కడ ఉన్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రాగా అప్పటికే పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు మణికంఠ, కుమార్తె కావ్యలు ఉన్నారు. నలుగురిలో కలివిడిగా ఉండే గోవిందు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు కోరారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం మండలంలోని చిట్టేయవలస, దంత పంచాయతీల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను 2024 కేలండర్ ఆవిష్కరించారు. అర్హులకు ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, వైద్య ఆరోగ్యసిబ్బంది, డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బీసీలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలి

కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టసభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు లాక వెంగళవారం కోరారు. గురువారం కంచిలి రాధాకృష్ణ మందిరం వద్ద బిసిల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర 26 జిల్లాల మీదుగా సాగుతుందని చెప్పారు. అనంతరం ఈ యాత్ర మఠం కంచిలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రస్థాయి బిసి సంఘ నాయకులతో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, ఎంఎల్‌సి నర్తు రామారావుయాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిసిలకు రాష్ట్రంలో 90 అసెంబ్లీ, 13 పార్లమెంట్ స్థానాలు రాష్ట్ర రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని జాతీయ పార్టీలు 275 పార్లమెంట్ స్థానాలు బీసీలకు కేటాయించాలని ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు మహిళా సబ్‌కోటా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ జన గణనలో కుల గణన చేపట్టాలని బిసిలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎన్ని పార్టీలు వచ్చినా బీసీలకు న్యాయం జరగడం లేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడచినా నేతలు మారలేదని మన రాతలు కూడా మారలేదని అసమానతలు ఉన్న నేటి సమాజంలో మన రాతలు మారాలన్నా, నేతలు మారాలన్నా ముందుగా మనం మారాలని, మన ఆలోచన విధానం మారాలని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం, సామాజిక న్యాయం కోసం, గ్రామాస ప్రాతినిధ్యం కోసం మనందరం ఐకమత్యంగా ఉద్యమించక తప్పదని ఈ ఉద్యమంలో భాగమే మరో స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. నేడు ఉన్నత వర్గాలు, పెట్టుబడి వర్గాలు దోచి దాచిన డబ్బును ఎరగా చూపి మనల్ని కొనుగోలు చేస్తున్నారని ఈ విధానం మారాలంటే మనందరి ఐకమత్యమే ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రథాయాత్ర 26 జిల్లాల్లో సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ఇన్‌చార్జ్ మహిళా అధ్యక్షురాలు వై.మాకానమ్మ, సిద్దాంత్‌కర్త ఎస్.ఎస్.యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆవుల నర్సింగరావు, నర్తు నరేంద్రయాదవ్, సాలిన లక్ష్మణరావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, నర్తు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిసి సంఘం ఉపాధ్యక్షులుగా నర్తు శివాజీ



కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర బిసి సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నర్తు శివాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కంచిలి జగన్నాధస్వామి గుడి ప్రాంగణంలో బిసిల మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు కుమారుడు నర్తు శివాజీని బిసిల యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం.సంతోష్‌లను ఎంపిక చేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజా వెంగళరావు ప్రకటించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తనను యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బిసి సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంఘం ఐక్యత కోసం, సంఘ అభివృద్ధి కోసం పాటు పడతానని ఆయన చెప్పారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంచిలి మండలంలో ఈ నెల 15న ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్, ఎస్‌పి జిఆర్ రాధిక స్థల పరిశీలన చేశారు. గురువారం కంచిలి మండలం మకరాంపురం పంచాయతీ పరిధిలో 800 కోట్ల రూపాయలతో నిర్మించిన ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు, అలాగే పలాసలో కిడ్నీ రీసెర్చ్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా మకరాంపురం గ్రామం వద్ద నిర్మాణమైన 2లక్షల వాటర్ ట్యాంక్ మరియు పంపుహౌస్, అలాగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంఎల్‌సి నర్తు రామారావు, ఎంపిపి పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, కొనపల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అరబిందో ఫార్మా సిఎస్‌ఆర్ నిధులతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు

రణస్థలం, డిసెంబరు 6ప్రభాతవార్త





అరబిందో ఫార్మా తమ అనుబంధ స ంస్థలతో సంయుక్తంగా సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్‌ఆర్ నిధులతో ఎన్‌జిఆర్‌పురం మరియు అక్కయ్యపాలేం గ్రామాల ప్రజలకు ప్రయోజనార్థకంగా గ్రావెల్ రోడ్డును ఏర్పాటు చేసింది. ఈ రోడ్డును గురువారం అరబిందో ఫార్మా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ రోడ్డు ఏర్పాటు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూపరిశ్రమ యాజమాన్యం నిత్యానందరెడ్డి, శరత్‌చంద్రారెడ్డిలకు ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పరిశ్రమ హెచ్‌ఆర్ ఆడ్మిన్ హెడ్ కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు స్కూటర్లు అందజేత



రణస్థలం, డిసెంబరు 7ప్రభాతవార్త

మండలంలోని ముగ్గురు దివ్యాంగులకు అరబిందో ఫార్మా సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్‌ఆర్ నిధులతో టివిఎస్ స్కూటర్లను అందజేసింది. ఈ స్కూటర్లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేతుల మీదగా గురువారం దివ్యాంగులకు అందజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా అరబిందో ఫార్మా పలు ప్రజాయోజన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అరబిందో ఫార్మా యాజమాన్యం నిత్యానందరెడ్డి, శరత్‌చంద్రారెడ్డిలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మండల జేసిఎస్ ఇన్‌చార్జ్ చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి ప్రతినిధి మైలపల్లి కామరాజు, పరిశ్రమ హెచ్‌ఆర్ ఆడ్మిన్ హెడ్ కమలాకర్‌రెడ్డి, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.